11-12Pg1exHNWMJQE 1 GNT_11-12Pg1exHNWMJQE.qxd 11/Dec/25 12:18 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

కపిల్ చిట్స్‌తో బంధం ఆనందాల అనుబంధం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-12-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 310 పేజీలు: 12 వెల: 6.50

# ఎఐలో టాప్‌కు ఎపి



బుధవారం అమెరికాలో గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్‌కు ఎపి బ్రాండ్ అరకు కాఫీ ప్యాక్‌ను కానుకగా అందిస్తున్న మంత్రి నారా లోకేష్

## అమెరికా దిగ్గజ కంపెనీలు రాష్ట్రానికి బాసట

## మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన

### వరుసగా గూగుల్, జూమ్, అడోబ్, విన్ ఇండియా, ఇంటెల్ సిఇఒలతో మంత్రి లోకేష్ భేటీ

### పెట్టుబడుల సమీకరణకు అమెరికాలో వివిధ సంస్థలతో కొనసాగుతున్న మంత్రి లోకేష్ భేటీలు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ఎఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలుపుతామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తంచేశారు. మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. విశాఖలో డేటాసెంటర్ ఏర్పాటు చేస్తున్న గూగుల్ ఎఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అనుబంధంగా విస్ట్రాన్ న్యూ వెబ్ కార్పోరేషన్ భాగస్వామ్యంతో డేటా సెంటర్ సర్వర్ తయారీ ఎకోసిస్టమ్‌ను రాష్ట్రంలో నెలకొల్పడానికి సహకారం అందించాలని గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్‌ను లోకేష్‌కోరారు. ఎపిలో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పటిష్టతతో పాటు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ అమెరికాలో దిగ్గజ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు. నాలుగో రోజు పర్యటనలో భాగంగా గూగుల్, జూమ్, అడోబ్, విన్ ఇండియా, ఇంటెల్ సిఇఒలతో భేటీ అయ్యారు. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు గూగుల్ ఉన్నతస్థాయి బృందానికి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. విశాఖలో ఎఐ డేటా సెంటర్ ప్రాజెక్ట్ పనులను ప్రారంభించడం, అమలు కాలంపై మంతనాలు జరిపారు. మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపనపై చర్చించారు. విస్ట్రాన్ న్యూ వెబ్ కార్పోరేషన్ ద్వారా డేటా సెంటర్-సర్వర్ తయారీ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించాలని లోకేష్ కోరారు. ఎపిలో రాబోయే డ్రోన్ సిటీ ప్రాజెక్టులో డ్రోన్ అసెంబ్లీ, కేలిబ్రేషన్, టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. భారత్‌లో క్లౌడ్ రీజియన్‌ల విస్తరణతోపాటు 'గూగుల్ ఫర్ స్టార్టప్స్ యాక్సిలరేటర్'ద్వారా స్టార్టప్‌లకు మద్దతు ఇస్తున్నట్లు గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ తెలిపారు. విశాఖలో గూగుల్ ప్రకటించిన 15 బిలియన్ విలువైన ఎఐ డేటా సెంటర్ అమెరికా వెలుపల అతిపెద్ద ఎఫ్‌డిఐ అని వివరించారు. ప్రస్తుతంచెన్నైలోఫాక్స్ కాన్‌తో కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్‌ద్వారా గూగుల్ డ్రోన్లువింగ్స్ తయారీ అవ >>2



బుధవారం మంత్రులు, హెచ్ఓడిలు, సెక్రటరీల సదస్సులో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# విజన్‌తో పనిచేయండి

**18 నెలల పాలనపై సమీక్షించుకుంటూ భవిష్యత్ లక్ష్యాలు ప్లాన్ చేద్దాం**

**అనవసర ఫైళ్లు సృష్టించే విధానాలు వద్దు**

**అందుకోసం బిజినెస్ రూల్స్ మార్చుకుందాం**

**హెచ్ఓడిలు, సెక్రటరీల సదస్సులో సిఎం చంద్రబాబు**

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజ్యాంగాన్నే సవరించారు.బిజినెస్ రూల్స్ మార్చుకుంటే తప్పేంటి అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.మంత్రులు, హెచ్ఒడిలు, సెక్రటరీలతో సదస్సులో సిఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో రాజ్యాంగాన్నే అనేక సార్లు సవరించుకున్నాం,.ప్రజలకు మంచి చేయడానికి బిజినెస్ రూల్స్ మార్చుకుంటే తప్పేంటని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఫైళ్ల క్లియరెన్స్ వేగవంతం చేయడమే కాదని...అనవసర ఫైళ్లు సృష్టించే విధానం మారాలని స్పష్టం చేశారు. దీని కోసం అవసరం అయితే బిజినెస్ రూల్స్‌ను మార్చాలని సిఎం అన్నారు. పాలనను సులభతరం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని...దీని కోసం అధికారులు అనవసరంగా ఉన్న నిబంధనలను తొలగించాలన్నారు. శాఖల్లో పూర్తిస్థాయి మార్పులు తీసుకురావాలని..టెక్నాలజీ, డేటాలేక్ ద్వారా మరింత సమర్థంగా పాలన అందించాలన్నారు. ప్రతి శాఖలో ఆడిటింగ్ జరగాలని స్పష్టంచేశారు. ప్రతిఅధికారి, ప్రతిశాఖ పనితీరు ఏ విధంగా ఉందో ప్రభుత్వం వద్ద పూర్తిస్థాయిలో సమాచారం అందుబాటులో ఉందని.. దీన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేయాలన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ.. విజన్‌తో ప్రతి అధికారి పనిచేయాలని సిఎం సూచించారు. సుపరిపాలన కోసం అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చుకోవచ్చని, పాలనా రిత్యా రాజ్యాంగంలో చాలాసార్లు సవరణలు చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.
ఈ ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా >>2



బుధవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో మాటామంతి కార్యక్రమంలో డిసిఎం పవన్

## పంచాయతీరాజ్ బలోపేతానికి

# ఉద్యోగులు కలిసి రావాలి

### నేను జవాబుదారీతనంతో ఉంటా.. మీరూ తప్పులు చేయొద్దు: డిసిఎం పవన్

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయటంలో ఉద్యోగులంతా కలిసి రావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. బుధవారం పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా విభాగాల అధికారులతో ఆయన మాట మంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖాపరమైన సమస్యలను ఉద్యోగులు, అధికారులు పవన్‌కు వివరించారు.
పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులుగా మార్చడంపై ఉద్యోగులు ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలను తెలిపారు. డిడిఒ వ్యవస్థ ఏర్పాటును స్వాగతించారు. చాలా కాలంగా ఎదురు చూస్తున్న పదోన్నతులు లభించడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. అయితే పంచాయతీ కార్యదర్శులను సొంత మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలని ఉద్యోగులందరూ కోరారు. అంతేకాకుండా గ్రామ సచివాలయ ఉద్యోగులను పంచాయతీ విభాగంనుంచి వేరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీరాజ్ శాఖలోనే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పెట్టడం సరికాదని డిప్యూటీ సిఎం పవన్ దృష్టికి తీసుకెళ్లారు. జోనల్ వ్యవస్థలో కొన్ని ఉద్యోగాల పదోన్నతులకు ఎదురవు >>2

## రవి కుమార్ ఆస్తులపై

# మరింత దర్యాప్తు



### సిఐడి, ఎసిబి వేర్వేరుగా విచారణ

### సేకరించిన ఆధారాలను ఐటి, ఇడిలకివ్వాలి

### పరకామణి కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

**తిరుమల, డిసెంబరు 10ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల పరకామణి చోరీకేసులో నిందితుడు సివి రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు కొనసాగించాలని రాష్ట్ర హైకోర్టు సంచలన ఆదేశాలిచ్చింది. అదేగాక ఈకేసులో సిఐడి, ఎసిబి అధికారులు వేర్వేరుగా విచారణ చేయొచ్చని కీలక ఆదేశాలు జారీచేసింది. ఆ రెండు విభాగాలు చేసిన కేసు వివరాలను ఆదాయపుపన్నుశాఖ (ఐటి), ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టరేట్ (ఇడి)లకు అందజేయాలని తెలిపింది. కేసులో సమగ్రంగా చేపట్టే దర్యాప్తు విషయాలను కేంద్రప్రభుత్వ ఆధీనంలోని ఆ రెండు శాఖల అధికారులతో పంచుకోవాలని స్పష్టం చేయడం దాగిన లోగుట్టును రట్టుచేయనుందనేది తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో సిఐడి, ఎసిబి డిజిలు వేర్వేరుగా రెండు విడతలుగా దాఖలు చేసిన నివేదికలను పరిశీలించిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు వెలువడించింది. తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం ఈనెల 16వతేదీకి వాయిదా వేసింది. బుధవారం హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులతో ఇప్పటి వరకు పలువురు రకరకాలుగా వ్యాఖ్యానించిన పలు అంశాలపై హైకోర్టు పరిశీలించిన తరువాత నిందితుడు రవికుమార్ చోరీ ఘటనను లోక్‌అదాలత్‌తో రాజీ చేసుకోవడంపై, అతనిఆస్తులపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగించేందుకు సిఐడి, ఎసిబికి పూర్తి అధికారాలు ఇస్తూ ఆదేశించింది. ఈ >>2

## వేదాశీర్వచనం శాలువాల్లోనూ కుంభకోణమే

### గత ఐదేళ్లలో నకిలీవి సరఫరా చేసి అధిక ధరలతో దోపిడీ

### విచారణకు ఎసిబికి అప్పగించిన టిటిడి బోర్డు

2లో

## వివేకా హత్య కేసు

## లోతుగా దర్యాప్తు జరగాలి: సిబిఐ కోర్టు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో లోతైన దర్యాప్తు జరగాల్సి ఉందని సిబిఐ కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. వివేకా హత్య కేసు తదుపరి దర్యాప్తు చేయాలని సిబిఐకి కోర్టు ఆదేశించింది. సునీత వాదనలతో సిబిఐ కోర్టు ఏకీభవించింది. ఆయన కుమార్తె వైఎస్ సునీత పిటిషన్‌ను షరతులతో కోర్టు అనుమతించింది. వివేకా హత్య కేసులో లోతైన దర్యాప్తునకు కోర్టు ఆదేశిస్తే.. సిద్ధమని గతంలోనే కోర్టుకు సిబిఐ స్పష్టం చేసిన విషయం విదితమే. వైఎస్ సునీత అభ్యర్థనకు సమ్మతి తెలుపుతూ వివేకా హత్య కేసులో ఏ2 సునీల్ యాదవ్ పిటిషన్ దాఖలుచేసాడు. వివేకాహత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరగలేదని, పలు అంశాలపై దర్యాప్తు అసమగ్రంగా ఉందని నిందితులు అంటున్న విషయాన్ని పరిగణలోకి తీసుకోవా లని సిబిఐ కోర్టుకు ఆయనకుమార్తె సునీతారెడ్డి నివేదించారు. వివేకాహత్య కేసులో తదుపరి దర్యాప్తుకొనసాగించాలంటూ సునీతసిబిఐ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు డిసెంబరు 6వ తేదీనే ముగిశాయి. అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో కోర్టులో సునీత తరఫు న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, న్యాయవాది ఎస్ గౌతం.. తమ వాదనలు వినిపించారు. వీటిని పరిగణలోకి తీసుకున్నకోర్టు.. సునీత పిటిషన్‌తో ఏకీభవించింది.

## రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ యధాతథం

### - సిఎం చంద్రబాబు హామీ

**విజయవాడ డిసెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీఆఫీస్ ) ఎట్టి పరిస్థితిలో యధాతథంగా రామచంద్రపురం కేంద్రంగా కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు హామీ ఇచ్చారు. బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రి సుభాష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గంలో ఉన్న పరిస్థితిని సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాలు అక్కడే కొనసాగుతాయని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే రామచంద్రపురం నియోజకవర్గం అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయిస్తానని సిఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టమైన హామీ ఇవ్వడంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ సిఎంకు ప్రత్యేక >>2

## ఓటు చోరీపై చర్చిద్దామా!



### ఇది నా సవాల్

సిఇసిని మార్చేందుకు చట్టాల్ని మార్చేస్తారా?

రాహుల్ ఆగ్రహం

## 'సర్'పై అసత్యాలు వల్లించొద్దు



నెహ్రూ, ఇందిర హయాంలోనే ఓట్లచోరీ అన్నీ నిరూపిస్తా

- అమిత్‌షా బాణం

## వాద ప్రతివాదాలతో

# అట్టుడికిన లోక్‌సభ

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బుధవారం లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా అమిత్ షా ప్రసంగాన్ని రాహుల్ గాంధీ అడ్డుకున్నారు. ఓటర్ల జాబితాల్లో జరిగిన అవకతవకలపై చర్చ జరపాలని సవాల్ చేశారు. ప్రజాస్వామ్యం నాశనం చేసేందుకు బిజెపి ఎన్నికలసంఘాన్ని వాడుకుంటున్నదన్నారు. సిఇసిని కాపాడేందుకు ఏకంగా చట్టాలనే మార్చేసారని ఆగ్రహం వ్యక్తంచేసారు. హర్యానా, బీహార్‌లలో కూడా ఓట్‌చోరీ జరిగిందని ఆయన ఆరోపించారు. సర్ ప్రక్రియపై రాష్ట్రాలనుంచి వెల్లువలా ఫిర్యాదులు వస్తున్న సమయంలో ఓటర్ల జాబితాలను తారుమారుచేయకుండా నిరోధించేందుకు ఏంచర్యలు >>2

## యునెస్కో వారసత్వ జాబితాలోకి 'దీపావళి'

### సనాతన ధర్మానికి ప్రతీకగా గుర్తింపు

2లో

## ధాన్యం కొనుగోళ్లు

# సంతృప్తి కరం

### 32 శాతం పెరిగిన సేకరణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ధాన్యం కొనుగోళ్లు 32శాతం పెరిగాయని, రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాల్లో ఇప్పటివరకు 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు అధికారులు ఈసమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,606 కొనుగోలు కేంద్రాలద్వారా ధాన్యంసేకరణ ప్రక్రియ చురుగ్గా సాగుతోందని అధికారులు తెలిపారు. రైతుల సౌకర్యార్థం ఈ కేంద్రాల్లో 7.89 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతులకు రూ.4,085 కోట్లు చెల్లించినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు. వేగంగా చెల్లింపులు జరపడంపై సిఎం సంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవసాయానికి అవసరమైన ఆధునిక సాగు యంత్ర పరికరాల కోసం అగ్రికల్చర్ ఎక్విప్మెంట్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సాగు వ్యయం తగ్గేలా ఆధునిక యంత్ర పరికరాలను రైతులకు అందుబాటులోకి తేవాలని వ్యవసాయ శాఖకు సిఎం దిశానిర్దేశంచేశారు. శాస్త్రీయ విధానంలో పంటల సాగు ప్రణాళిక, వ్యవసాయంలో ఆధునిక యంత్రాలు, డ్రోన్ల వినియోగం ద్వారా సాగు వ్యయం తగ్గించాలని తద్వారా రైతులకు ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఖరీఫ్, రబీ సీజన్లలో ధాన్యం కొనుగోళ్లతో పాటు వివిధ పంటల కొనుగోళ్లు, మార్కెటింగ్‌పై సిఎం దిశానిర్దేశం చేశారు. ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు, వరికి ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి పెట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు లక్ష్యంగా పెట్టుకున్నట్టు పౌరసరఫరాల శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.
గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 32 శాతం అధికంగా కొనుగోళ్లు జరిగినట్టు తెలియచేశారు. దీనిపై స్పందించిన సిఎం ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎన్డీఎ ప్రజాప్రతినిధులు అంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు అండగా నిలబడాలని సూచించారు. రబీ సీజన్‌లో ప్రజలు తినే వెరైటీ >>2

11-12pg2exHMNWJQE 2_11-12pg2exHMNWJQE.qxd 11/Dec/25 12:21 AM Page 1





బుధవారం శాన్‌ఫ్రాన్సిస్కోలో జూమ్ వీడియో కమ్యూనికేషన్స్ ప్రొడక్ట్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రెసిడెంట్ వెల్చామి శంకరలింగం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ బావాతో భేటీ అయిన మంత్రి లోకేష్



భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బుధవారం కోల్‌కతాలోని ఇండియన్ సెంటర్ ఫర్ స్పేస్ ఫిజిక్స్ ఎగ్జిబిషన్ సందర్శించిన దృశ్యం

# ఎఐలో టాప్‌కు ఎపి

>> తున్నాయని ఆయన తెలిపారు. గూగుల్ ఉత్పత్తులను ప్రతి నెలా 500 మిలియన్లకు పైగా ఇంటర్నెట్ వినియోగదారులు ఉపయోగిస్తున్నారని గూగుల్ సిఇఒ వెల్లడించారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సుందర్ పిచాయ్ తెలిపారు. విశాఖలో ఒక జిసిసి ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. విద్యారంగం రిమోట్ లెర్నింగ్‌లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటు న్నందున, పట్టణ ప్రాంతంలో ఉన్న నిపుణులైన ఉపాధ్యాయులను వేలాది గ్రామీణ ప్రాంత విద్యార్థులతో కలిపి, నాణ్యమైనవిద్యను అందించేందుకు వర్చువల్ క్లాస్ రూమ్‌ల ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. టెలీ మెడిసిన్, ప్రజారోగ్యాన్ని విస్తరించేందుకు జూమ్ వేదిక ద్వారా సాంకేతిక సహకారాన్ని అందించాలని కోరారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని శంకరలింగం తెలిపారు. ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే జూమ్ సంస్థ డిజిటల్ ఇన్నోవేషన్ కార్యకలాపాలకు ఒక బలమైన కేంద్రంగా ఏపీ మారే అవకాశం ఉంది.

**విశాఖలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్/ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి**

విశాఖలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ లేదా డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని అడోబ్ సిఇఒ శంతను నారాయణన్‌ను మంత్రి లోకేశ్ ప్రతిపాదించారు. ఎపిని అమెరికా టెక్ సంస్థలైన ఇంటెల్, ఏఎండీ, అప్లైడ్ మెటీరియల్స్ వంటి వాటితో అనుసంధానించి ఫ్యాబ్‌లెస్ డిజైన్, పరిశోధన, తయారీ కేంద్రాల అభివృద్ధిని ప్రోత్సహించేలా చొరవ చూపాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని శంతను నారాయణన్ తెలిపారు. ఫైజర్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న విశాఖపట్నం ఎఎంటీజడ్ ఔషధ పరిశ్రమ జోన్లలో వ్యాక్సిన్లు, చిన్న మాలిక్యూల్స్ లేదా బయోలాజిక్స్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ పరిశోధనా సంస్థలతో కలిసి క్లినికల్ ట్రయల్స్, వ్యాధి వ్యాప్తి అధ్యయనాలు, డిజిటల్ హెల్త్ పైలట్ ప్రాజెక్టులలో భాగస్వామ్యం వహించేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఫార్మా జోన్లు, ఆంధ్రా మెడ్ టెక్ జోన్ సామర్థ్యాలను వినియోగించుకునేలా చొరవ చూపాలన్నారు. మరో సంస్థ కేకేఆర్ ప్రధానంగా ఆరోగ్యం, ఔషధ పరిశోధన, బయోఫార్మాస్యూటికల్స్, ఎనర్జీ పైప్ లైన్లు మొదలైన రంగాల్లో కీలకమైన ఉనికిని కలిగి ఉందన్న లోకేష్ ఏపీలోని ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆ సంస్థ పెట్టుబడులు పెట్టేలా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎఐ యుగంలో నైపుణ్యాలు, విశ్వాసం, రంగాల మార్పును సమన్వయం చేయడం అనే అంశంపై శాన్ ఫ్రాన్సిస్కోలోని సిలికాన్ వ్యాలీలో జరిగిన బే ఏరియా కౌన్సిల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఎపి ఆర్థిక వ్యవస్థను రానున్న రోజుల్లో 2.4 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లటమే లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. 15 శాతం వృద్ధితోనే ఇది సాధ్యమవుతుందన్న ఆయన, ఈ లక్ష్య సాధనకు క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నట్లు వివరించారు. ఇందుకు ఆటోమోటివ్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, సిబిజి, ఓట్స్, ఆక్వా, ఎఐ వంటి దాదాపు 20 రంగాలను గుర్తించామన్నారు. పునరుత్పాదక శక్తిలో దేశంలోనే టాప్5లో ఏపీ నిలుస్తుందని ఆకాంక్షించారు. ఏపీలో గూగుల్ పెట్టుబడి ప్రారంభం మాత్రమేనన్న లోకేష్ ప్రతి కుటుంబంలో ఎఐ నిపుణుడు ఉండాలన్న చంద్రబాబు విజన్ మేరకు కృషి చేస్తున్నామని తెలిపారు.

**ఎఐ నైపుణ్యాభివృద్ధికి సహకరించండి**

గేమింగ్, చిప్ డిజైనింగ్‌లో అగ్రగామి సంస్థ అయిన ఎన్ విడియా వైస్ ప్రెసిడెంట్ రాజ్ మిర్ పురితో మంత్రి నారా లోకేష్ శాంటాక్లారాలో భేటీ అయ్యారు. ఎపిలో ఎఐ నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, సాంకేతికతల బలోపేతానికి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ అధికారులకు ఏఐ శిక్షణా కార్యక్రమాలకు మద్దతివ్వాలని కోరారు. పౌరసేవా వ్యవస్థల్లో ఎఐ అమలు కోసం అవసరమైన శిక్షణ, ఎఐ పాఠ్యంశాల రూపకల్పనకు సహకరించాలన్నారు. ఎన్ విడియా భాగస్వామ్య నైపుణ్య వినియోగం, తయారీ భాగస్వాములు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేలా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాజ్ మిర్ పురి తెలిపారు.

**ఇంటెల్ స్కిల్ ల్యాబ్స్**

ఇంటెల్ సీటీఓ శేష కృష్ణపురతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఇంటెల్ సాంకేతిక నైపుణ్యం, గ్లోబల్ ప్రభావం రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని లోకేష్ అన్నారు. ఎపిలో ఇంటెల్ ఉత్పత్తుల కోసం అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఇంటెల్ – అమరావతి ఏఐ రీసెర్చ్ సెంటర్‌ను శ్రీ సిటీ ట్రిపుల్ ఐటీ లేదా ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాల్లో 'ఇంటెల్ స్కిల్ ల్యాబ్స్' స్థాపించి సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ మూలాలు, ఎఐ, రోబోటిక్స్‌పై ప్రత్యేక శిక్షణ అందించాలని సూచించారు.

# విజన్‌తో పనిచేయండి

>> రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు త్రైమాసికాల్లో సాధించిన ఆర్థిక ఫలితాలపై సమావేశంలో సమీక్షించారు. జీఎస్డీపీ, కెపిఐ, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్, డేటా ఆధారిత పాలన అంశాలపై సూచనలు చేశారు. సూపర్ సిక్స్ పథకాల, పౌరసేవలు, అభి వృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. దరఖాస్తులు సకాలంలో క్లియరెన్సులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, అవేర్, డేటా లేక్, ఐటీ అప్లికేషన్లపై సమావేశంలో ప్రజెంటేషన్ జరిగింది. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఫిర్యాదులు వాటి పరిష్కారం పై హెచ్ఓడీలకు సిఎం సూచనలు చేశారు. ఉన్నతాధికారులంతా శాస్త్రీయంగా ఆలోచించి అభివృద్ధికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పిపిఎలను రద్దు చేసి గత ప్రభుత్వం రూ.9 వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో బహిరంగ మార్కెట్‌లో యూనిట్ 5.19 విద్యుత్ కొనుగోళ్లను 4.92కు తగ్గించామని గుర్తు చేశారు. మొత్తంగా రూ. 9 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీలు పెంచుకోవడానికి ఈఆర్సీ అనుమతి ఇచ్చిందని అయినా ప్రజలపై భారం పడకూడదని నిర్ణయించామన్నారు. ఈ యేడాది విద్యుత్ ఛార్జీలు పెంచమని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

**గతంలో జరిగిన పొరపాట్లకు చెక్ పెట్టాలి**

రెవెన్యూ రికార్డులు ట్యాంపర్ చేయలేని విధంగా నూతన వ్యవస్థ తీసుకొస్తున్నామన్నారు. ప్రజలు మెచ్చే పాలన ఇవ్వటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను గత పాలకులు నిర్వీర్యం చేసి నిధులు మళ్లించటం వల్ల కేంద్రం కూడా కొత్త నిబంధనలు తీసుకొచ్చిందని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా నూరు శాతం సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని ఆదేశించారు. నాలెడ్జ్ ఎకానమీ దిశగా ఎపి అడుగులువేస్తోందని, అందుకే పెద్ద ఎత్తున కంపెనీలు వస్తున్నా యన్నారు. గత పాలకులు రాష్ట్ర బ్రాండ్ పడిపోయేలా చేసి 13 శాతం వరకు ఎక్కువ వడ్డీలకు అప్పులు చేశారన్నారు. చాలా విభాగాలు నిధులు ఎలా ఖర్చు చేశాయో కూడా తెలియని పరిస్థితుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాలో వస్తున్న వ్యతిరేక వార్తలపై విశ్లేషించి వ్యవస్థలో లోపాలను సవరించుకోవాలని చంద్రబాబు తెలిపారు. సంక్షేమ పథకాలు అనర్హులను తొలగించి అర్హులకు ప్రయోజనం కలిగించేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు ఎక్కువగా ఉంటే సంబంధిత శాఖ సరిగ్గా పనిచేయనట్టే అన్నారు. రెవెన్యూ, పోలీసు, పురపాలక శాఖల్లో పెద్ద ఎత్తున వస్తున్న గ్రీవెన్సులు త్వరితగతిన పరిష్కారం కావాలని ఆదేశించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గిరిజన పాఠశాలల్లో ముస్తాబు అనే ఓ చిన్న కార్యక్రమం చేపట్టి విద్యార్థుల్లో మార్పు తెచ్చారని అభినందించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రతీ మూడు నెలలకు ఓ మారు సమీక్ష చేసుకుందామన్నారు. వేసవిలో

# ఉద్యోగులు కలిసి రావాలి

>> తున్న ఇబ్బందులను ఆయన ముందు ప్రస్తావించారు. పంచాయతీరాజ్

**ఉద్యోగుల సమస్యలన్నింటినీ ఓపికగా విన్న డిప్యూటీ సిఎం పవన్**

పంచాయతీరాజ్ శాఖలో గతంలో పదోన్నతులు ఉండేవి కావని గుర్తు చేశారు. చేరిన పోస్టుల్లోనే చాలా మంది ఉద్యోగ విరమణ చేసేవారని ఆయన పేర్కొన్నారు. అయితే పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో మాత్రం పండుగ వాతావరణం ఉండేదని వివరించారు. సంస్కరణల ఫలాలు గ్రామాల్లో ప్రజలకు సేవ చేయటంలో చూపించాలని పవన్ ఉద్యోగులందరికీ హితవు పలికారు. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలని తెలిపారు. రాష్ట్ర ఆదాయ పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. పల్లెలే దేశానికి వెన్నెముక అన్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, పల్లెలను బాగు చేసేందుకే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నానని గుర్తు చేసుకున్నారు. గెలిచిన తర్వాత సర్పంచ్‌లే మాట వినట్లేదు, ఇక సర్పంచ్‌లే అలా ఉంటే ఇక మంత్రులు, ఎమ్మెల్సీలు ఎలా వింటారని పవన్ ఉద్యోగులతో సరదాగా చమత్కరించారు. పని చేయకపోతే ఒక సమస్య, చేస్తే మరో సమస్య అని పవన్ కల్యాణ్‌అన్నారు. పలుసార్లు సమీక్షించి ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరిస్తున్నామని పవన్ ఉద్యోగులకు వివరించారు. నాతండ్రి ప్రభుత్వోద్యోగేననీ, అందుకే వారిపై సానుకూల భావన ఉందని ఆయన తెలియజేశారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించిందని వెల్లడించారు. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి రేటు పెట్టారని పవన్ కల్యాణ్ విమర్శించారు. పోస్టులు, బదిలీలకు రేట్లు పెట్టే పద్ధతిని పూర్తిగా ఆపాలని ఉన్నతాధికారులకు చెప్పానని డిప్యూటీ సిఎం పవన్ అన్నారు. అదే విధంగా గుత్తేదారులకు సకాలంలో డబ్బు చెల్లించాలని చెప్పానన్న పవన్, పంచాయతీరాజ్, అనుబంధ శాఖల్లో 2 లక్షల మంది ఉన్నారని తెలిపారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి కుమారుడిగా ఉద్యోగుల సాధకబాధకాలు నాకు తెలుసు. నా శాఖ పరిధిలో ఉన్న ఉద్యోగులకు ఏం చేయగలనని మొదటి నుంచి ఆలోచించాను. ఉన్నతాధికారులను అడిగితే తీసుకురావాల్సిన సంస్కరణలు చాలా ఉన్నాయని చెప్పారు. ఒక ప్రమోషన్ వస్తే ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. వారు మరింత ప్రభావవంతంగా పని చేస్తారు. అందుకే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పదోన్నతుల వ్యవహారాన్ని బలంగా, పారదర్శకంగా ముందుకు తీసుకువెళ్లామని స్పష్టం చేశారు. ఈ రోజు ప్రమోషన్లతో మీరు ఎంత సంబరపడ్డారో.. మీరు అందించే సేవల ద్వారా ప్రజలు కూడా అంతే ఆనందపడాలన్నారు. ప్రజలకు సేవలు అందించే క్రమంలో మీరంతా నిష్పక్షపాతంగా, నిబద్ధతతో వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఏడాదిన్నర పాలనలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో ఎన్నో నూతన సంస్కరణలు అమలుచేశాం.. మరిన్ని అమలు చేయబోతున్నామన్నారు. చట్టబద్ధంగా మీకు చేయగలిగినవన్నీ చేస్తామని తెలిపారు.

# నకిలీ మద్యం కేసు వ్యవహారంలో గోవా వ్యాపారి బాలాజీకే అధిక చెల్లింపులు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసు వ్యవ హారంలో గోవా వ్యాపారి బాలాజీకే అధిక చెల్లింపులు జరిగినట్లు సిట్, ఎక్సైజ్ దర్యాప్తులో నివేదికలో స్పష్టం చేసింది.. నకిలీ మద్యం తయారీకి స్పిరిట్ సరఫరాదారు అతనేనని అధికారులు గుర్తించారు. ప్రధాన నిందితుల అకౌంట్లో భారీగా లావాదేవీలు జరిగినట్లు అధికారుల స్పష్టం చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవ హారంలో సహ నిందితుల మధ్య పెద్దఎత్తున నగదు లావాదేవీలు జరిగినట్లు తేలింది. ఒకరి నుంచి మరొకరికి బ్యాంకు అకౌంట్లు, యూపీఐ ఐడీలద్వారా నగదుబదిలీ అయినట్లు సిట్, ఎక్సైజ్ అధికారులు దర్యాప్తులో గుర్తించారు. నిందితులకు సంబంధించిన కొన్నేళ్ల బ్యాంకు స్టేట్‌మెంట్లను అధికారులు వడపోశారు. నకిలీ మద్యం తయారీకి ముడి సరకు, ఇతర వస్తువుల కోసం వీరు అధిక మొత్తం వెచ్చించినట్లు వెల్లడైంది. గోవాలో పరిచయమైన బాలాజీద్వారా రెక్టిఫైడ్ స్పిరిట్‌ను ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దన్‌రావు కొనుగోలు చేసినట్లు సిట్, ఎక్సైజ్ దర్యాప్తులో తేలింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం, అన్నమయ్య జిల్లాలోని నకిలీ మద్యం తయారీ కేంద్రాలకు బాలాజీ స్వయంగా వచ్చి స్పిరిట్, నీటిని 1:1/4 నిష్పత్తిలో కలిపేవాడని అధికారులు గుర్తించారు. తొలుత 2023 మార్చిలో ఇబ్రహీంపట్నంలో 1,200 లీటర్ల మేర నకిలీ మద్యం తయారు చేసినట్లు నిర్ధారించారు. సీసాల్లోకి నింపి కేరళ మాల్ట్ విస్కీ, మంజీరా విస్కీ, ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ, రాయల్ ల్యాన్సర్, ట్రాపికానా, ఆంధ్రా గోల్డ్, క్లాసిక్ బ్లూ విస్కీ వంటి బ్రాండ్ల పేర్లతో లేబుళ్లు అతికించి, విక్రయాలు సాగించాడు. లీటరుకు రూ.350 నుంచి రూ.450 చొప్పున బాలాజీ తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. అడ్వాన్స్ కింద జనార్దన్‌రావు రూ.20 లక్షలు చెల్లించినట్లు బాలాజీతో పాటు అతని కుమారుడు సుదర్శన్‌కు దాదాపు రూ.2.50 కోట్ల వరకు ముట్టినట్లు తేలింది. ఈ మొత్తాన్ని పలుమార్లు ములకలచెరువులో అందజేసినట్లు అధికారులు గుర్తించారు. అద్దేపల్లి సోదరులకు చెందిన ఏఎన్ఆర్ బార్ అండ్ రెస్టారెంట్ ఖాతా నుంచి పెద్ద మొత్తంలో నగదు బదిలీలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు.

# సాస్కీ కింద ఐదేళ్లలో ఎపికి రూ.19వేల కోట్లు విడుదల

**విజయవాడ,డిసెంబరు 10,పభాతవార్త ప్రతినిధి:** మూలధన వ్యయం కోసం వడ్డీ లేని రుణాలను సాస్కీ (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్)కింద ఆంధ్రప్రదేశ్‌కు గత ఐదేళ్ళలో రూ.19,287 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. లోక్‌సభలో జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని ఎంపీ కార్యాలయం ఓ ప్రకటనలో వివరించింది 2020-21లో రూ.688 కోట్లు,2021-22లో రూ.501 కోట్లు, 2022-23లో రూ.6,105 కోట్లు, 2023-24లో రూ.688 కోట్లు, 2021-22లో రూ.501 కోట్లు,2022-23లో రూ.6,105 కోట్లు,2023-24లో రూ.4090 కోట్లు 2024-25లో రూ.7,901 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. వీటి ద్వారా రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులు చేపట్టినట్లు వివరించారు.ఇక నెల్లూరు జిల్లాలోని నెల్లూరు,శ్రీసిటీలలో 100 పడకల సామర్థ్యంతో రెండు ఇఎస్ఐ ఆస్పత్రుల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర కార్మికశాఖ సహాయమంత్రి శోభా కరంద్లాజే తెలిపారు.

# కొనుగోళ్లు సంతృప్తి కరం

>> వరి సాగుతో పాటు వాటి కొనుగోలు, అంతర్జాతీయంగా మార్కెటింగ్ పై దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రాగులు, జొన్న, సజ్జ లాంటి చిరు ధాన్యాల పంటలను సేకరించి వినియోగదారులకు అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లకు సంబంధించిన స్లాట్లు కేటాయింపు, ఇతర సాంకేతిక సమస్యలను తక్షణం పరిష్కరించాలని సీసీఐ అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి పత్తి కొనుగోళ్లలో సమస్యల్ని సృష్టించొద్దని సిసిఐకి సూచించారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి కేంద్రానికి లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. మిర్చి లాంటి పంటలకు మార్కెట్ కల్పించే విషయంలో వివిధ విశ్లేషణా సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు.రాష్ట్రంలో 45,420 హెక్టార్లలో సుబాబుల్ సాగైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మార్కెట్‌కు అనుగుణంగా సుబాబుల్ రైతులకు ధర దక్కేలా చూడాలని సిఎం సూచనలు జారీ చేశారు. అరటి, నిమ్మ లాంటి ఉద్యాన పంటలకు సంబంధించి కొనుగోలు దారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కనీస మద్దతు ధర దక్కేలా వాణిజ్య పంటల హార్వెస్టింగ్ ప్రక్రియలో రేషనలైజేషన్ విధానాన్ని పాటించాలని.. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతులకు రవాణా ఖర్చులు తగ్గించి అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను అనుసంధానించాలని సిఎం సూచించారు.

# మరింత దర్యాప్తు

>> కేసులో ఎస్వీఆర్ నమోదుచేసి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకునేందుకు సిఐడి, ఎసిబికి హైకోర్టు ధర్మాసనం వెసలుబాటు కల్పించింది. ఇప్పటికే సిఐడి అధికారులు 2023 ఏప్రిల్ 29న తిరుమల పరకామణిలో గుమస్తా సివి రవికుమార్ అమెరికన్ డాలర్ల చోరీకి సంబంధించి 40మందివరకు సాక్షులను, పోలీసు, విజిలెన్స్ అధికారులను, ఫిర్యాదిదారుడ్ని, కేసుకు సంబంధం ఉన్న వ్యక్తులను నవంబర్ 6వతేదీ నుండి సుదీర్ఘంగా విచారణ చేపట్టి వివరాలు సేకరించిన విషయంవిదితమే. 156 పేజీలనివేదికలను హైకోర్టుకు అందజేసింది. ఇటీవల నాలుగురోజులక్రిందట నిందితుడు రవికుమార్ పరకామణిలో చోరీ కేసుపై స్వతహాగా ఓ వీడియోను విడుదల చేశాడు. మహాపాపం, క్షమించరాని పెద్దతప్పు చేశానని, అందుకే తనకు సంబంధించినఆస్తుల్లో 14కోట్ల రూపాయలు దేవునికి కానుకగా గిఫ్ట్‌డీడ్‌పేరుతో రాసిచ్చానని వెల్లడించడం కూడా కొంతట్విస్ట్‌నెలకొంది. ఇప్పుడు మరింతలోతుగా అతని ఆస్తులపై దర్యాప్తు చేయనుం డటంతో దాగిన అసలు విషయాలు ఏంటనేది నిగ్గుతేల్చనున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

**పూర్వ ఎవిఎస్ఒ మృతి వివరాలు సీల్డ్‌కవర్‌లో:**

2023 ఏప్రిల్‌లో తిరుమల పరకామణిలో రవికుమార్ 920 అమెరికన్ డాలర్లు చోరీ చేస్తూ అప్పటి ఎవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్‌కు పట్టుబడ్డాడు. దీనిపై టిటిడిపై అధికారుల ఆదేశాలతో తిరుమల వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదుచేసి కోర్టుకు నివేదించారు.అయితే చట్టప్రకారం రవికుమార్‌ను అరెస్ట్ చూపకుండా ఇద్దరు మాజీ టిటిడి అధికారులు చూశారనేది గుప్పుమంది. లోక్‌అదాలత్‌తో రాజీచేయడం వెనుక పెద్దమొత్తంలో లబ్ధిపొందారనేది కూడా ప్రధాన ఆరోపణ.

ఇదే కేసులో నిందితుడు రవికుమార్ నుండి 2023 జూన్‌లోనే అప్పటి టిటిడి బోర్డు పెద్దలు 14.43కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను 07 గిఫ్ట్‌డీడ్‌లుగా శ్రీవేంకటేశ్వరస్వామికి స్వీకరించడం కూడా జరిగింది. ఈ వ్యవహారంలో చోరీ సొత్తు విలువ లక్షల్లో ఉంటే శ్రీవారికి కానుకగా 14కోట్ల రూపాయలు ఆస్తులు ఎందుకు స్వీకరించారని, అతనికి ఆస్తుల వివరాలపై మరింతగా దర్యాప్తుచేయాలని తాజాగా హైకోర్టు సిఐడి,ఎసిబిని ఆదేశించడంతో, నిందితుడుకు సంబంధించి ఆస్తులు చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, తిరుపతి, విశాఖల్లో ఉన్నట్లు డాక్యుమెంట్లను, వాటిల్లో కొన్ని విక్రయించినట్లు విక్రయ రికార్డులపై సిఐడి మరింత లోతుగా విచారణ చేయనుంది.

ఈ వివరాలను ఐటి,ఇడికి అందజేస్తే తదుపరి జరిగే పరిణామాలు ఎలా ఉంటాయనేది రాజకీయ వర్గాల్లో, టిటిడి వర్గాల్లో ఎడతెగని ఉత్కంఠగా మారింది. పూర్వ ఎవిఎస్ఒ సతీశ్‌కుమార్ గుంతకల్లునుండి రైల్లో ప్రయాణిస్తూ తాడిపత్రి వద్ద అనుమానాస్పదంగా మృతిచెందిన కేసులో పోస్టుమార్టమ్ సర్టిఫికేట్ వివరాలను సీల్డుకవర్‌లో రిజిస్ట్రార్ జ్యూడీషియల్‌కు అందజేయాలని సిఐడిని ఆదేశించింది.

# వేదాశీర్వచనం శాలువాల్లోనూ కుంభకోణమే

**తిరుమల, డిసెంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం పలు రకాలుగా తిరుమలకు వచ్చే వివిఐపిలు, విఐపిలకు ఆలయ మర్యాదలతో సత్కరించేందుకు, ఆర్జితసేవల్లో వేదాశీర్వచనం పొందే భక్తులకు అందజేసే పట్టుశాలువాలు (శేషవస్త్రం)టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందనేది టిటిడి బోర్డు ఇటీవల వెల్లడించింది. పట్టుశాలువాలు సరఫరా చేయాల్సిన టెండరుదారులు ఆస్థానంలో పాలిస్టర్ శాలువాలు సరఫరా చేసినట్లు, పైగా ధర కూడా విపరీతంగా కోట్‌చేసి మూడింతలు అధికంగా టిటిడి సొమ్మును చేజిక్కించుకున్నారనేది ఇప్పుడు విజిలెన్స్ అధికారులు తేల్చిన విషయం. ఈ అవినీతి అక్రమాల వ్యవహారంపై గతనెలలోనే టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు విచారణకు ఎసిబికి అప్పగించాలని తీర్మానించారు. ఎసిబితో విచారణ చేయాలని అధికారులకు ఆదేశించింది. ఇప్పుడు ఈనెల 16వతేదీ టిటిడి బోర్డు సమావేశం కానున్న నేపథ్యంలో బుధవారం ఈ అవినీతి విషయంపై డిసిఎం పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలతో మళ్లీ తెరపైకి వచ్చింది. పట్టుతో నేసిన శాలువాలు (శేషవస్త్రం దుప్పటి) టిటిడికి అందజేయాల్సిన టెండర్‌దారులు పాలిస్టర్‌శాలువాలు సరఫరాచేసి భారీ మొత్తం తీసుకున్నారనేది గుప్పుమన్న ఆరోపణలు. ఈ వ్యవహారంలో గత పదేళ్లుగా నాసిరకం శాలువాలు సరఫరాపై ఆరోపణలు వెల్లువెత్తాయి. విజిలెన్స్ అధికారులు కూడా విచారణ చేసి నివేదికలు ఇచ్చారు. మార్కెట్లో మేలురకం శాలువాలు 300 రూపాయల నుండి 400రూపాయల వరకు ధర పలుకుతుంది. అయితే గతంలో ఒక్కోశాలువాకు 1,389రూపాయలు టెండర్‌దాఖలుచేసి ఓ ప్రైవేట్ సంస్థ దక్కించుకుని నకిలీవి సరఫరా చేసిందని తేలింది. కొనుగోళ్లలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసేదాతలు, విఐపిలు, ఆర్జితసేవల్లో వేదాశీర్వచనం ఉంటే భక్తులకు దేవదేవుని దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం అందించి, పట్టుశేషవస్త్రంతో సత్కరిస్తారు. ఇందుకు టిటిడి 3వేల రూపాయలు వేదాశీర్వచనం టిక్కెట్ వసూలుచేస్తుంది. ఏటా కోట్లరూపాయలు వ్యయంతో పట్టుశాలువాలు కొనుగోలు చేస్తుంది. గతంలో నగరికి చెందిన విఆర్ఎస్ ఎక్స్‌పోర్ట్స్ సంస్థ 2015నుండి టెండర్ దక్కించుకుని శాలువాలు సరఫరా చేస్తోంది. స్వచ్ఛమైన పట్టుశాలువాలు నిబంధనల మేరకు ఓంనమో వేంకటేశాయ నామంతో శంఖుచక్రం తిరునామం ఉండాలి. అయితే గత ఆరేడుసంవత్సరాలుగా సరఫరాఅయిన పట్టుశాలువాలు నకిలీవని, పాలిస్టర్‌గా ఇటీవల విజిలెన్స్ అధికారులు గుర్తించారు. దీనిధర 400 రూపాయలు విలువ చేస్తే టెండర్‌దారుడు మూడురెట్లు అధికంగా ధర కోట్‌చేసి టిటిడికి సరఫరాచేసి మోసానికి పాల్పడినట్లు టిటిడి అధికారులు గుర్తించారు. ఈశాలువాలను బెంగుళూరు, ధర్మవరంలోని సిల్క్‌బోర్డు పరిశోధనశాలలకు పంపించి తనిఖీ చేయించగా పాలిస్టర్‌వేనని నివేదికలు రావడంతో ఇప్పుడు అవినీతిపై ఎసిబితో విచారణ జరిపించేందుకు సిద్ధమయ్యారు. 16వతేదీ జరిగే బోర్డు సమావేశంలో తుది నిర్ణయం వెలువడించే అవకాశం కనిపిస్తోంది.

## వారం - వర్జ్యం

11-12-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
సప్తమి మ.2.02
పూర్వఫల్గుణి రా.3.57,జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : ఉ.11.43-1.26
దు.ఉ.10.10-10.55, 2) మ.2.38-3.23
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. పెద్ద స్థాయిని కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృషభం:** ఇచ్చిన ఋణాలను తిరిగి వసూలు అవ్వటం కష్టమవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. ఆరోగ్యం జాగ్రత్త.

**మిథునం:** మిత్రులతో చేయు నూతన కార్యక్రమములు ఉత్సాహకరముగా, లాభకరముగా ఉంటాయి. వస్త్ర లాభం.

**కర్కాటకం:** మీరు చెబితేనే గాని అభివృద్ధి పనులు మీ కార్యాలయములోని వారికి తెలియవు. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**సింహం:** శత్రువుల మూలకముగా కొంత మానసిక ఆందోళనకు గురిఅవుతారు. వాహనయోగం. మిత్రులను కలుస్తారు.

**కన్య :** స్త్రీలతో విభేదాలు ఏర్పడకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోండి. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

**తుల :** అనేక లాభదాయక వ్యవహారములు మీకు అనుకూలముగా మారుటవలన అసూయ పెరుగుతుంది.

**వృశ్చికం:** కొన్ని త్యాగముల కొరకు నిర్బంధములను అతిక్రమించ వలసి వస్తుంది. ప్రమోషన్లకు అవకాశం వుంది.

**ధనుస్సు:** సహోదర, సహోదరీ వర్గయులు కొన్ని కారణముల వలన దూరముగా ఉంటారు. గృహనిర్మాణ యత్నాలు ఫలించవు.

**మకరం:** స్వజనుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. విక్రయ ప్రదర్శనలు కలిసివస్తాయి. ఇంటా బయటా అనుకూలం.

**కుంభం:** విద్యా సారస్వత, రాజకీయ రంగాలలో కొన్ని వివాదాలు రావచ్చు. వ్యాపార ప్రకటనలు ఆకర్షిస్తాయి.

**మీనం :** రహస్యవిరోధులపై విచారణలు, అభియోగాలు సంభవం. ఉమ్మడిగా సాగించే కృషికి ప్రతిఫలం వస్తుంది.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# యునెస్కో వారసత్వ జాబితాలోకి 'దీపావళి'

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగకు ప్రపంచ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. యునెస్కో తన మానవ సంస్కృతికి చెందిన వారసత్వ జాబితాలో దీపావళిని చేర్చినట్లు బుధవారం ప్రకటించింది. ఈ నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో స్పందిస్తూ భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ వార్తతో పులకించిపోతున్నారు. దీపావళి మన సంస్కృతి, విలువలతో పెనవేసుకుపోయింది. ఇది మన నాగరికతకు ఆత్మ లాంటిది. ఈ గుర్తింపుతో దీపావళి ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా మరింత పెరుగుతుంది. శ్రీరాముడి ఆదర్శాలు మనందరినీ ఎల్లప్పుడూ నడిపించాలని పేర్కొన్నారు. కేంద్ర సాంస్కృతిక శాఖమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కూడా స్పందిస్తూ, ఇది భారత్‌కు చారిత్రక దినమని అభివర్ణించారు. ప్రధాని మోడీ హయాంలో భారత సాంస్కృతిక వారసత్వానికి అపూర్వమైన అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోందని ఆయన అన్నారు. మొట్టమొదటిసారిగా భారత్ ఆతిథ్యమిస్తున్న యునెస్కో 20వ అంతర్ ప్రభుత్వ కమిటీ సమావేశాలు ఈ నెల 8 నుంచి 13 వరకు ఢిల్లీలోని ఎర్రకోటలో జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లోనే దాదాపు 80 దేశాలు సమర్పించిన 67 ప్రతిపాదనలను పరిశీలించి, దీపావళికి ఈ గుర్తింపునిస్తున్నట్లు యునెస్కో ప్రకటించింది. ఇప్పటి వరకు ఈ జాబితాలో కుంభమేళా, దుర్గాపూజ, గుజరాత్ గర్బాయోగా సహా 15 భారతీయ అంశాలు ఉండగా, తాజాగా దీపావళి చేరికతో ఈ సంఖ్య 16కి పెరిగింది.

# అట్టుడికిన లోక్‌సభ

>> తీసుకున్నారని, ఈసీ నియామకాలు,నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపించాయని పారదర్శక సంస్కరణలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా అని ప్రశ్నించారు. దీంతో అమిత్ షా ఎదురుదాడికి దిగారు. సభలో తాను ఏం మాట్లాడాలో అన్నది ఎవరూ నిర్దేశించలేరని అన్నారు. కాగా, ఓటర్ల జాబితా నవీకరణ, అర్హత కలిగిన ఓటర్లను నిర్ధారించడం లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) జరుగుతున్నదని అమిత్ షా తెలిపారు. ప్రతిపక్షాలు దీనిపై కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. మీరు గెలిచినప్పుడు ఓటర్ల జాబితాలు ఖచ్చితంగా ఉంటాయి. మీరు కొత్త బట్టలు ధరించి ప్రమాణం చేస్తారు. కానీ బీహార్‌లో లాగా మీరు ఓడిపోయినప్పుడు ఓటర్ల జాబితాలో సమస్య ఉందని అంటారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు పని చేయవు అని ఆయన ఎగతాళి చేశారు. మరోవైపు ఓటర్ల జాబితాలపై రాహుల్ గాంధీ నిర్వహించిన మీడియా సమావేశాలు, ఓటు చోరీని హైడ్రోజన్ బాంబుగా పేర్కొనడంపై అమిత్ షా మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుడు ఓటు చోర్తీ గురించి మాట్లాడారు. అయితే కొన్ని కుటుంబాలు తరతరాలుగా ఓటు దొంగలే అంటూ పరోక్షంగా నెహ్రూ, ఇందిరా గాంధీ కుటుంబాలను ఆయన విమర్శించారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన సంస్థ అని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో పనిచేసే సంస్థ కాదని షా అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పాక్షికంగా జరపాల్సిన బాధ్యత ఈసీదేనని చెప్పారు. ఎన్నికల సంస్కరణలపై పార్లమెంటులోచర్చించాల్సి ఉండగా విపక్షాలు కేవలం సర్‌పైనే దృష్టిపెట్టాయని ఎద్దేవాచేసారు. గడచిన నాలుగునెలలు సర్‌పై అబద్దాలు వల్లెవేస్తూ ప్రజలను తప్పుదారిపట్టిస్తున్నాయన్నారు.

# రెవెన్యూ డివిజన్ యధాతథం

>> కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందవద్దని, యధావిధిగా అక్కడే పరిపాలన కొనసాగుతుందని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం రైతాంగం సమస్యలపై మాట్లాడుతూ రైతుల అభీష్టం మేరకు ధాన్యం సేకరణ, కొనుగోలు 50 కిలోమీటర్ల వరకూ అవకాశం కల్పించామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు రైస్ మిల్లర్లు అందరికీ అధికార యంత్రాంగం ద్వారా తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మవద్దని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

11-12Pg3 GNT 3_11-12Pg3 GNT.qxd 11/Dec/25 12:47 AM Page 1



# ఎపికి చెందిన ముగ్గురికి జాతీయ హస్తకళల అవార్డులు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురికి జాతీయ హస్తకళల అవార్డులు దక్కాయి. మంగళవారం, విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2023, 2024కు గానూ జాతీయ హస్తకళల అవార్డులను ప్రదానం చేశారు. 2023కు గానూ శిల్ప గురు అవార్డును డి.శివమ్మ అందుకున్నారు. ఈమె శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన వారు. తోలుపై రామాయణం, మహాభారతం, శ్రీకృష్ణ లీలలను ఆమె అద్భుతంగా చిత్రీకరించారు. అందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఆమెను అవార్డుకు ఎంపిక చేసింది. ఏటికొప్పాక బొమ్మల తయారీలో ప్రావీణ్యం ఉన్న గోర్సా సంతోశ్ 2024కు గానూ జాతీయ అవార్డును అందుకున్నారు. సంతోశ్ అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామానికి చెందినవారు. కలంకారి చేతి పెయింటింగ్‌లో విశేష కృషి చేసిన పి.విజయలక్ష్మి ్మ 2023కు గానూ జాతీయ హస్తకళ అవార్డును అందుకున్నారు. ఈమె నెల్లూరు జిల్లా వెంకటగిరి మండలం కుప్పం గ్రామానికి చెందినవారు.

# అంధబాలుడు 220కిలో మీటర్ల స్కేటింగ్

న- గిన్నెస్‌బుక్ రికార్డు కోసం పరుగులు

న- 20వేలు నగదు బహుమతి ఇస్తూ సత్కరించిన




**శ్రీకాళహస్తి(ప్రత్యేక), డిసెంబర్ 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజక వర్గంలోని ఏర్పేడు మండలం కందాడకు చెందిన హర్షవర్ధన్ స్కేటింగ్‌లో ప్రపంచ రికార్డు సాధించటానికి, గిన్నిస్ బుక్‌లో స్థానం సాధించుటకు ప్రయత్నం ప్రారంభించారు. అంధ బాలుడు సుమారు 220 కిలో మీటర్ల దూరం జాతీయ రహదారిపై స్కేటింగ్ చేయటం ను అభినందిస్తూ స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి రూ.20వేలు నగదు బహుమతి అందిస్తూ అభినందించారు.శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం లోని ఓ మారుమూల గ్రామం కందాడ.ఈ గ్రామానికి చెందిన హర్షవర్ధన్ తల్లి దండ్రులు సామాన్య కుటుంబీకులు వారి కుమారుడు హర్షవర్ధన్ అంధబాలుడు.పుట్టుకతోనే అంధత్వం వచ్చింది. పదేళ్ళ హర్షవర్ధన్ స్కేటింగ్‌లో రాణించారు. హర్షవర్ధన్ ఉత్తర ఆంధ్ర-కర్నాటకలోని సంగిలి నుంచి శ్రీకాళహస్తి వరకు సుమారు 220 కిలో మీటర్ల ప్రయాణం లక్ష్యంగా సాగారు. బాలుని వెంట అంబులెన్స్,పోలీసు సిబ్బంది వెంటరాగా ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా ఆ చిన్నారి ప్రయాణం సాగింది. మారుమూల గ్రామంలో జన్మించిన అంధబాలుడు పట్టుదల ఉంటే సాధించలేదనిది ఏదీ లేదని తన మనో నేత్ర బలంతో లక్ష్యసాధన సాగించారు.

ఆతని ప్రయాణం శ్రీకాళహస్తికి చేరుకోగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తెలుగుదేశం నాయకులు ఘనస్వాగతం పలకారు. ఓ అంధబాలుని సాహసాన్ని ప్రశం సించారు. అంతేకాక తన నియోజకవర్గంలో ఓ అంధబాలుడు ఇంతటి సాహసం చేయటం తనకు గర్వకారణమని అభినందించారు.చిన్నారి ప్రతిభను యువ విద్యాశాఖమంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్ళి ఆదుకొనుటకు ప్రయత్నిస్తానని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రకటించారు.

# అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: హోంమంత్రి అనిత



**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అనిత అన్నారు. మంగళవారం సచివాలయంలో హోం మంత్రి అనితను అగ్రిగోల్డ్ బాధితులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని విధాలా న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. నిరాశపడి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడొద్దని సూచించారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా న్యాయం చేస్తామని మంత్రి అనిత భరోసానిచ్చారు. అగ్రిగోల్డ్ బాధితులందరికి తాము రక్షణగా ఉంటామన్నారు.,ఈ అంశంపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్ళి తగిన పరిష్కారం చేస్తామన్నారు.



# అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం: సీఎం చంద్రబాబు

**అప్పులు రీషెడ్యూల్ అయితే వడ్డీ భారం తగ్గుతుంది**

**యేడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుంది**

**కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి యూసీలు ఇవ్వండి..**

**విజయవాడ డిసెంబర్ 10,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వం అధిక వడ్డీలతో చేసిన రుణాల వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల వల్ల రాష్ట్రానికున్న బ్రాండ్ దెబ్బ తినడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే రుణాలు, వడ్డీలను రీషెడ్యూల్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం ప్రకటించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ ఓడీల సమావేశంలో వివిధ శాఖల అధికారులు... ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ మేరకు సీఎం వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పాలకుల నిరక్ష్యంతో సగటున 12 శాతం మేర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చారు. కొన్ని రుణాలను రీషెడ్యూలింగ్ ద్వారా మొదటి ఏడాదిలోనే రూ.512 కోట్ల మేర ఆదా చేయగలిగాం. ఈ ఏడాది మార్చి నాటికి రూ.1000 కోట్ల మేర ఆదా అవుతుంది. ఇవి కొన్ని కార్పోరేషన్లు వివిధ బ్యాంకుల నుంచి అధిక వడ్డీలకు తెచ్చిన అప్పులను పరిశీలించి... బ్యాంకులతో సంప్రదింపులు జరిపితే... ఈ మేరకు ఆదా అయింది. హెచ్ఓడీలు జాగ్రత్తగా వ్యవహరిస్తే ప్రజా ధనం వృధా కాకుండా నిలువరించే అవకాశం ఉంది. మొత్తంగా అప్పులపై రూ.7 వేల కోట్ల మేర ఆదా అవుతుందని అంచనా. గత పాలనలో ఏపీ బ్రాండ్ పోవటం వల్ల అదనంగా వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి. ఇప్పుడు వాటన్నిటినీ రీషెడ్యూలు చేసి ప్రజాధానాన్ని కాపాడుతున్నాం. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం రావడంతోపాటు... వాళ్లకు సంతృప్తి కలిగించేలా ప్రభుత్వ శాఖలు పనిచేయాల్సిందే. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు. టెక్నాలజీ ఆడిటింగ్ తో పాటు ఆఫీసర్ల వ్యవహారశైలి మారితే ప్రజలు సంతృప్తి చెందుతారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవడమే కాదు... ఫలానా అధికారి, ఫలానా విభాగం బాగా పని చేస్తుందని ప్రజలే చెప్పే స్థాయిలో అధికారులు పని చేయాలి. అంతా కలిసి పని చేస్తే మూడు నెలల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చే అవకాశం ఉంది."అని సీఎం అన్నారు "ప్రజారోగ్యం విషయంలో అధికారులు అలెర్టుగా ఉండాలి. నీటి సరఫరా లోపాల వల్ల వ్యాధుల వచ్చే పరిస్థితి ఉండకూడదు. భవిష్యత్తులో ఇలాంటి వాటికి ఆయా శాఖలకు చెందిన అధికారులనే బాధ్యులుగా చేస్తాం. ప్రజలకు సేవలందించే విషయంలో సమాచారాన్ని క్రోడీకరించి... త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలి. ఈ విషయంలో అధికారుల్లో పోటీతత్వం పెరగాలి. దీని కోసమే మొత్తం సమాచారాన్ని క్రోడీకరించి డేటా లేక్ వ్యవస్థను తెచ్చాం. అవేర్ ద్వారా 42 అంశాల్లో ప్రజలకు సమాచారం అందించేలా కార్యాచరణ చేశాం. ప్రతీ విభాగం శాటిలైట్ డేటాను వినియోగించుకుని ప్రజలకు మేలు జరిగేలా ఆ సమాచారాన్ని వినియోగించాలి. ప్రస్తుతం 800కు పైగా సేవలు వాట్సప్ ద్వారా అందిస్తున్నాం. మిగతా 383కుపైగా సేవలు కూడా ఈ పరిధిలోకి వస్తే 1200 సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందించే అవకాశం ఉంటుంది. అధికారులు తప్పు చేసినా... ప్రజాప్రతినిధులు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. న్యాయ విభాగంలోనూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పెండెన్సీ కేసుల విషయంలో ప్రణాళికలు చేయండి. ఇ ఫైల్స్ డిస్పోజల్ కూడా వేగంగా జరిగేలా చూడండి. కోర్టు కేసులను త్వరగా క్లియర్ అయ్యేలా చూడాలి."అని సీఎం స్పష్టం చేశారు "డిసెంబర్ నెలాఖరులోగా ఖర్చు పెట్టాల్సిన కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను ఇప్పటికీ ఖర్చు పెట్టకుండా వివిధ శాఖలు జాప్యం చేస్తున్నాయి. ఇవి సుమారుగా రూ. 1171 కోట్లు ఉంటాయి. ఈ నిధులను డిసెంబరు 20 లోగా ఖర్చు చేయాలి. వాటికి యుటిలైజేషన్ సర్టిఫికెట్లనూ కేంద్రానికి పంపాలి. ఈ ఏడాది మరిన్ని ప్రాజెక్టుల ద్వారా అదనపు నిధులు వినియోగించుకుంటే రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుంది. కేంద్రం ఇచ్చిన నిధులు మురిగిపోకుండా తక్షణం సద్వినియోగం చేసుకోవాల్సిందే. మంత్రులు ఈ విషయంలో చురుగ్గా వ్యవహరించాలి. ఈ మేరకు వారి వారి కార్యదర్శుల్ని గైడ్ చేయాలి. ఫైనాన్స్ విభాగం, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్లు ఈ అంశంలో బాధ్యత తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలు చేసిన ఖర్చులపై కూడా విశ్లేషణ చేసి వారిని బాధ్యులను చేస్తాం. కేంద్ర ప్రాయోజిత పథకాలపై అన్ని ప్రభుత్వ శాఖలూ తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలి. 2026 మార్చి నాటికల్లా ప్రతీ విభాగం ఆడిట్ పరిధిలోకి రావాలి. ప్రభుత్వ శాఖలు చేసిన వ్యయాన్ని కాగ్ కు పూర్తిస్థాయిలో వివరించండి. అప్పుడే పారదర్శకంగా నివేదిక ఉంటుంది. తద్వారా క్రెడిబిలిటీ వస్తుంది. రోజుల తరబడి మంత్రుల వద్ద ఫైళ్లు ఉండేందుకు వీల్లేదు.

# రాష్ట్రవ్యాప్తంగా 11 చోట్ల డ్రగ్స్ కార్యాలయాలు

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ,డ్రగ్స్ నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 11 కొత్త డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నూతన కార్యాలయాలను మంగళగిరి ఏపీఐఐసీ ప్రాంగణం వేదికగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు. మొత్తం రూ.11 కోట్ల వ్యయంతో ఈ ఆధునిక భవనాలను నిర్మించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నాణ్యత లేని,కల్తీ మందుల విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈ కొత్త కార్యాలయాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే మాదకద్రవ్యాల నియంత్రణ కోసం'ఈగల్' వంటి ప్రత్యేక బలగాలు ఏర్పాటు కాగా,డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయాల విస్తరణ ద్వారా ఔషధ రంగంలో పర్యవేక్షణ మరింత పటిష్టమవుతుందని ఆయన పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ...ఇప్పటి వరకు అద్దె గదుల్లో డ్రగ్స్ కార్యాలయాలు ఉండేవి. ఆ ఇబ్బందులు తప్పాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4వేల డ్రగ్ శాంపిల్స్ సేకరిస్తున్నామని పేర్కొన్నారు. కొత్త ల్యాబుల ఏర్పాటుతో ఏటా 3వేల శాంపిల్స్ అదనంగా సేకరణ జరుగుతుందన్నారు. లక్ష్యానికి ఇంకా 9వేల శాంపిల్స్ పరీక్షలు చేయవచ్చని తెలియచేశారు. కల్తీ మందులు, కాలం చెల్లిన మందులు,నిరోధానికి ఔషధ ప్రయోగశాలలు ఉపయోగపడతా యన్నారు. కల్తీ,నాణ్యతలేని మందులు చలామణిలో ఉండరాదనేది ప్రభుత్వం లక్ష్యంగా పేర్కొన్నారు. సిబ్బంది కొరత ఉందని,రెగ్యులర్ పోస్టులను ఏపీఎస్‌ఎస్సీ ద్వారా కాకుండా వేగంగా భర్తీ చేయడానికి మెడికల్ సర్వీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నియామకాలు పూర్తి చేస్తామని ప్రకటించారు.కేంద్రప్రభుత్వం 20 వేల జన ఔషధ దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల పేదలకు మేలు జరుగుతుందన్నారు. కాలం చెల్లిన మందులు,నిషేధిత మందులు మార్కెట్ లోకి వస్తున్నాయన్నారు. వీటిపై నిఘా పెట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 152 మందుల దుకాణాలను ఇటీవల తనిఖీలు చేస్తే 148 దుకాణాలకు సరైన అనుమతులు లేవని వెల్లడించారు. భవిష్యత్తులో అలాంటి తప్పులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అధికారులు, ఉద్యోగులు అవినీతి,అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వం ప్రాథమిక భాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి మండలానికి ఒక జన ఔషధ కేంద్రాన్ని ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామని ప్రకటించారు.ఈ 11 నూతన కార్యాలయాలు అందుబాటులోకి రావడంతో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తన పరిధిని విస్తరించుకోవడానికి ఆస్కారం ఏర్పడింది. తనిఖీలను వేగవంతం చేయడం,ఔషధ లైసెన్సుల జారీ,రెన్యువల్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా,వికేంద్రీకృతం చేయడానికి అవకాశం లభించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో నాణ్యతా ప్రమాణాలు పాటించని ఫార్మసీలు, ఔషధ తయారీ యూనిట్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఈ కార్యాలయాలు స్థానిక స్థాయిలో కీలక కేంద్రాలుగా పని చేస్తాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కల్తీ ఔషధాల బెడదను నివారించడంలో లైసెన్స్ లేని మందుల అమ్మకాలను అరికట్టడంలో ఇవి క్రియాశీలక పాత్ర పోషిస్తాయి. ఈ కార్యాలయాల ద్వారా మందుల నాణ్యత పరీక్షల కోసం నమూనాలు సేకరించడం, వాటి విశ్లేషణలు వేగవంతం చేయడం వంటి పనులు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఏర్పడుతుంది.



# గోదావరి డెల్టా ముంపు సమస్యను పరిష్కరిస్తాం :మంత్రి నిమ్మల

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరి డెల్టా ముంపు సమస్యను పరిష్కరించడంతోపాటు ఇరిగేషన్ సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గోదావరి డెల్టాలో ముంపు నివారణకు అవసరమైన లైడార్ సర్వేకు రూ.13.4 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. అమరావతి సచివాలయంలో గోదావరి డెల్టా ఆధునీకరణ పనులపై అధికారులతో సమీక్షి ంచారు. డిసెంబర్ నెలకు గోదావరి జిల్లాల్లో ముంపు సమస్యపై లాకులు, గేట్లు మరమ్మతులకు సమగ్ర డిపిఆర్ తయారు చేయాలని ఏజెన్సీని ఆదేశించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో డెల్టా ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ఆధునీకరణ పనులు నిలిపేయడంతో సమస్య మరింత జఠిలమైందన్నారు. పూడికతీత చేయకపోవడంతో పొలాలన్నీ ముంపునకు గురై ధాన్యాగారంగా ఉండాల్సిన గోదావరి మొదటి పంట వేసుకోలేని పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. దీనిపై లైడార్ సర్వే నిర్వహించి సమగ్ర అభివృద్ధి చేస్తామని చెప్పారు. అలాగే ధవళేశ్వరం గేట్లు ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రూ.150 కోట్లు మంజూరు చేశారని అన్నారు.

# భారత రాజ్యాంగం అన్ని మతాలకూ ఒకేలా వర్తిస్తుంది : డిసిఎం పవన్

**విజయవాడ.డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగం అన్ని మతాలకూ ఒకేలా వర్తిస్తుందని, ధర్మం , రాజ్యాంగం ఒకే దిశలో మార్గదర్శకాలుగా పనిచేస్తాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇస్లాం, క్రైస్తవ మతాలకు ఒకలా, హిందూ మతానికి మరోలా నిబంధనలు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. మెజారిటీ పేరిట హిందువులు వివక్షకు గురవుతున్నారని అన్నారు. హిందువులు మెజారిటీ అనేది ఒక భ్రమ. కులం, మతం, భాష, ప్రాంతాల వారీగా వారు విడిపోయి ఉన్నారు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. సనాతన ధర్మ రక్షణ దేశంలోని ప్రతి హిందువుని బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. తమిళనాడులోని తిరుప్పరంకుండ్రం మురుగన్ ఆలయంలో దీపావళి దీపోత్సవ కార్యక్రమానికి మద్రాస్ హైకోర్టులో విజయం సాధించినా, పోలీసులు అనుమతి ఇవ్వకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. హిందువులు తమ విశ్వాసాలు, ఆచారాలు పాటించడానికి కోర్టులు వెళ్లాల్సి పడటం దుర్భరం అన్నారు. సనాతన ధర్మ రక్ష బోర్డు ఏర్పాటును ఆయన ప్రతిపాదించారు. భక్తులు తమ ఆలయాలు, మతపరమైన కార్యక్రమాలను స్వయంగా నిర్వహించుకునేలా ఈ బోర్డు ఏర్పడాలి. కోర్టు విజయాలతో సరిపోదు, ఆచారాలు కాపాడాలి అని తెలిపారు.

# అరవింద లో నాలుగో తరగతి చిన్నారుల బాలనంద సమీక్ష

మంగళగిరి,, డిసెంబర్ 10, ప్రభాతవార్త: నాలుగో తరగతి చిన్నారులు తమ కార్యక్రమాన్ని చాటింగ్‌తో ప్రారంభించారు. తల్లిదండ్రులను ఆహ్వానించి, బాలనందం యొక్క ప్రాముఖ్యత మరియు చిన్నారులు చేయబోయే కార్యక్రమాల గురించి వివరించారు.తర్వాత చిన్నారులు



ఈ సంవత్సరం సంగీత తరగతుల్లో నేర్చుకున్న పాటలను మధురంగా ఆలపించారు. వారు వెస్ట్ బెంగాల్ స్టేట్ థిమ్ తగ్గట్టుగా చక్కటి వెస్ట్ బెంగాల్ శాస్త్రీయ నృత్యాన్ని వినసొంపైన సంగీతంతో ఎంతో ఆకట్టుకునేలా ప్రదర్శించారు. బ్రిటిష్ వారి ఆలోచనలోని బెంగాల్ విభజనను ప్రజలు తమ ఐక్యతతో ఎలా రద్దు చేసుకోగలిగారో ఒక మంచి తెలుగు నాటకంతో వివరించారు.గొప్ప కవి రవీంద్రనాథ్ ఠాగూర్ జీవిత చరిత్రను ఇంగ్లీష్ నాటకం ద్వారా అందంగా ప్రదర్శించారు. అలాగే "డాగ్ బాజా ఘటోత్ బాజా" అనే బెంగాల్ నృత్యాన్ని వారి వేషధారణతో ఎంతో ఆకర్షణీయంగా చేశారు. ముఖ్యఅతిథి నన్నపనేని నాగేశ్వరరావు ను, అరవింద స్కూల్ ప్రిన్సిపల్ ఇంద్రాణి పరిచయం చేసి, విలువైన సందేశం చెప్పవలసిందిగా కోరారు. నాగేశ్వరరావు నేటి సమాజంలో విస్తరిస్తున్న మాదకద్రవ్యాల గురించి వివరించి, తల్లిదండ్రులు పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వారి ఆసక్తులు, కళలను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. స్వతంత్ర సమరయోధుడు బెంగాల్ టైగర్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్రను కూడా అద్భుతంగా ప్రదర్శించారు. చివరిగా "వెస్ట్ బెంగాల్ రంగీలా రంగీలా" నృత్యంతో తమ కార్యక్రమాన్ని ముగించారు.

## మానవ హక్కుల పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత : చదలవాడ సాయిచంద్

తాడేపల్లి,డిసెంబర్ 10,ప్రభాతవార్త : మానవ హక్కుల పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత అని నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ జాయింట్ సెక్రటరీ చదలవాడ సాయిచంద్ అన్నారు.బుధవారం అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవాని ్న పురస్కరించుకొని సాయిచంద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హకు ్కలు ప్రతి వ్యక్తికి జన్మసిద్ధమైనవి మాత్రమే కాకుండా,ప్రజాస్వామ్య సమాజానికి పునాది వంటివని పేర్కొన్నారు.హక్కులు కేవలం పుస్తకాల్లో మాత్రమే కాకుండా,ప్రజల జీవిన విధానంలో ప్రతిబింబించాలని అన్నారు.హకు ్కలు తెలిసినప్పుడు బాధ్యతలు నెరవేరతాయని,బాధ్యతలు నెరవేరినప్పుడు సమాజం ఆరోగ్యంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

## పార్టీకి తెలియకుండా ప్రకటనలు ఇవ్వకండి : జనసేన

**విజయవాడ,డిసెంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ నాయకులకు జనసేన పార్టీ కీలక అలర్ట్ జారీ చేసింది. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి సంచలన ప్రకటన విడుదల చేసింది. జనసేన పార్టీ నాయకులకు విజ్ఞప్తి అంటూ పలు సూచనలు పాటించాలని తెలిపింది. వివిధ రాజకీయ,సామాజిక అంశాలపై పార్టీ నాయకుడు హోదాలో స్పందించే సమయంలో ఖచ్చితంగా కింది సూచనలు పాటించాలని పిలుపునిచ్చింది.. మెడలో తప్పనిసరిగా పార్టీ కండువా ఉండాలి.కార్యాలయం లేదా ఇంటి నుంచి వీడియో రికార్డు చేసేటప్పుడు వెనుక భాగంలో పార్టీ లోగో,పార్టీ ఎన్నికల గుర్తు,అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఫొటోతో కూడిన ఫ్లెక్సీ ఉండాలి,..మాట్లాడే భాష అదుపులో ఉండాలి. ఎటువంటి అసభ్య పదజాలం,బాడీ షేమింగ్ లేకుండా సద్విమర్శ చేస్తూ,పార్టీ గౌరవానికి భంగం కల్గకుండా మాట్లాడాలి.ఈ సూచనలు పాటించని ఎడల మీ వ్యాఖ్యలకు పార్టీ భాధ్యత తీసుకోదు అనే విషయాన్ని గమనించగలరు.

## జాతీయ సదస్సులో నిర్మలా ఫార్మసీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

తాడేపల్లి,డిసెంబర్ 10,ప్రభాతవార్త : విజయవాడలోని కెవిఎస్ఆర్ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో డిసెంబర్ 3,4తేదీల్లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెకా ్నలజీ స్పాన్సర్షిప్ తో బయో ఫార్మాస్యూటికల్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ అండ్ నానో క్యారియర్ డిజైన్ ఫర్ ఎంజైమ్ బేసిడ్ సైటోటాక్సిక్ థెరాప్యూటిక్ ఇన్ క్యాన్సర్ ట్రీట్‌మెంట అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సుల్లో మంగళగిరి



ఆత్మకూరులోని నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. సదస్సులో వివిధ కళాశాలల నుంచి వచ్చిన పోటీల్లో పాల్గొని తమ తమ పరిశోధనా అంశాలను సమర్థవంతంగా ప్రదర్శించి బ హు మ తు లు పొందారు.నిర్మల ఫార్మసీ కళాశాల బి-ఫార్మసీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అక్ష సాత్విక్ డాక్టర్ కె.సౌజన్య మార్గదర్శకత్వంలో డాకింగ్ అధ్యయనాలు అనే అంశంపై చేసిన ప్రజంటేషన్‌కు మొదటి బహుమతి లభించింది.అలాగే ఫార్మాడి తృతీయ సంవత్సరం చదువులున్న విద్యార్థినులు హర్షిత మరియు అక్ష్మి,వి.పద్మజ మార్గనిర్శేశంలో టీకా కోసం మైక్రోబైమ్ థెరఫీ అంశంపై చేసిన ప్రదర్శన మూడవ బహుమతి అందుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులుసాధించిన విజయంపై నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కరసా ్రండెంట్ రెవ.సిస్టర్ జి.నిర్మలజ్యోతి,ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాములరెడ్డి,అధ్యాపక వర్గం హర్షం వ్యక్తంచేశారు.విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు కళాశాల అందిస్తున్న నిరంతర ప్రోత్సాహం,మార్గదర్శక ఉపాధ్యయుల కృషి ఈ విజయాలకు కారణమని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి.


భారత ప్రభుత్వము, ఆర్థిక మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**

31-31-21, గ్రౌండ్ & 1వ అంతస్తు, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020. ఫోన్: 0891-2957044, ఇ-మెయిల్: ro1.drt_vskp@outlook.com

**RP No. 29/2020 in O.A No. 547/2019**

టిట్కేస్:

కెనరా బ్యాంక్, వేణుగోపాల్‌నగర్ బ్రాంచ్, గుంటూరు జిల్లా. ...సిహెచ్ఆర్/వాది

మరియు

M/s శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఎంటర్‌ప్రైజెస్ మరియు ఇతరులు ...సిడిఆర్‌లు/ప్రతివాదులు

**విషయం: వేలం అమ్మకం వాయిదా ప్రకటన**

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా పైన తెలిపిన రికవరీ ప్రొసీడింగ్స్‌లో భాగంగా 22.10.2025 తేదీతో జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు ప్రకారం https://www.bankeauctions.com వెబ్‌సైట్‌లో 12.12.2025వ తేదీన జరుపవలసిన షెడ్యూలు ఆస్తుల ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం సర్టిఫికేట్ హోల్డర్ బ్యాంక్ యొక్క అభ్యర్థన మేరకు తేది 05.01.2026 నకు వాయిదా వేయడమైనది. వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల బిడ్డర్లు వారి వివరములను సర్వీస్ ప్రొవైడర్ https://www.bankeauctions.com లో రిజిస్టర్ చేసుకొనవలెను మరియు వారి బిడ్ ఫారంలను తేది 22.10.2025 నాటి ఇ-వేలం అమ్మకం నోటీసులో తెలిపిన అకౌంట్ నెం./బ్రాంచ్‌కు ఆర్‌టిజిఎస్ ద్వారా ధరావత్తు సొమ్ముతో కలిపి తేది 02.01.2026 (సా॥ 4.00 గం॥) లేదా ఆలోగా సమర్పించవలెను మరియు బిడ్స్ హార్డ్‌కాపీలను దిగువ సంతకందారునికి తేది 03.01.2026 సా॥ 4.00 గం.ల లోగా సమర్పించవలెను. తేది 22.10.2025తో జారీచేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసులోని ఇతర నియమనిబంధనలలో ఏ మార్పు లేదు.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది. 10.12.2025 న జారీచేయడమైనది)

(అవసరాల అనీల్), రికవరీ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం



**pnb Housing Finance Limited** Ghar Ki Baat

అనుబంధం-IV-A - స్థిరాస్తిలు (లు) యొక్క ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ద్వారా చదువబడు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ- 110001, ఫోన్స్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com

విజయవాడ శాఖ : #39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జువెల్లర్స్ పైన, MG రోడ్, విజయవాడ-520010.

[illegible]

| రుణం నెం./రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/హామీదారులు/ చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం & తేది (B) | స్వాధీనత స్వభావం(C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వ్ ధర (RP) (E) | ఇయంఎడి (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేది (G) | బిడ్ ఇంక్రిమెంట్ రేటు (H) | తనిఖీ తేది మరియు సమయం (I) | వేలం తేది మరియు సమయం (J) | తెలిసిన భారములు (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VJWD/0319/660349, B.O.: విజయవాడ, కాట్రగడ్డ సుధాకర్/T లోకేశ్వరి & 9669 ప్రొడక్షన్ హౌస్ | రూ. 3872426.79 09.01.2025 నాటికి | భౌతిక స్వాధీనత | ఫ్లాట్ నెం. 505, 4వ అంతస్తు, వసంత రెసిడెన్సీ, ఇం.నం.136/ఎ, మంగళగిరి మునిసిపాలిటీ, గుంటూరు, మంగళగిరి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522503. | రూ. 2736000 | రూ. 273600 | 29-12-2025 | రూ. 10000 | 17.12.2025, ఉ.11 గం.నుండి సా.5గం.వ | 30.12.2025, మ.02 గం.నుండి మ.3గం.వ | తెలియదు |

[illegible]

ప్రదేశము : విజయవాడ, తేది : 11.12.2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

వార్త

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కానీ మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కాధరింగ్

# కొత్త దార్శనిక మార్గం

చిన్న అడుగులే భారీ లక్ష్యాల సాధనకు తోడ్పాటునందిస్తాయని ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత అభిజీత్ బెనర్జీ చెప్పిన భాష్యాలు నూటికి నూరు పాళ్లూ నిజం. గమ్యం లేకుండా గమనం ఉండదు. అందుకే తెలంగాణ ప్రభుత్వం 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించింది. ఎందరో పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తలు వచ్చి దీవించి వెళ్లారు. భాగస్వాములవ్వాలని ఆశించారు. నోబెల్ గ్రహీతలు సైతం వారికున్న విశేషానుభవం, విశ్లేషణా సామర్థ్యంతో తెలంగాణ సదస్సు ముందుంచిన భవిష్యత్ ప్రణాళికలను, ఆర్థిక ప్రగతి పనరతాలను క్రోడీకరించారు. తెలంగాణ వెలిగిపోవడం ఖాయమనే నమ్మకాన్ని వెలిబుచ్చి వెళ్లారు. ఇకపై తెలంగాణ ప్రభుత్వం వేసే ప్రతి అడుగూ, చేసే ఆలోచనల 'రేపటి తెలంగాణ' కోసమేనని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేయడాన్ని బట్టి తెలంగాణ నేటి గమనం- రేపటి గమ్యస్థానంపై స్పష్టమైన అవగాహనలోనే ప్రణాళికలు ఏర్పాటు చేసినట్లు ద్యోతకమవుతోంది. బుడిబుడి అడుగులు లేకుండానే అమాంతం అభివృద్ధిని 'ప్యూచర్ సిటీ' వైపు నుంచే కేంద్రీకృతం చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనను ఎంతో మంది ప్రశంసించారు. తెలంగాణ అభివృద్ధిని, పారిశ్రామిక ప్రగతిని కాంక్షిస్తూ బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ శుభాకాంక్షలు అందచేసారు. సమ్మిట్‌లో ఆర్థిక, సమ్మిళిత, సుస్థిరవృద్ధి దిశగా ముందడుగు వేసి, భావితరాల కోసం తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఆ తర్వాత సమ్మిట్‌కు హాజరైన ఆహూతులు, పారిశ్రామిక వేత్తలు, సెలబ్రిటీలు దార్శనిక పత్రంలోని అంశాలపై చర్చించారు. 'తెలంగాణ మీన్స్ బిజినెస్' నినాదంతో విడుదల చేసిన పత్రంలో వాంఛించినట్లే తెలంగాణలో 5.75 లక్షల కోట్లు భారీ పెట్టుబడులు పెట్టేందుకు ఎందరో పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. ఆశించిన మేరకు పరిశ్రమల స్థాపన జరిగితే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇదొక తెలంగాణ ప్రాంత ఆశయాల వేదికగా పలువురు పేర్కొన్నారు. పదేళ్లలో ఒక ట్రిలియన్, 22 ఏళ్ల తర్వాత స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లయిన నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ప్రముఖుల ప్రసంగాలు హైదరాబాద్‌ను శీఘ్రగతిన మరోస్థాయికి తీసుకెళ్లే విధంగా ఉన్నాయి. ఢిల్లీలో కాలుష్యం, బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలతో అక్కడి పరిశ్రమలు తరలిపోతున్నాయన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చిన మాజీ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ ప్రొ.అరవింద్ సుబ్రహ్మణ్యం వాటన్నిటికీ హైదరాబాద్‌లో మంచి అవకాశాలున్నాయని తెలిపారు. ఆకాంక్షలు ఏ స్థాయిలో ఉన్నా ఆచరణలో సమర్థవంతంగా కదిలితే లక్ష్య సాధన తేలికేనని పలువురు అభిప్రాయపడ్డారు. సదస్సు తొలిరోజు 2 లక్షల 43 వేల కోట్ల మేరకు, రెండో రోజున మరింత ఆశాజనకంగా 3 లక్షల 32వేలకోట్ల పెట్టుబడులు సాధించడంలో ప్రభుత్వ ప్రణాళిక విజయవంతమైనట్లే. పెట్టుకున్న లక్ష్యాలు ఆచరణలో కష్టతరమైనప్పటికీ అసాధ్యమేమీ కాదంటూనే తెలంగాణ అన్‌స్టాపబులే కాదు అన్‌బీటబుల్ కూడా అని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తెలంగాణ అభివృద్ధిని కాంక్షించారు. రాష్ట్రంలో రూ.70వేల కోట్లతో 150 ఎకరాల్లో 1గిగావాట్ సామర్థ్యంతో డేటా పార్క్‌ను ఏర్పాటు చేయడానికి ఇన్‌ఫ్రాకీ పార్క్‌తో ఒప్పందం కుదిరింది. జెసికె ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ రూ.9వేల కోట్ల పెట్టుబడులకు, పర్యాటన రంగంలో రూ. 7,045 కోట్లు పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. ఎసిపి గ్రూపు మొత్తం రూ. 6750తో 1 గిగావాట్ డేటా సెంటర్‌కు పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేయగా, బయోలాజికల్-ఇ సంస్థ పరిశోధన అభివృద్ధి తయారీ విభాగాల్లో రూ. 3,500 కోట్ల పెట్టుబడులు పెట్టాలని ప్రణాళిక వేసుకుంది. రూ.1100 కోట్లతో ప్రపంచంలోనే తొలి ప్లగ్‌ఇన్ హైబ్రిడ్ మోటార్ బైక్ కేంద్రేర్పాటు చేయనుంది. ఏమయితేనే హైదరాబాద్‌తో ప్యూచర్ సిటీ వినూత్నంగా రూపుదిద్దుకోనుంది. ఈ ప్రతిపాదనలన్నీ దిగ్గజ పారిశ్రామికవేత్తల నుంచే రావడం ఒక శుభసూచికం. అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు దక్కాలనే ఆశయంతో రూపొందించిన దార్శనిక పత్రంలో ప్రజల ఆకాంక్షలన్నీ పొందుపరిచారు. తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఐఎస్‌బి, నీతి ఆయోగ్ సహకారంతో మేధావులచే రూపొందించడంతో విశిష్టత పొందింది. మౌలిక సదుపాయాల కల్పన, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి వైవిధ్యమైన అంశాలను క్రోడీకరించారు. పైగా చైనాలోని గ్వాంగ్ డాంగ్ ప్రావిన్స్ అభివృద్ధిలో చోటుచేసుకున్న అంశాలను కూడా చర్చించారు. అదే మోడల్‌లో ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఇప్పటికే హైదరాబాద్ నగరం ఐటి, బయోసైన్సెస్,వంటి రంగాల్లో అప్రతిహాత అభివృద్ధి సాధించింది. ఈ తరుణంలో వాటి అనుబంధరంగాలకు కూడా ప్రోత్సహించాల్సినఅవశ్యకత ఉందని గుర్తించింది. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థ రూపకల్పన దిశగా'వికసిత్ భారత్' లక్ష్య సాధనతో ప్రధాని నరేంద్రమోడీ ముందుకు వెళ్తుండగా అందులో పదోవంతు హైదరాబాద్ అభివృద్ధికి దోహదపడే దార్శనిక పత్రాన్ని ప్రతిపాదించడం తెలంగాణ పాలకుల విజన్‌ను తెలియచేస్తోంది. తెలంగాణ ఆత్మవిశ్వాసాన్ని ఈ సమ్మిట్ ప్రతిబింబింప చేసింది.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తనభావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.




నెహ్రూ

# ప్రపంచాన్ని వెనక్కి నడిపిస్తున్న ట్రంప్

సాంకేతికంగా అధునాతన జ్ఞానాన్ని కూడా అందించాలి. కాని డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన తర్వాత 'భూతాపం' దుష్పరిణామాలపై అగ్రరాజ్య దేశాధ్యక్షునికి విశ్వాసం లేకపోవడం ప్రపంచాన్ని వెనక్కి నడిపిస్తోంది. ఇప్పటికే పారిశ్రామిక విప్లవ శతాబ్దాల ముందు రోజులకంటే సగటున 0.8డిగ్రీల సెంటీగ్రేడ్ దాటిన గ్లోబల్ వార్మింగ్ కారణంగా ప్రపంచం వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు, కరవు కాటకాలు,అగ్ని విపత్తులతో మానవాళి మృత్యు విధ్వంసం చవిచూస్తోంది. 2030 నాటికి పూర్వ అమెరికా అధ్యక్షుడు ఒబామా కాలం నాటి లక్ష్యం ప్రకారం కర్బన కాలుష్య వాయువులను విద్యుత్ ఉత్పాదన రంగంలో 2005లోని తీవ్రతకు ఎగువగా 32శాతం క్షీణింపచేయాలి. ప్రస్తుత ట్రంప్ అధ్యక్షతన, అమెరికా విశ్వవిలయానికి ఉగ్రూతలూగే సన్నాహాలు ప్రకటిస్తోంది. 'డ్రిల్ బేబీ డ్రిల్' ట్రంప్ కట్టుకథలు ప్రపంచాన్ని ఎటు నడిపిస్తాయి?

జయసూర్య

మానవాళి మనుగడకే పెను విపత్కర వైపరీత్యాలతో యావత్ప్రపంచాన్ని మృత్యుపాశావరణంగా విలయం వైపు నడిపిస్తున్న భూతాపాన్ని నియంత్రించే తక్షణ చర్యగా కర్బన ఉద్గారాలను క్షీణింప చేయాలని, ఐక్యరాజ్య సమితి హెచ్చరిస్తోంది. బొగ్గు, చమురు వంటి భూగర్భ నిక్షేపాలను, ఇంధనాలుగా మండించటం వలన కార్బన్ డై ఆక్సైడ్ తదితర ఉద్గారాల వలన భూతాపం పెరిగి, ప్రపంచ మానవాళి విధ్వంసం, మృత్యు సంక్షోభాన్ని ఎదు ర్కొంటోంది. 2016 ప్యారిస్ ఒప్పందం, వాతావరణ ఉష్ణోగ్రతలు పారిశ్రామిక విప్లవం ముందు ఉన్న స్థాయి కన్నా, రెండు డిగ్రీల సెంటీగ్రేడ్‌కు మించకుండా నియంత్రించాలని, రెండు దశాబ్దాల క్రితం నుంచి పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరికకు అను కూలంగా తీర్మానించింది. కాని ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'అమెరికా ఫస్ట్' అంటూ కొత్త నినాదం తలకెక్కించుకుని 195 దేశాలు ఆమోదించిన ప్యారిస్ ఒప్పందానికి తూట్లు పొడిచాడు. పారిశ్రామిక యుగం ఆవిర్భావం తర్వాత, అగ్ర సంపన్న రాజ్యాలైన అమెరికా, చైనాలు అగ్రస్థాయిలో కర్బన కాలుష్యం సృష్టి స్తూ, పర్యావరణ విధ్వంస కారకులుగా ప్రపంచాన్ని మృత్యు సంక్షోభం వైపు నెట్టేసాయి. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయిన మరు క్షణంలో అమెరికా ప్యారిస్ ఒప్పందం నుంచి వైదొలగింది. కర్బన్ ఉద్గారాల తగ్గింపు చర్యలు తీవ్ర విఘాతం ఎదుర్కొంటున్నాయి. ట్రంప్ ప్రభుత్వం బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాల వినియోగంపై దృష్టి సారించింది. నిస్సిగ్గుగా అగ్గి రాజేసి, భూమిని తాపాన్ని మరింత పెంచి, అగ్నిగుండం చేయాలని అధ్యక్షుడు ట్రంప్ కార్యాచరణ ప్రారంభించాడు. భూతాపం పెరగడం ఉత్తుత్తి భ్రమగా కొట్టిపారేసాడు. గ్లోబల్ వార్మింగ్ ఒక తమాషా అన్నాడు. 'మనకున్నది ఒక్కటే భూమి' అన్న స్పృహ లేకుండా వ్యవహరిస్తున్నాడు. బొగ్గు వంటి శిలాజ ఇంధనాలు మరింతగా కొల్లగొట్టడానికి 'డ్రిల్ బేబీ డ్రిల్' డ్రిలింగ్ గాంఢ్రింపు మొదలెట్టాడు. ప్యారిస్ ఒప్పం దం అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోందని, దాన్ని చించిపారేయాలన్నాడు. చైనా ఎటువంటి శిక్ష లేకుండా తప్పించుకొంటుంటే అమెరికా తన పరిశ్రమలను ధ్వంసం చేసుకోలేదని ఆక్రోశం, ఆగ్రహం వెళ్లగక్కాడు. ప్రపంచంలో అతిపెద్ద ముడి చమురు దేశంగా అమెరికా 2023లో రికార్డు సాధించింది. 2022లోనే లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ అతిపెద్ద ఎగుమతి సాధించిన, అగ్రరాజ్యంగా గుర్తింపు పొందింది. 2025లో మళ్లీ దేశాధ్యక్షుడైన ట్రంప్ 'డ్రిల్ల్ బేబీ డ్రిల్ల్' నినాద లక్ష్యం ముడిచమురు,గ్యాస్, బొగ్గు మరింతగా త్రవ్వి వెలికితీసే, భూతాపాన్ని పెంచే మానవాళి విలయానికి ప్రోత్సాహం అందిస్తోంది. వాతావరణ సమతుల్యానికి విఘాతం కలిగిస్తున్న కర్బన ఉద్గారాలను నియంత్రించడానికి ఇప్పటికే అభివృద్ధి పథంలో ఉన్న, సంపన్న దేశాలు, వర్ధమాన దేశాలకు యేటా 10వేల కోట్ల



డాలర్ల హరిత నిధి ఏర్పాటు అంశం, పారిశ్రామిక అగ్రదేశాలు కచ్చితమైన భరోసా ఇవ్వకుండా, దశాబ్దంపైగా ముఖం చాటేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి 2050 నాటికి అభివృద్ధి చెందిన ప్రపంచం ఫండింగ్, టెక్నాలజీ, తదితర అంశాలకు యేటా వాతారణ దుష్పరిణామాల నివారణకు 500 బిలియన్ డాలర్లు వినియోగించవలసి ఉంటుందని 2015లో స్పష్టం చేసింది. 2025 నాటికి, పర్యావరణ విధ్వంసానికి తెగబడి బొగ్గు పులుసువాయు ఉద్గారాల అగ్గిరాజేస్తున్న ట్రంప్‌బొగ్గు వంటి శిలాజ ఇంధనాల వినియోగానికి నిస్సిగ్గుగా మళ్లీ తెరలేపాడు. పూర్వాధ్యక్షుడు ఒబామా 2014లో 26-28 శాతంకాలుష్య వాయువుల నియంత్రణకు ఉద్దేశించిన కార్యా చరణ ప్రణాళికకు ట్రంప్ రావడంతోనే మంగళం పాడాడు. భూమి సురక్షితంగా మనుగడ సాగించాలంటే, ప్రమాదకర వాయు ఉద్గారాలను కట్టడి చేయాలని ఐరాస ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రపంచ దేశాల సదస్సులు, శాస్త్రజ్ఞు లు ఎంత మొత్తుకొంటున్నా, ట్రంప్ పారిస్ ఒప్పందాన్ని తోసిపుచ్చడమే కాక, 2040 నాటికి అమెరికా మూడు లక్షల కోట్ల డాలర్ల దేశీయోత్పత్తిని, 65 లక్షల పారిశ్రామిక ఉద్యోగాలను, ప్రతీ కుటుంబం కనీసంగా 7000 డాలర్ల ఆదాయాన్ని కోల్పోవలసి వస్తుందని గత 8 సంవత్సరాలుగా బొగ్గు, ఇతర శిలాజ ఇంధనాలకు రాచబాటపరిచే అడ్డగోలు, వాదన కొనసాగిస్తున్నాడు. పర్యావరణ పరిరక్షణ కోసం అన్ని త్యాగాలు అమెరికానే చేయాలా అంటూ చిందులు తొక్కుతున్నాడు. 2025 నాటికి 27 లక్షల ఉద్యోగాలకు ఎసరుపెట్టే పారిస్ పర్యావరణ ఒప్పందం అమెరికా ప్రయోజనాలను దోచిపెడ్తోందని అసత్య ప్రచారంతో'అమెరికా ఫస్ట్' సంకుచిత నినాదం లేవదీసి మళ్లీ అధ్యక్షుడు కాగలిగాడు. పర్యావరణాన్ని రాజకీయ చదరంగంలో పావుగా మార్చేసిన ట్రంప్ పోకడ, అమెరికాను పెడసరపు అగ్రరాజ్యాంగా శిలాజ ఇంధనాల విచ్చలవిడి వినియోగానికి పాల్పడుతోంది. ఈ సంవత్సరం నవంబరు నెలాఖరులో బ్రెజిల్, బెలెమ్‌లో ముగిసిన కాన్ఫరెన్స్ ఆఫ్‌పార్టీస్, 30వ అంతర్జాతీయ సదస్సు ప్రపంచ దేశాలకు, శిలాజ ఇంధనాలపై ఆధారపడటం న్యాయ, ప్రణాళికా బద్ధంగా నిలుపుదల చేయాలని అడవుల నిర్మూలన అరికట్టాలని పిలుపు మళ్లీ ఇచ్చింది. పారిస్ ఒప్పందంలో ఆర్టికల్ 9 ప్రకారం ఇప్పటికే అభివృద్ధి సాధించిన సంపన్న దేశాలు, అభివృద్ధి చెందుతూ బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాలపై ఆధారపడిన దేశాలకు, నిధులు అందించి ఆ వినియోగం క్షీణింప చేయాలి. సాంకేతికంగా అధునాతన జ్ఞానాన్ని కూడా అందించాలి. కాని డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన తర్వాత 'భూతాపం' దుష్పరిణామాలపై అగ్రరాజ్య దేశాధ్యక్షునికి విశ్వాసంలేకపోవడం ప్రపంచాన్నివెనక్కి నడిపిస్తోంది.ఇప్పటికే పారిశ్రామిక విప్లవ శతాబ్దాల ముందు రోజులకంటే సగటున 0.8డిగ్రీల సెంటీగ్రేడ్ దాటిన గ్లోబల్ వార్మింగ్ కారణంగా ప్రపంచం వరదలు,తుఫాన్‌లు, భూకంపాలు, కరవు కాటకాలు,అగ్ని విపత్తులతో మానవాళి మృత్యు విధ్వంసం చవి చూస్తోంది. 2030 నాటికి పూర్వ అమెరికా అధ్యక్షుడు ఒబామా కాలం నాటి లక్ష్యం ప్రకారం కర్బన కాలుష్య వాయువులను విద్యుత్ ఉత్పాదన రంగంలో 2005లోని తీవ్రతకు ఎగువగా 32 శాతం క్షీణింపచేయాలి. ప్రస్తుత ట్రంప్ అధ్యక్షతన,అమెరికా విశ్వవిలయానికి ఉగ్రూతలూగే సన్నాహాలు ప్రకటిస్తోంది. 'డ్రిల్ బేబీ డ్రిల్' ట్రంప్ కట్టుకథలు ప్రపంచాన్ని ఎటు నడిపిస్తాయి?. ●

# పంచాయతీ ఎన్నికలలో ఆశ్చర్యకర వింతలు!

డా.పోలం సైదులు

పల్లెలలో డిసెంబర్ 11,14,17 న జరుగు పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రచార హడావిడి జోరందుకున్నది. మొదటి విడుత ప్రాంతాలలో గుర్తులు కేటాయించడంతో ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. ఈ ఎన్నికలను గమనిస్తే ఎన్నో ఆశ్చర్యకర వింతలు చోటుచేసుకున్నాయి. మొదటగా ఏకగ్రీవం అనేది అభివృద్ధికి సూచిక. అంటే గ్రామంలోని ప్రజలందరూ పార్టీలకతీతంగా అభివృద్ధిని కాంక్షించే నిస్వార్థపరుడిని ఎన్నుకోవడం ద్వారా డబ్బు వృధాగా ఖర్చుగాకపోగా ప్రభుత్వం సైతం గ్రామాభివృద్ధికై అదనంగా కొంతడబ్బు కేటాయించడం జరుగుతుంది. కానీ ఈ దఫా ఎన్నికలలో బహిరంగంగా చాలా గ్రామాలలో ఏకగ్రీవం పేరుతో కోట్లకు పడగెత్తి వేలంపాట పాడి గుడులకు లేదా వివిధ కార్యాలనిమిత్తం కేటాయించాలని సర్పంచ్‌గా ఎన్నికగావడం ఈ ప్రజాస్వామిక విధానంలో దేనికి నాందియే అర్థంగానీ పరిస్థితి. కోట్లకు కోట్లు ఖర్చుపెట్టి ఇలా ఎన్నికై ఉచితంగా సేవచేయడానికి వారేమన్నా మహాత్ములా? ఒకవేళ నిజంగానే సేవాదృక్పథం కలిగి ఉంటే గ్రామాలలో అభివృద్ధి పనులు చేయడానికి సర్పంచ్ కానవసరంలేదు. ముందుగానే ఒక పౌరుడిగా గ్రామానికి సేవలందించి ప్రజల మన్ననలు పొందితే వారే సర్పంచ్‌గా ఆశీర్వదిస్తారు. కానీ బహిరంగంగా ఇలా వేలంపాట పాడి ఎన్నుకోవడాన్ని ప్రభుత్వం తేలికగా తీసుకోవడం కూడా సరైనదికాదు. రిజర్వేషన్ పుణ్యమా ఎవరెవరికో అనుకోకుండా అవకాశాలు రావడం, ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ కారణంగా నాయకులు వారి భార్యలను ఎన్నికల బరిలో నిలబెట్టడం, ఎప్పుడు బయటికి రాని వారుకూడా భర్త చాటుభార్యల ప్రచారంలో పాల్గొని కేవలం సంతకాలకే పరిమితం కావడం గమనించవచ్చు. పంచాయతీ ఎన్నికలలో రాజకీయపార్టీల గుర్తులు లేకపోయినా ఆయా పార్టీలు బలపరిచిన అభ్యర్థులే ఎన్నికల బరిలో నిల్చోవడం జరుగుతుంది. కానీ ఇక్కడ సర్పంచ్ వార్డు సభ్యులుగా పోటీచేసే అభ్యర్థులు అప్పటికప్పుడు అక్కడి సమీకరణాల దృష్ట్యా ఒకే కుటుంబంలోని వ్యక్తులను అన్నదమ్ములను, అన్నచెల్లలను, అక్కచెల్లలను, తల్లికొడుకులను, తల్లికూతురులను, అత్తకోడళ్లను ఇరుపార్టీలు అభ్యర్థులుగా ఎంచుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.




సంతోషకరమైన విషయమేమిటంటే గతంతో పోలిస్తేఈసారీ ఎన్నికలలో ఉన్నత చదువులు చదివిన యువత, విద్య, వైద్య, సాంకేతికరంగాలలో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న మేధావివర్గం లక్షల జీతాలను వదులుకొని, తమ గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ ఎన్నికల బరిలో నిల్చోవడం శుభపరిణామంగా చెప్పవచ్చు.ఇంకా కొన్నిచోట్ల గొడవలు,హత్యలు, ఆత్మహత్యలు జరగడాన్ని వివిధ మాధ్యమాల ద్వారా చూడవచ్చు. కానీ ఈ పద్ధతి మారాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎన్నికలలో రాజకీయా పార్టీల మేనిఫెస్టో సామాజిక మాధ్యమాల పాత్ర గతంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కువగా కనిపించేది. కానీ ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలలో వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, యూట్యూబ్‌లలో హామీలతో కూడిన మేనిఫెస్టో, ప్రచార కార్యక్రమాలు పలువురిని ఒకింత ఆశ్చర్యాలకు గురిచేస్తున్నాయని చెప్పవచ్చు. సాధారణంగా సామాజిక మాధ్యమాలలో వైరలవుతున్న అభ్యర్థుల మేనిఫెస్టోలలో కొన్నింటిని చూస్తే కూతురు పుడితే పదివేలు ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు ఐదువేలు ఇస్తామంటూ కొందరు, అమ్మాయిల పెళ్ళిలకు పట్టువస్త్రాలు, తాళిబొట్టు,పదివేల నూటపదహారు రూపాయల నగదు సహాయం చేస్తామంటూ ఇంకొందరు, ఐదు సంవత్సరాలు ఉచితంగా కటింగ్, వైఫై సేవలు కల్పిస్తామని మరికొందరు ఇలా ఎన్నోరకాల హామీలను బాండ్ పేపర్లలో ద్వారా గ్రామ ప్రజలకివ్వడం కవిత్వాలు వ్రాసే కవులుగా మారడం, ఓటరు విలువను తెలియజేసే సందేశాలను పెట్టడం, తమ అభ్యర్థుల ఫోటోలకు పాటలనుపెట్టి తమ నైపుణ్యంతో పెట్టేవీడియోలు వివిధ సామాజిక మాధ్యమాలలో దర్శనమివ్వడం ఒక్కెత్తయితే వివిధ నగరాలకు, పట్టణాలకు వలస వెళ్లిన కుటుంబాలకు రవాణా ఛార్జీలతో పాటు ఓటుకు వెయ్యికిపైగా పలకడం గమనార్హం. ఇదిలా ఉంటే గ్రామాలలో ఓటర్లను ఆకర్షించడానికి పలురకాల ప్రణాళికలు రచిస్తూ అమలు పరచడం. ఎన్నికల వరకు యువత సాయంత్రం అయిందంటే చాలు మద్యంమత్తులో గెలుపోటముల గురించి చర్చలు పెట్టడం గమనించవచ్చు. ఇలా ఎన్నో వింతలు, విశేషాలు తారసపడిన ఈ అతి తక్కువ సమయంలో ఓటుహక్కు అనే బ్రహ్మాస్త్రం ఉపయోగించి నాయకులిచ్చే తాయిలాలను ఆశించకుండా గ్రామాభివృద్ధికి పాటుపడుతూ నిస్వార్థసేవ అందించేవారిని ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇక గ్రామంలో ఎన్నికలవరకు మద్యం ఏరులై పారనుంది. ఎన్నో ప్రోత్సాహక బహుమతులు (చీరలు,మిక్సీలు,కుక్కర్లు,ఫోన్లు, డబ్బు లు) ఆశజూపి, ఓటును లాకెళ్లాలని చూస్తుంటారు. ఒక్క సారి వీటిని ఆశిస్తే మరో ఐదేళ్లు ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోయి, అభివృద్ధిని నోచుకోలేని పరిస్థితి నెలకొంటది కావున తస్మాత్ జాగ్రత్త. ●



## ప్రజావాక్కు

### ప్రకృతి విపత్తులు

**భూవాతావరణంలో** వస్తున్నవేగవంతమైన మార్పుల కారణంగా ప్రకృతి విపత్తులు ఇప్పుడు అరుదైన ఘటనలు కాక, తరచూపునరావృతమయ్యే సాధారణ పరిణామాల్లా మారుతున్నాయి. అతి భారీ వర్షాలు, తుఫాన్లు, వరదలు వంటివి భవిష్యత్తుకు హెచ్చరికలుగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది దక్షిణాసియాలో (థాయిలాండ్, ఇండోనేషియా, శ్రీలంక) అసాధారణ వర్షాలు,తుఫాన్ల కారణంగా వెయ్యికి పైగా ప్రాణ నష్టం, వేలాది కుటుంబాలకు నిలువ నీడ లేకుండా పోయింది. ఈ విపత్తులు ప్రకృతి ఉగ్రరూపం కాదని,మనం ప్రకృతితో వ్యవహరిస్తున్న తీరుకు ప్రతిఫలమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో ప్రాణ నష్టం కొంతవరకు అదుపులోఉన్నా,వేలాది హెక్టార్ల పంట నష్టం దేశ ఆహార భద్రతపై ప్రభావం చూపుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పరీక్షల షెడ్యూల్

తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 10వ తరగతి (ఎస్ఎస్‌సి) పరీక్షల షెడ్యూల్ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. మార్చి 14నుండి ఏప్రిల్ 16వరకు జరిగే ఈ పరీక్షలకు ప్రతీ పరీక్షమధ్య మూడు రోజుల విరామం ఇవ్వడం ప్రభుత్వం తీసుకున్న అత్యంత శ్లాఘనీయమైన నిర్ణయం. సాధారణంగా 10వ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే కీలక దశ. ఈ నేపథ్యంలో ఒకదాని తరువాత ఒకటి పరీక్షలు ఉండడం వల్ల విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతారు. ఈసారి ప్రభుత్వం ఇచ్చిన విరామం వల్ల పాఠ్యాంశాలను సమగ్రంగా పునశ్చరణ చేసుకునే అవకాశమూ, ప్రశాంతంగా పరీక్షలకు హాజరయ్యే అవకాశం కూడాలభిస్తుంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### హక్కులను హరించవద్దు

**నాలుగు** కార్మిక కోడులను కార్మికసంఘాలు వ్యతిరేకించినను నోటిపై చేయడం వలన అవి 21 నవంబర్ 2025 నుండి అమల్లోకి వచ్చాయి. ఈ కోడ్ వలన ఫిక్సెడ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ప్రోత్సహిస్తుంది. రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే వారికి కూడా ప్రయోజనాలు లభిస్తాయని ఇది పేర్కొంటున్నప్పటికీ, కార్మికులకు ఉద్యోగ భద్రత లేదనే సత్యాన్ని ఇది దాచిపెడుతుంది.

- ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### వందేమాతరంపై చర్చ గరంగరం

**వందేమాతరం** గీతం బంకించంద్ర చటోపాధ్యాయ రచించి 150 ఏళ్లు గడిచిన సందర్భంగా పార్లమెంట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. ఆంగ్లేయుల పాలనకి వ్యతిరేకంగా దేశాన్ని ఏకంచేసి నడిపించిన ఆ గీతం,స్వాతంత్ర్య పోరాటానికిముందు, తర్వాత దేశభక్తిని ప్రోది చేస్తూ ప్రజల్ని ఉర్రూతలూపుతున్న ఆ గీతం పార్లమెంట్‌లో అన్నిపక్షాల్ని ఏకంచేయడంలో మాత్రం విఫలమైంది. యధావిధిగా రాజకీయలబ్ధికోణాలు చర్చలో చోటు చేసుకున్నాయి. ఆ గీతంపైవివాదాలు పాతవేఅయినా, నేడు వివాదాలను పక్కనపెట్టి, స్ఫూర్తిని నింపుకోవాల్సింది. రానున్న కాలంలో భారతీయత గొప్పదనాన్ని ఎలా కాపాడుతూ ముందుకు పోగలమో చర్చించాల్సింది. ఆ దిశగాచర్చ నడిపించడం కన్నా, తమ తమ వాదనల్ని ముందుకు నడిపించడానికే ఇరువర్గాల ప్రయత్నాలు జరిగాయి. 150 ఏళ్ల పాటు జాతిని మేల్కొలిపిన వందేమాతరం గీతంపై చర్చ జరగాల్సిన తీరు ఇది మాత్రం కాదు. జాతీయ గేయం సౌందర్యం, స్ఫూర్తి కాపాడుకొనే అవసరం ఇప్పుడు అందరిపై ఉంది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### మంచివారిని చెడ్డవారిగా చూపొద్దు

**వంద సంవత్సరాల** క్రితం బంకిమ్ చంద్ర చటర్జీ కలం నుండి ఆవిర్భవించిన వందేమాతరం గీతంభారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఉద్వేగంతో ఆనాటి రధసారధులు ఆలాపించి నడిపించి అనేక ప్రాణత్యాగాలు చేసిఎట్టకేలకు బ్రిటిష్‌వారి సంకెళ్ల నుంచి విముక్తి పొందడం జరిగింది. భారత ప్రథమ ప్రధాని ఆనాటి కాంగ్రెసు అధ్యక్షుడైన జవహర్ లాల్ నెహ్రూ కొన్ని అనివార్య కారణాల వల్ల వందేమాతరం గీతం నుంచి కొన్నీ లైన్లు సెక్యులరిజమ్‌ను దృష్టిలోఉంచుకొని తీసివేయవలసి వచ్చింది. ఆనాటి మంచివారిని ఇప్పుడుచెడ్డవారిగా చూడడం మంచి పద్ధతి కాదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### భూకబ్జాలను అరికట్టాలి

**రాష్ట్ర ప్రభుత్వం** ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఎస్సీ ఎస్టీ ఇండ్ల స్థలాలలోబీసీ సామాజిక వర్గానికి చెందిన వారు నిబంధనలకు వ్యతిరేకంగా కొనుగోలు అమ్మకాలు చేసి ఇతరుల ఇండ్ల స్థలాలను ఆక్రమించి అడిగితే దాడులు దౌర్జన్యాలు చేస్తూ భూకబ్జాలకు పాల్పడుతున్నారు. ఇండ్ల పట్టాల విస్తీర్ణం. మ్యాపులు రెవిన్యూ అధికారుల వద్ద ఉన్న వాటిని ప్రదర్శించాలి. చాలా కాలనీలలో భూకబ్జాలు ఎక్కువగా అవుతున్నాయి.

- రాపాక రవీందర్, జనగాం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పిల్లల జీవన ప్రమాణం పెంపునకు యునిసెఫ్ కృషి



రామ కిష్టయ్య సంగన భట్ల

అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లలు, వారి తల్లుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఈ సంస్థ కృషి చేయడమే లక్ష్యంగా యునిసెఫ్ ఏర్పాటు జరిగింది. ఐక్యరాజ్యసమితి సంబంధితఅంతర్జాతీయ బాలల అత్యవసర నిధి లేదా ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి యునిసెఫ్ 1946 డిసెంబరు 11న సంస్థ ఏర్పాటైంది. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. మొదట దీనిని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పిల్లల అత్యవసర నిధి (యునిసెఫ్) అని పిలిచారు. ప్రస్తుతం దీని పేరులో 'అంతర్జాతీయ, అత్యవసర' అనే పేర్లను తొలగించి ఐక్యరాజ్య సమితి బాలల నిధి అని వ్యవహరిస్తున్నారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం1946 నుండి 1950 వరకు, 'అత్యవసర అవసరాల విధానం' అంటే పిల్లల ఆహారం, దుస్తులు, ఆరోగ్య అవసరాలను, ముఖ్యంగా ఐరోపాలో యునిసెఫ్ పన్నెండు దేశాలలో ఐదు మిలియన్ల పిల్లలకు వివిధ రకాల దుస్తులను పంపిణీ చేసింది. క్షయవ్యాధికి వ్యతిరేకంగా ఎనిమిది మిలియన్లకు టీకాలు వేసింది. పాల ప్రాసెసింగ్, పంపిణీ సౌకర్యాలను పునర్నిర్మించింది. ఐరోపాలో మిలియన్ల మంది పిల్లలకు రోజువారీ అనుబంధ భోజనాన్ని అందించింది. 1951-1960 మధ్య కాలంలో, యునిసెఫ్ అత్యవసర అవసరాలను తీర్చడం కొనసాగించింది. అదే సమయంలో దీర్ఘకాలిక ప్రాయోజిత కార్యక్రమాలకు చేపట్ట నిర్ణయించింది. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి, యునిసెఫ్ క్షయ, కుష్టు వ్యాధి, మలేరియాకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించింది. పర్యావరణ పారిశుద్ధం కోసం నిబంధనలు రూపొందించింది.తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ విద్యను ప్రోత్సహించింది. పిల్లలకు పోషక ప్రమాణాలను పెంచడానికి,యునిసెఫ్ దేశాలకు తక్కువ ధర, అధిక ప్రోటీన్ కలిగిన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయడానికి, అలాగే పంపిణీ చేయడానికి సహాయపడింది. ప్రజలను వారి ఉపయోగంలో అవగాహన కల్పించడానికి ప్రోత్సహించింది. పిల్లల సాంఘిక సంక్షేమం కోసం, యునిసెఫ్ పిల్లల పెంపకం, గృహ మెరుగుదలపై తల్లులకు అనధికారిక శిక్షణ, డే కేర్, పౌరుగు కేంద్రాలు, కుటుంబ సలహా, యువజన క్లబ్‌ల ద్వారా పిల్లలకు సహాయక సేవలను ఏర్పాటు చేసింది. 1961-1970 కాలంలో యునిసెఫ్ పిల్లలకు దేశ అభివృద్ధికి సహాయం చేసే భావనను పెంపొందించే కార్యక్రమాలను అనుసరించింది. జాతీయ విధానం, పిల్లలకు సహాయపడే కార్యక్రమాల మధ్య పరస్పర సంబంధాన్ని గుర్తించి, 'దేశం విధానం' అని పిలువబడే ఈ విధా




నం, యునిసెఫ్ పిల్లల అవసరాలను తీర్చడంలో ప్రతి దేశం తాను ఏర్పాటు చేసిన ప్రాధాన్యతలను తగిన మార్గాల్లో అమలు చేయడానికి అనుమతించింది. పర్యవసానంగా, పిల్లల మేధో, మానసిక, వృత్తిపరమైన అవసరాలతో పాటు వారి శారీరక అవసరాలను తీర్చడం, యునిసెఫ్ ఉపాధ్యాయ విద్య, పాఠ్యాంశాల సంస్కరణలకు సహాయం అందించింది. పూర్వ వృత్తి శిక్షణ కోసం నిధులు కేటాయించింది. సాంకేతిక విద్యను, సమాచారాన్ని ప్రోత్సహించింది. యునిసెఫ్ అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లల జీవన ప్రమాణాలను పెంచడానికి ప్రయత్నించింది. దాని ప్రయత్నాలను సంబంధిత ప్రభుత్వాలతో సమన్వయం చేసింది. అంతర్జాతీయ, బహుళజాతి, ఆదాయ వనరుల సమకూర్పుకు ప్రభుత్వేతర ఏజెన్సీలనుండి మద్దతును పొందాలని యునిసెఫ్ భావించి, తదనుగుణ చర్యలు చేపట్టింది. యునిసెఫ్ 70సంవత్సరాల చరిత్రకు సంబంధించిన గణాంకాలుసాధించిన నిర్మాణాత్మక పనిని స్పష్టం చేస్తుంది. కోట్లాది మంది పిల్లలు పరీక్షించబడ్డారు. చికిత్స పొందారు. చికిత్స కోసం పరీక్షించబడ్డారు. క్షయవ్యాధికి నివారణ టీకాలు,మలేరియా, కుష్టు వ్యాధి నుండి అనేక మిలియన్ల మంది రక్షించబడ్డారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, ప్రసూతి వార్డులు, ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలలు, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు, ప్రీ వృత్తి శిక్షణా పాఠశాలలు, ప్రీవొకేషనల్ బోధకులకు శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, ఆహార సిబ్బం దికి శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, పోషకాహార కేంద్రాలు, కమ్యూనిటీ గార్డెన్స్, పాఠశాల తోటలు, క్యాంటీన్లు, డే కేర్ సెంటర్లు, మహిళా క్లబ్‌లు కమ్యూనిటీ సెంటర్లకు ఇచ్చిన పరికరాలు, బిలియన్లలో దుస్తు పంపిణీ, అనుబంధ భోజనం,వరదలు, భూకంపాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలకు గురైన లక్షలాది మందికి అత్యవసర సహాయం అందించబడింది. యునిసెఫ్ పిల్లల ప్రదర్శనల కోసం సినిమాలను విడుదల చేసింది. ఈ చిత్రాలలో ఆంగ్లంలో నాలుగు ఉన్నాయి. పిల్లలను ప్రభావితం చేసే పట్టణీకరణ సమస్యలపై ఒక డాక్యుమెంటరీ, డిజైన్ నుండి అమ్మకం వరకు యునిసెఫ్ గ్రీటింగ్ కార్డ్‌కథలో ఒకటి ఉన్నాయి. 2019లో,యుని సెఫ్ 137 ప్రభుత్వ భాగస్వాములతోపాటు, ఇంటర్ గవర్న మెంటల్ సంస్థలు, అంతర్ సంస్థాగత ఏర్పాట్ల ద్వారా 4.7 బిలియన్ల డాలర్లు అందించాయి. ప్రైవేటు రంగాలతో భాగస్వామ్యాలు ప్రాముఖ్యతను పెంచుకుంటూ, 1.5 బిలియన్ల డాలర్లను అందించాయి. కోవిడ్ 19 మహమ్మారితో సహా అత్యవసర పరిస్థితుల్లో రెగ్యులర్ వనరుల నిధులతో ప్రపంచవ్యాప్త పిల్లలకు సహకరించింది. యునిసెఫ్ వార్షిక నివేదిక 2019 ద్వారా 2019 చివరి నాటికి, యునిసెఫ్ 2018-2021 వ్యూహాత్మక ప్రణాళిక మిడ్‌టర్మ్ మార్క్, నిర్దేశించిన లక్ష్యాలలో 74 శాతం సాధించబడింది.ఇందులో 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 307 మిలి యన్ల మంది పిల్లలు పోషకాహార లోపాన్ని నివారించడాని కి, 17 మిలియన్ల మంది పాఠశాల నుండి బయట పిల్లలు, నైపుణ్యాల అభివృద్ధితో 4 మిలియన్ల పిల్లలు, యువకులు లాభోక్తలైనారు. సురక్షితమైన తాగునీరు 18.3మిలియన్ల ప్రజలు, ప్రాథమిక పారిశుధ్య సేవలతో 15.5 మిలియన్లు, 96 దేశాలలో 281 అత్యవసర పరిస్థితుల్లో మానవతా సహాయం పొందారని నివేదిక స్పష్టం చేసింది. ●

# గుంటూరు వార్త



## ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులకు శుభవార్త





**గుంటూరు క్రైమ్, ప్రభాతవార్త డిసెంబర్10:** కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించిన ఆఖరి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు అధికారులు శుభవార్త తెలియజేశారు. ఈనెల 16వ తేదీన మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, గుంటూరు జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సమీక్ష నిర్వహించారు.

## ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

**గుంటూరు క్రైమ్, ప్రభాతవార్త, డిసెంబర్10:** తన కారుపై దాడి చేయించినట్టు తప్పుగా ఆరోపించిన ఘటన జర్నలిస్ట్ కన్నెగంటి అరుణ్ బాబు సహా ముగ్గురిని పట్టాభిపురం పోలీసులు అరెస్ట్ చేశారు. గత నెలలో 4వతేదీన పట్టాభిపురం పరిధిలో చోటుచేసుకున్న ఓ ఫార్మాటెడ్ కుట్రను జిల్లా ఎస్పీ దిశానిర్దేశంలో వెస్ట్ డీఎస్పీ కె. అరవింద్ ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు చేసి, ఫలితంగా జర్నలిస్ట్ కన్నెగంటి అరుణ్ బాబు లాంటి వివిధ నిందితులను గుర్తించి చర్యలు చేపట్టబడ్డాయి. బుధవారం విజయవాడ బస్టాండ్ వద్ద ఏ1 ఇతర ఇద్దరు (ఏ12, ఏ13) ను పట్టుబడి అరెస్ట్ చేయడం జరిగింది. గత నెల 4వ తేదీ రాత్రి సుమారు 11:40 గంటలకు పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్సర్న్ (కృష్ణా నగర్ 2వ లైన్లలో) జరిగిన సంఘటనలో జర్నలిస్ట్ ఏ1 (కన్నెగంటి అరుణ్ బాబు) తాను స్థానిక రౌడీ మూకలను నియమించి, తన కారును ధ్వంసం చేయించుకొని, సంఘటనా కారణం పోలీసులపై మోపడం ద్వారా ఫిర్యాదు చేయించాడని పోలీసులు గుర్తించారు. సంఘటనపై పూర్తి దర్యాప్తు జరిపి ఈ కుట్రకు సంబంధించిన పన్నాగాన్ని వెలుగులోకి ఇప్పటివరకు జరిగిన అరెస్టులు కేసులుగతంలో నవంబర్13వ తేదీన పట్టాభిపురం పోలీసులు 5 మందిని అరెస్ట్ చేశారు. ఈకేసులో మొత్తం 11 మంది (ప్రథమ నిందితుడితో సహా) గా గుర్తించి వేరువేరు పోలీస్ స్టేషన్లలో నేరుగా సంబంధిత కేసులు నమోదు చేసినట్లు తేలిందని, అరుణ్ బాబుపై ఇప్పటికే వేరువేరు పోలీస్ స్టేషన్లలో 9 కేసులు నమోదు అయ్యాయని ఎస్పీ వెల్లడించారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మీడియా పేరును ఆసరాగా తీసుకుని అసత్యమైన ఆరోపణలు చేసి, పోలీసుల ఇమేజ్‌కి, నష్టం చేసేలా వ్యహరిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఖిఖిమాధ్యమం వలె నటిస్తూ ఇతరులపై దుశ్చర్యలు రాజకీయంగా, ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించుకుంటున్న వ్యక్తులపై ప్రాథమికంగా దర్యాప్తు, చేసి అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరికలు జారీ చేశారు. పోలీసులు మీడియా వ్యవస్థలోని లూప్‌హోల్స్, కొంతమంది మిస్యూజ్ చేసే ప్రవర్తనలను గమనించి ఆర్థిక ఒపరేషన్లపై కూడా ఫైనాన్షియల్ విచారణలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలను, బాధితులను ఆకర్షించేలా వారి వద్దే ఉంటే ఫిర్యాదు చేయవలసినట్లు, ఎవరైనా దోపిడీ, బెదిరింపులకు గురైనట్లైతే సంబంధ కార్యాలయాలకు సమాచారమిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. వెస్ట్ డీఎస్పీ కె. అరవింద్, పట్టాభిపురం సీఐ బి. వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు




## గడువులోగా రాజధాని నిర్మాణం జరగకపోతే ...రైతులకు రూ.5లక్షలు ఇవ్వాలి

తుళ్ళూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త : 3-4ఏళ్ళల్లో రాజధానిని నిర్మిస్తామని చెబుతున్నారు. గడువులోగా నిర్మించలేకపోతే భూములిచ్చిన రైతులకు ఒక్కొక్కరికి పరిహారంగా రూ.5లక్షలు చెల్లించాలని మంత్రి నారాయణకు వడ్డమాను రైతులు కోరారు. ఇందుకు ప్రభుత్వం రైతులకు అగ్రిమెంట్ ఇవ్వాలన్నారు. తుళ్ళూరు మండలంలోని వడ్డమాను, పెదపరిమి, హరిశ్చంద్రాపురంలో భూములను ప్రభుత్వం భూసమీకరణ ద్వారా తీసుకోవాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ బుధవారం వడ్డమానులో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతు ఆళ్ళ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన సమయానికి రాజధాని నిర్మాణం జరగక పోవడం ఒకవేళ ప్రభుత్వం మారడం లాంటివి జరిగితే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. దీనికోసం రూ.5లక్షలు పరిహారంగా ఇవ్వాలని అనడంతో మిగతా రైతులు మద్దతు తెలిపారు. 11ఏళ్ళ క్రితం ల్యాండ్ పూలింగ్‌తో భూములచ్చిన రైతులకు ఇచ్చిన విధంగా కాకుండా రిటర్నబుల్ ప్లాట్ల గజాలు, కౌలు పెంచాలని కొందరు రైతులు కోరారు. బ్యాంకుల్లో అప్పులు ఉన్నాయని, వాటిని తీర్చలేక పోతున్నామన్నారు. చెరువు భూమిలో అసైన్డ్ పట్టాలున్నాయని, వాటి విషయంలో ప్రభుత్వ వైఖరి చెప్పాలని భూమిలేని పేదలకు సామాజిక ఫించన్ రూ.5వేలు కాకుండా రూ.10వేలు ఇవ్వాలని దార్ల శ్రీనివాసరావు మంత్రి నారాయణంతో అన్నారు. డిమాండ్లు ఒప్పుకొని భూములు తీసుకుంటే రిటర్నబుల్ ప్లాట్లు కేటాయింపు సత్వరమే జరగాలని ప్లాట్లు ఎక్కడ ఇచ్చేది చెప్పాలని రైతులు అన్నారు. అమరావతి మారదని చట్టం చేయాలన్నారు. భూములు తీసుకునే వరకు మాత్రమే గ్రామంలో సిఆర్డీఏ కార్యాలయాన్ని ఉంచడం కాకుండా సమస్యలన్నీ పరిష్కారం అయ్యేవరకు కొనసాగించాలన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు లేవన్నారు. సమావేశం అనంతరం మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ...రైతులు భూములిచ్చేందుకు సముఖంగా ఉన్నారన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కన్సల్టెన్సీలను వెంటనే పంపి పనుల అంచనాలను రూపొందించి రాజధానిలోని 29గ్రామాలతోపాటు వడ్డమాను లో వసతులు కల్పిస్తామని చెప్పారు. రైతులు చెప్పిన విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. నోటిఫికేష్ ఇచ్చి పూలింగ్‌లో భూములను తీసుకునేటప్పుడు ముఖ్యమంత్రి సూచన మేరకు గ్రామానికి వస్తామన్నారు. ఈ సందర్భంగా రైతులు మైనేని సత్యనారాయణ 3.5ఎకరాలు, పిన్నక తరుణ్‌సాయి 2, నిడదవోలు శివపార్వతి 4ఎకరాలకు సంబంధించిన పత్రాలను మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో సిఆర్డీఏ అదనపు కమీషనర్ ఏ.భార్గవ్ తేజ ఉన్నారు.



## సృజనకు దర్పణం - యువజనోత్సవం










ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు10, ప్రభాతవార్త: యువజన కెరటాలు తమలోని కళానైపుణ్యాలతో మూడు రోజులు అబ్బుర పరిచారు. సృజనాత్మకతకు అద్దం పట్టేలా యువజనోత్సవాలలో ప్రతిభాపాటవాలు వారిలో దాగిఉన్న తృష్ణ ఏఎన్‌యులో ఆవిష్కృతమైంది. మ్యూజిక్, డాన్స్, ఆర్ట్, రంగోలి, ఏకపాత్రాభినయం, జానపద కళలు, నాటకాలు, చిత్రలేఖనం వంటి అనేక రంగాలలో విద్యార్థులే కళాకారులుగా నిలిచి ఏఎన్‌యుకి సంబరాన్ని తెచ్చారు. చివరిరోజు విద్యార్థులు పోటీలేని అంశాలపై డాన్స్‌లు చేసి అలరించారు.

**డాన్స్‌తో అదరగొట్టిన పండు మాస్టర్**

ఇటుక మీద ఇటుక పెడితే ఇల్లౌతాది.... నీ పక్కన పడ్డాది చూడవే పిల్ల నాది నక్కిలీసు గొలుసు అనే సిగ్నేచర్ పాటలకు డాన్స్‌లతో పండు మాస్టర్ అలరించారు. పండును చూసేందుకు విద్యార్థులు ఎగబడ్డారు. సెల్ఫీలకు పోటీ పడ్డారు. లక్ష్యంతో విజయాలు సాధించి తల్లి దండ్రులకు, కళాశాలకు, యూనివర్శిటీకి, టీచర్లకు పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు. యువజనోత్సవాల కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.మురళీమోహన్ మూడు రోజుల నివేదిక వివరించారు. యువజనోత్సవాలకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సమిష్టి కృషితో విజయవంతంగా యువజనోత్సవాలు ముగిశాయన్నారు. కోఆర్డినేటర్ డాన్స్ చేయాలని పండు మాస్టర్ కోరగా నేషనల్ యువజన్సోవాలలో పతకాలు సాధించినపుడు తాను డాన్స్ చేస్తానని పేర్కొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే త్వరగా పూర్తయ్యేందుకు రాజకీయ నాయకులు సహకారం అందించాలి

**గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని నియోజకవర్గాలలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సీవ్ సర్వే, ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ విషయంలో త్వరగా పూర్తయ్యే ఎందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని నగర అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించి ఈ సర్వే పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం తన చాంబర్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ స్థాయి



నుంచి, ఏజెంట్ల నియామకం వరకు, పోలింగ్ బూతుల ఏర్పాటు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు అంశాలపై చర్చించారు. అదేవిధంగా ఆయా రాజకీయ పార్టీ నాయకుల ప్రతినిధుల సలహాలు సూచనలు స్వీకరించారు. రాష్ట్రంలోని ఇతర అర్బన్ నియోజకవర్గాలతో పోలిస్తే 95 గుంటూరు తూర్పు, 94 గుంటూరు పశ్చిమ నియోజకవర్గాలలో 40 శాతం పైగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే, ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ విషయంలో గుర్తింపు పొందినందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు ప్రత్యేకంగా బిఎల్ఓ లకు అభినందనలు తెలిపారు అన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ కేంద్రాల వారీగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని ఆ వివరాలను తమకు అందించాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ సర్వే వేగవంతంగా పూర్తి అయ్యేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జి ఎం సి డిప్యూటీ సిటీ ప్లానర్ సూరజ్ కుమార్, టిడిపి నుంచి ఓంకార్, బిజెపి నుంచి హెచ్ రామకృష్ణ, వైఎస్ఆర్సిపి నుంచి డి. జాన్ బాబు, కాంగ్రెస్ పార్టీ నుంచి బి సునీల్ కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి తాత సేవ కుమార్, ఎన్నికల విభాగం సూపర్ అటెండెంట్ బాలాజీ భాష, డిప్యూటీ తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యువజనోత్సవ విజేత జెకెసి కళాశాల - ఏఎన్‌యు ఆర్ట్స్ కళాశాలకు రెండోస్థానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు10, ప్రభాతవార్త: ఏఎన్‌యులో మూడు రోజులుగా జరుగుతున్న అంతర కళాశాలల యువజనోత్సవాలు-2025లో ఓవరాల్ చాంపియన్‌గా గుంటూరు లోని జె.కె.సి కళాశాల నిలిచింది. రన్నరప్ ట్రోఫీని ఏఎన్‌యు ఆర్ట్స్ కళాశాల కైవసం చేసుకుంది.







విజేతలకు ఏఎన్‌యు ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, యువజనోత్సవాల కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.మురళీమోహన్, ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఢీ ఫేం పండు మాస్టర్‌లు ట్రోఫీలు అందజేశారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.వీరయ్య, ఆచార్య తేజోమూర్తి, ఆచార్య సి.హెచ్.లింగరాజు, ఓఎస్‌డి ఆచార్య ఆర్.వి.ఎస్.ఎస్.ఎన్.రవికుమార్, ఇసిమెంబర్ ఆచార్య కె.సుమంత్‌కుమార్ మాట్లాడారు.

## అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా బిపిఎస్, ఎల్ఆర్ఎస్ తో అధికారిక కట్టడాలు, లేఅవుట్లను క్రమబద్ధీకరించుకునేందుకు, మీడియా డిస్ప్లే బోర్డుల ఏర్పాటుకు సంబంధించి ప్రకటించిన మార్గదర్శకాలపై ప్రజలకు అవగాహన





కల్పించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర సూచించారు. బుధవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ లో నగర కమిషన్ పులి శ్రీనివాసులు అధ్యక్షతన టౌన్ ప్లానింగ్ విభాగం, రెవెన్యూ విభాగం అధికారులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మేయర్ కోరారు. కమిషనర్ మాట్లాడుతూ వీటికి సంబంధించిన అంశాలపై ఇటువంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేసేందుకు పూర్తి సమాచారం అందించేందుకు కార్పొరేషన్ లో హెల్ప్ డెస్క్ 8096084343 విజయరామరాజు కు ఫోన్ చేస్తే పూర్తి వివరాలు వెల్లడిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగరంలో అనధికారిక డిస్ప్లే బోర్డులను తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిటీ ప్లాన ర్ రాంబాబు, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు దత్తతలు పాల్గొన్నారు.

## గుంటూరు: జిజిహెచ్‌లో డాక్టర్ దాడిచేశాడని ఆందోళన..

**గుంటూరు మెడికల్ డిసెంబర్ 10ప్రభాతవార్త:**




గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వెరికోస్ వెయిన్స్ చికిత్స కోసం వచ్చిన ఓ రోగి, వైద్యుడు తనపై దాడి చేశాడని ఆరోపిస్తూ బంధువులతో కలిసి ఆందోళనకు దిగాడు. సమస్యను వివరించడానికి ప్రయత్నిస్తుండగా వైద్యుడు చెంపపై కొట్టాడని బాధితుడు వాపోయాడు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, వైద్యుడితో క్షమాపణ చెప్పించడంతో ఆందోళన విరమించారు.

## ప్రభుత్వ సమగ్ర వైద్యశాల గుంటూరులో డెత్ ఆడిట్ రివ్యూ నిర్వహణ

**గుంటూరు మెడికల్ ప్రభాతవార్త డిసెంబర్ 10 :** ప్రభుత్వ సమగ్ర వైద్యశాల గుంటూరులో డెత్ ఆడిట్ రివ్యూ నిర్వహణను సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి. రమణ జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, న్యూరాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాల వైద్యులతో నిర్వహించారు. ఈ ఆడిట్‌లో గత రెండు నెలలుగా నమోదైన మరణాలపై సమీక్ష చేపట్టారు. ముఖ్యంగా తురకపాలెం మెలియోయిసిస్, ఇటీవల కొత్తగా వెలువడుతున్న స్క్రబ్ టైఫస్ వంటి వ్యాధులకు సంబంధించిన కేసులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు అన్ని విభాగాధిపతులతో రివ్యూ మీటింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. కొత్తగా స్క్రబ్ టైఫస్ వంటి వ్యాధులు నమోదు అయినప్పుడు తప్పనిసరిగా తెలియజేయాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ఎట్టి పరిస్థితుల్లోనూ 24 గంటలలోపు డెత్ కేసులకు సంబంధించిన కేస్ షీట్లు మెడికల్ రికార్డ్స్ విభాగానికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ ఉషారాణి, పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ దేవకుమార్, న్యూరాలజీ విభాగం నుండి డాక్టర్ బిందు నర్మదా, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం నుండి డాక్టర్ రాధిక రాణి, సంబంధిత విభాగ వైద్యులు, సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్1, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## భక్తి శ్రద్ధలతో శ్రీప్రసన్నాంజనేయస్వామికి నాగవల్లీ దళార్చన



గుంటూరు కల్చరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త : స్థానిక ఆర్.అగ్రహారంలోని శ్రీరామనామక్షేత్ర 99వ శ్రీరామకోటి మహోత్సవాలు ఆలయ ట్రస్టీస్ రాగం వెంకట లీలాసుందరి, బెల్లంకొండ మస్తాన్‌రావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రమంలో బుధవారం అఖండ హరినామసంకీర్తనలు, శ్రీమాన్ క్రోసూరి కృష్ణమాచార్యులు బ్రహ్మ, ఆల ప్రధానార్చకులు రాఘవాచారి నిర్వహణలో విద్యాభారతి సదానంలో ప్రపత్తాఆంజనేయస్వామికి సహస్ర నాగవల్లీ దళార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గీతామందిరంలో రాగం వెంకట లీలాసుందరి నిర్వహణలో ఆర్ఎంసిల ఆత్మీయ సమావేశం జరిగింది. కోగంటి వెంకట లక్ష్మీ నరసింహా అప్పలాచార్యులు హనుమత్ వైభవంపై ఉపన్యాసం, ఆండాళ్ వైభవం పై ధనకుదరం సీతారామానుజాచార్యులు ఉపన్యాసం, వేదవ్యాస్ శ్రీరామ్ భట్టర్ భాగవతార్ చే భక్త కుచేల హరికథ జరిగాయి, కె.వి.సాయిబాబా, గుంటూరు వారి మహా సంకీర్తన, సాయంత్రం బహుమతి ప్రధానోత్సవ సభలో అధ్యక్షులుగా పాల్గొన్న పోలిశెట్టి శ్రీహరిప్రసాదరావు చిన్నారులకు బహుమతులను అందించి ఆశీర్వదించారు.

63
64

# మచిలీపట్నం-రేపల్లె-బాపట్ల రైలు మార్గం ఏర్పాటుకు కేంద్రం కసరత్తు




### -రైల్వే జంక్షన్‌గా మారనున్న రేపల్లె

రేపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:తీరప్రాంతంలో రైల్వే రవాణా సౌకర్యాలు మెరుగుపర్చేందుకు మచిలీపట్నం-రేపల్లె-బాపట్ల రైలు మార్గం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. రేపల్లె తీరం, చల్లపల్లి, అవనిగడ్డ, నాగాయలంక ప్రాంతాలతో కూడిన దివిసీమ ప్రజల చిరకాల వాంఛ నెరవేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. మచిలీపట్నం-రేపల్లె మధ్య 45 కిలోమీటర్ల దూరం నూతన రైల్వే మార్గం ఏర్పాటుకు డిపిఆర్ సిద్ధమవుతోంది. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌లో నూతన రైల్వే ప్రాజెక్టును ప్రవేశపెడుతున్నారా లేదా అని మచిలీపట్నం ఎంపి బాలశౌరి లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావించారు. దీంతో మచిలీపట్నం-రేపల్లె నూతన రైల్వేమార్గం ప్రాజెక్టుకు సంబంధించి డిపిఆర్ రూపకల్పన జరుగుతుందని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేయడంతో తీరప్రాంత ప్రజలలో సంతృప్తికరమైన వాతావరణం నెలకొంది. రేపల్లె-బాపట్ల మధ్య 46 కిలోమీటర్ల దూరం నూతన రైల్వే మార్గం ఏర్పాటుకు డిపిఆర్ తయారీకి అవసరమైన సర్వే చేపట్టేందుకు అనుమతులు మంజూరు చేసినట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. అలాగే రేపల్లె-బాపట్ల నూతన రైల్వే లైన్ నిజాంపట్నం ఓడరేవుకు సమీపంలో నుంచి ముందుకు వెళ్ళేలా రైల్వే అధికారులు ఆలోచన చేస్తున్నారు. మత్స్య సంపద, ధాన్యం, వాణిజ్యపంటల ఎగుమతులకు ఈ రైలు మార్గం ఎంతగానో ఉపయోగపడి రైల్వే శాఖకు ఆదాయం పెరుగుతుందని భావిస్తున్నారు. ఇక తీరప్రాంత ప్రజలు రహదారి రవాణా సౌకర్యాలపై ఆధారపడుతున్న నేపథ్యంలో రైల్వే లైన్ కార్యరూపంలోకి వస్తే రైళ్ళ సదుపాయం వారికి లభిస్తుంది. ఏదైనా నూతన ప్రాజెక్టు, విస్తరణ పనులు చేపట్టడానికి అవసరమైన సాంకేతిక వివరాలు, ఆర్థిక కేటాయింపుల అంచనా, అమలుకు సంబంధించి సమగ్ర నివేదిక ప్రణాళికను రూపొందించడానికి క్షేత్ర



స్థాయిలో డిపిఆర్ సిద్ధం చేస్తారు. వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక(డిపిఆర్) కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహణకు ఆదేశాలు వెలువడ్డాయి. కేంద్రం నుంచి నిధుల విడుదల, ఆమోదం తెలిపేందుకు వివరణాత్మక ప్రాజెక్టు కీలకమైన డాక్యుమెంట్ అవుతుంది. కృష్ణానదిపై రైలు వంతెన నిర్మాణాన్ని చేపట్టాల్సి ఉంటుంది. ఎలాగూ కృష్ణా నదిపై పెనుమూడి-పులిగడ్డ వంతెన ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 2006 సంవత్సరంలోనే కృష్ణానదిపై 3 కి.మీ దూరం వంతెన నిర్మాణానికి బిఓటి ప్రాతిపదికన రూ.71 కోట్లు ఖర్చుచేసింది. నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ శరవేగంగా వారధి నిర్మాణం పూర్తిచేసి అప్పటి గుంటూరు, కృష్ణా జిల్లాల మధ్య రోడ్డు రవాణాను అందుబాటులోకి తెచ్చింది. 30 నెలల్లో వంతెన నిర్మాణం పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్దేశించినప్పటికీ కేవలం 11 నెలల వ్యవధిలోనే వంతెన నిర్మాణం పూర్తిచేసిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ రికార్డు సృష్టించింది. 216 జాతీయ రహదారి మార్గంలో భాగంగా పెనుమూడి-పులిగడ్డ వారధి నిర్మాణం జరిగింది. దీనిని బట్టి కృష్ణానదిపై రైల్వే వంతెన కూడా స్వల్ప వ్యవధిలోనే నిర్మించే అవకాశం ఉంటుంది. మచిలీపట్నం-రేపల్లె నూతన రైలు మార్గం అందుబాటులోకి వస్తే ఎక్స్‌ప్రెస్ రైళ్ళు పెరుగుతాయి. పైగా నరసాపురం-మచిలీపట్నం మధ్య 74 కి.మీ దూరం వివరాణాత్మక ప్రాజెక్టు నివేదిక(డిపిఆర్) తయారీకి అవసరమైనటువంటి సర్వే పూర్తిచేయాలని కేంద్ర రైల్వే శాఖ ఆదేశాలు జారీచేసింది. రేపల్లె-బాపట్ల మధ్య 46 కి.మీ దూరం సర్వే పూర్తయి డిపిఆర్ సిద్ధమైతే నిర్మాణ పనులకు రైల్వేశాఖ పూనుకుంటుంది. నరసాపురం, మచిలీపట్నం, రేపల్లె, బాపట్ల మధ్య నూతన రైల్వే లైన్లు ఏర్పడితే రైల్వే రవాణా సౌకర్యాలు అభివృద్ధి చెంది రైల్వేశాఖకు గణనీయమైన ఆదాయం పెరుగుతుంది. ఈ నూతన రైలు మార్గాలు కార్యరూపం దాల్చితే విజయవాడ రైల్వే జంక్షన్‌పై ట్రాఫిక్ తగ్గుతుంది. తిరుపతి, చెన్నై, విశాఖపట్నం, హౌరా వైపు వెళ్ళే ఎక్స్‌ప్రెస్ రైళ్ళు, గూడ్సు రైళ్ళను ఇటు వైపు మళ్ళించవచ్చు. నరసాపురం-మచిలీపట్నం, మచిలీపట్నం-రేపల్లె, రేపల్లె-బాపట్ల నూతన రైలు మార్గాల కోసం తీరప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు. రైల్వే శాఖ సుముఖంగానే ఉన్నందున తీరప్రాంత ప్రజలు విశ్వసిస్తున్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## లోక కల్యాణం కోసమే యేసుక్రీస్తు జననం: తహశీల్దారు కిరణ్‌కుమార్

మాచర్ల, డిసెంబరు 10 ప్రభాతవార్త: లోక కల్యాణం కోసమే యేసుక్రీస్తు జన్మించారని తహశీల్దారు కిరణ్‌కుమార్ అన్నారు. పెన్షనర్స్ భవనంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అతిథులు సబ్ ట్రెజరీ ఆఫీసర్ రామునాయక్, స్టేట్‌బ్యాంకు మేనేజర్ ఎం.సతీష్ కుమార్‌లు మాట్లాడుతూ ప్రపంచానికి నడిబొడ్డు బేత్లెహేము నగరంలో లోకరక్షకుడు పాపులను రక్షించడానికై జన్మించారని పేర్కొన్నారు. సమస్త మానవాళి పాపక్షమాపణ కోసం యేసుక్రీస్తు సిలువలో మరణించి, సమాధి చేయబడి, మూడోరోజు సజీవుడై తిరిగి లేచారన్నారు. ఆయనను నమ్మినవారందరూ రక్షించబడతారనేది క్రైస్తవుల విశ్వాసం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా క్రిస్మస్ కేక్ కట్ చేశారు. 75 సంవత్సరాలు దాటిన పెన్షనర్లను సన్మానించారు. క్రైస్తవ సహోదరీ సహోదరుల ఆధ్వర్యంలో అందరికీ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజరు ఎస్‌కే రబ్బాని, గాదె రామకృష్ణారావు, జక్కిరెడ్డి మర్రెడ్డి, అందుగుల చంద్రయ్య, గాదె కిరీటిరెడ్డి, లక్ష్మయ్య, ముత్యాల పాపిరెడ్డి, యేసుపాదం, గాలిబ్ సాహెబ్, గౌస్ మొహిద్దీన్, రాయపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

మాచర్ల, డిసెంబరు 10 ప్రభాతవార్త: స్వామి వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మాచర్ల చంద్రవంక బ్రిడ్జి పక్కన నీలిమా థియేటర్ దగ్గర ఉన్న యాచకులకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు ట్రస్టు ఫౌండర్, ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చాలా మంది బిక్షాటన చేస్తూ, కొంతమంది చిరువ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. చాలీచాలని, చలికి ఇబ్బందికర పరిస్థితులు ఉండటంతో స్పందించి 20 మందికి దుప్పట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. మానవ సేవే మాధవ సేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో పట్టణ, పరిసర గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ గొబ్బూరి నాగేశ్వరరావు, మెట్టు యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సీతయ్య, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమం

### మాచర్ల నియోజకవర్గం నుంచి 72,452 సంతకాల సేకరణ

మాచర్ల, డిసెంబరు 10 ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రతిష్టాత్మక కోటి సంతకాల ఉద్యమం మాచర్ల నియోజకవర్గంలో ఉధృతంగా





కొనసాగుతోంది. ఈ ఉద్యమంలో భాగంగా పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల నియోజకవర్గంలో నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. నియోజకవర్గం నుంచి 72,452 సంతకాలు సేకరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆ సంతకాలను జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయానికి పింపించేందుకు కార్యకర్తల సమక్షంలో పార్సెల్ వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలనే సంకల్పంతో వైద్య విద్యను పేద విద్యార్థులకు మరింత అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో వైసీపీ ఈ ఉద్యమాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## యేచూరి శివకు అభినందన సభ



గురజాల, డిసెంబరు 10 ప్రభాతవార్త : ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీడబ్ల్యూజె) అనుబంధ రాష్ట్ర అధ్యక్షునిగా రెండోసారి ఏకగ్రీవంగా నియమితులైన యేచూరి శివను బుధవారం పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో గురజాల మండల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ పుట్టిన ప్రాంతంలో తోటి సీనియర్ జర్నలిస్టులు అభినందన సభ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పల్నాడు టీవీ ఛానల్ అధినేత, గురజాల మున్సిపల్ ఛైర్మన్ బడే జాని మాట్లాడుతూ తనతోపాటు జర్నలిస్టుగా చేసిన శివ పల్నాడు ప్రాంతం నుంచి రాష్ట్రస్థాయిలో ఎదగడం అతని పట్టుదలకు నిదర్శనమన్నారు. మండలస్థాయి రిపోర్టర్ నుంచి స్టేట్ బ్యూరో చీఫ్‌గా, ఒక యూనియన్‌లో రాష్ట్ర అధ్యక్షునిగా ఎదగడం సామాన్యమైన విషయం కాదన్నారు. మీడియా రంగంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్న శివ రానున్న రోజుల్లో ఎన్నో పదవులు అధిరోహించాలని కొనియాడారు. మాజీ సీనియర్ పాత్రికేయుడు, న్యాయవాది బండి వీరభద్రుడు మాట్లాడుతూ గురజాల పట్టణానికి చెందిన శివ గతంలో ఒక మాస పత్రిక నుంచి స్టేట్ బ్యూరో చీఫ్‌గా తనతో ఉన్న అనుభవాలను పంచుకున్నారు. ప్రతి మనిషి పట్టుదలతో ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. సీనియర్ పాత్రికేయుడు అలరాజు, ఈనాడు సీనియర్ పాత్రికేయుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శివ ఒక టీటీవీ కొరియర్ నుంచి ఉన్నత స్థానానికి ఎదగడం మన ప్రాంతానికి ఎంతో గొప్పతనమన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్‌మీరా, సైదా, కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, బుద్ధిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

### పారా ఒలింపిక్స్ వికలాంగ క్రీడాకారులకు ప్రశంస పత్రాలు

నరసరావుపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం చిత్రపటానికి పాలాభిషేకాన్ని బుధవారం స్థానిక జిల్లా క్రీడా స్టేడియంలో నిర్వహించారు. కలెక్టర్ కృతికా శుక్లా,ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బారాయ గుప్తా లు ఈ సందర్భంగా దివ్యాంగుల కోసం ఇంద్రధనస్సు అనే పథకాన్ని ప్రవేశపెట్టారు. విజువల్లీ ఛాలెంజ్ యూత్ అసోసియేషన్, కూటమి నాయకులు స్థానిక సత్తెనపల్లి రోడ్డులోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సి.డబ్ల్యు.ఎస్.ఎన్. (చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్) పారా ఒలంపిక్ క్రీడలు వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం వివిధ ప్రతిభావంతుల ర్యాలీలో పాల్గొని, పారా ఒలంపిక్ క్రీడల్లో విజయం సాధించిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా మ్యాజిక్ షో, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దివ్యాంగ సోదర సోదరీమణుల కోసం ఇంద్రధనస్సు పేరిట ఏడు అమూల్యమైన వరాలను ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు 100 ఉచిత ప్రయాణం, ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో దివ్యాంగులకు నామినేటెడ్ స్థానాలు, ఎన్నికల్లో ఓడిపోయినా ఎగ్జిక్యూటివ్ సభ్యత్వం, గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన ఆర్థిక సబ్సిడీ పథకాలు దివ్యాంగులకు తిరిగి ప్రవేశపెట్టడం, డీఎస్సీ, క్రీడల్లో ప్రత్యేక అవకాశాలు, ప్రత్యేక శిక్షణ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో విధుల నిర్వహణకు గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే దివ్యాంగులకు కేటాయించడం వంటివి ఉన్నాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రౌండ్ ఫ్లోర్ సీటింగ్, ర్యాంపులు, లిఫ్ట్‌లు, అమరావతిలో దివ్యాంగ్ భవన్ నిర్మాణం లాంటి ఏడు వరాలతో కూడిన ఇంద్రధనస్సు పథకాన్ని ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామకృష్ణ, అధికారులు, ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎన్ ఇ సి కళాశాల అధ్యాపకునికి పీహెచ్‌డి

నకరికల్లు, డిసెంబర్ 10 ప్రభాతవార్త :: నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ ఎండి షరీఫ్ కు పీహెచ్‌డి పట్టా లభించింది. బుధవారం షరీఫ్ ను కళాశాల చైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు, సెక్రటరీ మిట్టపల్లి రమేష్ అభినందించారు. సిగ్నల్ ప్రాసెసింగ్ విభాగంలో పరిశోధన చేసి డాక్టరేట్ ను తమ కళాశాల అధ్యాపకుడు సాధించటం సంతోషంగా ఉందన్నారు. ప్రభు సార్ వేణుగోపాలరావు పర్యవేక్షణలో పరిశోధన చేసి కేఎల్ యూనివర్సిటీ కి సమర్పించడం జరిగిందన్నారు. అధ్యాపకుల అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ సునీల్, అధ్యాపకులు వెంకట్రావు తదితరులు ఉన్నారు




## మాచవరం మండల ఎన్నికను ప్రశాంతంగా నిర్వహించాలి: మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్

నరసరావుపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త ::మాచవరం మండల పరిషత్ ఎన్నికలు నిబంధనల ప్రకారం నిర్వహించాలని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులే ఎన్నికల నిర్వహణలో కిడ్నాప్లు, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నాయి పాలెం ఎంపీటీసీ, మల్లవోలు ఎంపీటీసీల కుటుంబ సభ్యులపై తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చి సీఐ భాస్కరరావు అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. పోలీసుల అక్రమాలపై హైకోర్టులో న్యాయపోరాటం చేస్తున్నామన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లా ఎస్పీ కలెక్టర్ జోక్యం చేసుకోవాలన్నారు. మాచవరం మండలంలో 11 మంది వైఎస్సార్సీపీ ఎంపీటీసీలు ఉండగా ముగ్గురు మాత్రమే టిడిపి ఎంపీటీసీలు ఉన్నారని తెలిపారు. ఏ విధంగా మండల పరిషత్ అధ్యక్షుని పదవి టిడిపికి దక్కుతుందని ప్రశ్నించారు. తమ పార్టీ ఎంపీటీసీ కుటుంబ సభ్యులను వేధిస్తూ, గంజాయి కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తెలిపారు. ఎవరైతే తమ పార్టీ నాయకులను కార్యకర్తలను వేధిస్తారో వారిని వదిలిపెట్టబోమన్నారు. గతంలోనూ సీఐ భాస్కర్ తమ పార్టీ శ్రేణులను తీవ్రంగా హింసించారని గుర్తు చేశారు. మండల పరిషత్తు లో విజయం సాధిస్తే టిడిపి ప్రభుత్వంకు అదనంగా వచ్చే ప్రయోజనం ఏమీ లేదని, వైయస్సార్సీపీకి నష్టం జరిగేది ఏమీ ఉండదన్నారు. మరో సంవత్సరకాలంలో ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తుందన్నారు. తమ పార్టీ వారిని వేధించే వారిని ఎప్పటికీ వదిలిపెట్టబోన్నారు. కచ్చితంగా అదే పోలీస్ స్టేషన్లో సీఐ పైన వేధించిన పోలీసుల పైన ఎఫ్ఐఆర్లు నమోదు అవుతాయని, చట్టం ముందు నిలబెడతామని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి హెచ్చరించారు.



## నరసరావుపేటలో వివాహిత ఆత్మహత్య

నరసరావుపేట క్రైమ్, డిసెంబర్ 10 ప్రభాతవార్త :: పట్టణంలోని పెద్ద చెరువులో వివాహిత ఒకరు బుధవారం బలవర్మనానికి పాల్పడ్డారు. స్థానికులు టూ టౌన్ పోలీసులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్ద చెరువులోని రాజీ వ్ స్వగృహంలో 34 సంవత్సరాల శ్రీ లక్ష్మీ ్మ మంగళవారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్యకు పాల్పడిన శ్రీలక్ష్మి ్మ కి ఇటీవల పట్టణ శివారులో షేక్ బాజీని హత్య చేసిన బాలసుబ్రమణ్యం కు వివాహమాడిన భార్య. హత్యకు సహకరించిన రాంబాయమ్మ కు కూతురు అవుతుంది. కన్నతల్లి, కట్టుకున్న భర్త హత్య కేసులో జైలు పాలు కావడంతో కొన్నాళ్లుగా శ్రీ లక్ష్మీ ్మ మానసికంగా కృంగిపోయినట్లు స్థానికులు చెప్తున్నారు. శ్రీ లక్ష్మీ ్మ బలవర న్మానానికి పాల్పడడం స్థానికంగా చర్చనీయాంసమైంది. టూ టౌన్ సి.ఐ ప్రభాకర్ సంఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## నరసరావుపేటలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నరసరావుపేట, డిసెంబర్ 10: నరసరావుపేట యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని చర్చి అఫ్ క్రైస్ట్ ప్రాంగణంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని పాస్టర్లకు క్రిస్మస్ బహుమతులు బహుకరించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ముందస్తు వేడుకలుగా ఏర్పాటు చేసిన ఈ సెమీ క్రిస్మస్ కార్యక్రమంలో స్థానిక చర్చి సభ్యులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా ప్రేమ, శాంతి, సామరస్యం గురించి ప్రస్తావించారు. ఏసుక్రీస్తు ప్రపంచానికి గొప్ప సందేశం ఇచ్చారని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆయన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో అత్యధిక దేశాలలో గొప్పగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని తెలిపారు. శాంతి,ప్రేమతోనే ఏదైనా సాధించగలమని జీసస్ తో పాటు ఎందరో దేవుళ్ళు, మహానుభావులు నిరూపించారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడా అరవింద్ బాబు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు కొట్ట కిరణ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

నకరికల్లు,డిసెంబర్ 10 ప్రభాతవార్త ::రాజుపాలెం మండలం మొక్కపాడు గ్రామం లో సత్తెనపల్లి సాయికృష్ణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు చైర్మన్ డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ తెలిపారు. వైద్య శిబిరాన్ని బుధవారం సింగరాజు చారిటబుల్ ట్రస్టు సౌజన్యం తో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించందని తెలిపారు. శిబిరం లో బీపీ,షుగర్,జ్వరాలు నెమ్ము, ఆయాసం, ఉబ్బసం, జలుబు, దగ్గు, థైరాయిడ్ సమస్యలు, మరియు అన్ని జనరల్ వ్యాధుల కు ఊపిరితిత్తుల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేశారు. సుమారు 180 మందికి వైద్య సేవలు అందజేశారు.అలాగే అవసరమైన రోగులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ సింగరాజు సాయికృష్ణ,డాక్టర్ సింగరాజు విద్య లను మొక్కపాడు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, పెద్దలు పశ్యావుల బ్రహ్మం,పశ్యావుల కోటేశ్వరరావు, హుస్సేన్,ముప్పాళ్ళ భాషా,మాగంటి వీరస్వామి, డొంకల వెంకయ్య పాల్గొన్నారు.



## వాగ్దేవి విద్యార్థులు 20 మందికి ఉద్యోగాలు

రొంపిచర్ల,డిసెంబర్ 10 ప్రభాతవార్త ::స్థానిక రావిపాడు రోడ్డులోని వాగ్దేవి డిగ్రీ కాలేజీ (అటానమస్) లో బుధవారం నిర్వహించినక్యాంపస్ డ్రైవ్ లో 20 మంది విద్యార్థులకు ఉద్యోగాలు పొందారని కళాశాల ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ తెలిపారు. వివరాలను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ క్యాంపస్ డ్రైవ్ లో అవేరిక్సిస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు వెంకట అవినాష్, ఎన్.పి.చందన వరుసగా గ్రూప్ డిస్కషన్, హెచ్.ఆర్ రౌండ్స్ ద్వారా 20 మంది విద్యార్థులకు బిసినెస్ డెవలప్మెంట్ అసోసియేట్ ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ట్రైనింగ్ పూర్తి అయిన తరువాత రూ.5 7 లక్షల వరకు వార్షిక వేతనం ఉంటుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు వెంటనే జాబ్స్ లో చేరతారని తెలిపారు. తమ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు 200 మంది పైగా విద్యార్థులు ఈ డ్రైవ్ కు హాజరయ్యారని, ఈ సంవత్సరం 100 ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంలో తాము పనిచేస్తున్నట్లు కళాశాల సెక్రటరీ కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు. మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ టీపీవో పుష్ప ఆధర్యంలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ లో కళాశాల చైర్మన్ కాట్ల రామకోటేశ్వరరావు, కళాశాల డైరెక్టర్స్ ఒగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్ బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, అధ్యాపకులు పాల్గొని ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు.



## విజిలెన్స్ ఉక్కుపాదం: అచ్చంపేటలో విద్యుత్ చౌర్యానికి చెక్

అచ్చంపేట డిసెంబర్ 10 (ప్రభాత వార్త): ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (తిశిదిశిదీదిలి) - డి.పి.ఇ డివిజన్ విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ రోజు అచ్చంపేట సెక్షన్ పరిధిలో విస్తృత స్థాయి విద్యుత్ తనిఖీలు నిర్వహించారు. తాడువాయి, చల్లగరిగ, తాళ్ళచెరువు, కొనూరు, పెదపాలెం, వేల్పూరు, చింతపల్లి, చిగురుపాడు, ఓర్వకల్లు గ్రామాలలో జరిగిన ఈ తనిఖీల్లో మొత్తం 53 బృందాలు పాల్గొని 3263 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేశారు.తనిఖీల్లో గుర్తించిన అపరాధాలు మరియు విధించిన జరిమానాలుమీటరు లేకుండా నేరుగా విద్యుత్ చౌర్యం చేసిన 24 కేసులకు - రూ.0.41 లక్షలుమీటరు ఉన్నప్పటికీ అక్రమంగా విద్యుత్ వినియోగించిన 14 కేసులకు - రూ.2.05 లక్షలుఅనుమతించిన లోడుకు మించి విద్యుత్ వినియోగించిన 40 కేసులకు - రూ.1.06 లక్షలుఈ మూడు విభాగాల్లో కలిపి మొత్తం రూ.3.52 లక్షల అపరాధ రుసుము విధించినట్లు అధికారులు తెలిపారు.ఈ తనిఖీలు భారత విద్యుత్ చట్టం సెక్షన్-135 ప్రకారం నిర్వహించబడుతున్నాయని, మీటరు సీలు తొలగించడం, పనిచేయని మీటరు ద్వారా విద్యుత్ వినియోగించడం విద్యుత్ చౌర్యంగా పరిగణిస్తామని అధికారులు హెచ్చరించారు. విద్యుత్ చౌర్యంపై ఫిర్యాదులను 9440812263, 8639741050 నంబర్లకు నేరుగా లేదా జ్ఞ్భుత్పి ద్వారా తెలియజేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ పర్యవేక్షక ఇంజనీర్ మూర్తి, పల్నాడు జిల్లా ఆపరేషన్ పర్యవేక్షక ఇంజనీర్ విజయకుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (విజిలెన్స్) కరీమ్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంభొట్ల, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు సహా మొత్తం 53 అధికారులు, 159 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## పిన్నెల్లిని కలిసిన కారంపూడి వైసీపీ నాయకులు

కారంపూడి, డిసెంబరు 10 ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రమైన మాచర్లలో బుధవారం కోటి సంతకాల సేకరణ ప్రతుల తరలింపు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కారంపూడి మండలానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, యువజన విభాగం మండల అధ్యక్షులు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, మాజీ ఎంపీపీ పంగులూరి వెంకటనరసయ్య, సీనియర్ వైసీపీ నాయకులు మందాల అంజిరెడ్డి, కారంపూడి టౌన్ అధ్యక్షులు బొమ్మిన అల్లయ్య, పల్నాడు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కిల్లా రత్నకుమారి, పెద్దకొదమగుండ్ల మాజీ సర్పంచ్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, చిన్నకొదమగుండ్ల మాజీ సర్పంచ్ వీరారెడ్డి, మండల బీసీ నాయకులు వేముల లింగయ్య, వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు జాన్ పాల్‌నాయక్, యువజన విభాగం మండల కార్యదర్శి కొమెర అంకారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దొంత వీరాంజనేయులు, మండల వైసీపీ కార్యదర్శి చిలుకూరి రవీంద్రారెడ్డి, కిల్లా కాశీ, మైనార్టీ నాయకులు ఆరిఫ్, సయ్యద్, సుభాని, ఒప్పిచర్ల శ్రీను తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.



## లక్ష్మీపురంలో ఉచిత పశువైద్య శిబిరం

కారంపూడి, డిసెంబరు 10 ప్రభాతవార్త: మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామంలో సుమారు 46 దూడలకు, 100 పడ్డలకు గొంతువాపు వ్యాధి టీకాలు వేసినట్లు మండల ఇన్‌ఛార్జి పశువైద్యులు డి.దిలీప్ తెలిపారు గ్రామంలో పశువులకు వైద్యం నిర్వహించి 15 ఆవులు, 35 గేదెలను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సంగం డైరీ డా॥ నేలపాటి శివరామకృష్ణ, 1962 అంబులెన్సు డా॥ జె.ఫణీంద్ర, వున్నం ముక్కంటి, బొంతు సంజీవరెడ్డి, జి.వెంకటరెడ్డి, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## అండర్ 14 కబడ్డీ పోటీల్లో సెయింట్ జాన్స్ పాఠశాలకు మొదటిస్థానం

కారంపూడి, డిసెంబరు 10 ప్రభాతవార్త: అండర్ 14 జూనియర్ కబడ్డీ పోటీల్లో కారంపూడి మండలం సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌కు చెందిన చరణ్ టీం మొదటిస్థానం సాధించారు. బాలమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమ, మంగళ, బుధ వారాల్లో జరిగిన పల్నాడు రేంజ్ జోనల్ లెవల్‌లో రెంటచింతలలో జరిగిన కబడ్డీ పోటీల్లో 20 జట్లు పోటీ పడగా అందులో కారంపూడికి చెందిన సెయింట్ జాన్స్ పాఠశాల జట్టు మొదటిస్థానం సాధించడం సంతోషకరమైన విషయమని ఫాదర్ మర్రి అనిల్‌కుమార్, ప్రిన్సిపల్ బినోమ అన్నారు. ఈ సందర్భంగా ఫాదర్ అనిల్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఇప్పటికే పలు ఆటల పోటీల్లో మా పాఠశాల విద్యార్థులు మొదటిస్థానాలు సాధించారని గుర్తు చేశారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తున్నామన్నారు. విద్యలో మండలంలో ప్రథమస్థానం సాధించడంతోపాటు క్రీడల్లో కూడా జిల్లాలో ప్రథమ స్థానం సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ విజయానికి కృషి చేసిన పీఈటీ నేనావత్ శివకృష్ణ మాస్టర్, నందిని కృషిని కొనియాడారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.



## సింగరుట్ల ఆలయాన్ని సందర్శించిన ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ ఛైర్మన్

కారంపూడి, డిసెంబరు 10 ప్రభాతవార్త: శ్రీసింగరుట్ల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ ఛైర్మన్ డా॥ నూకసాని బాలాజీ అన్నారు. కారంపూడి మండలం పేటసన్నెగండ్ల గ్రామ శివారులోని ఈ ఆలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి సీహెచ్ శివనాగిరెడ్డి, ధర్మకర్త గుండాల శ్రీనివాసరావులు శాలువా కప్పి బాలాజీకి స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ పునః ప్రారంభం గురించి చర్చించారు. మ్యాచింగ్ కంట్రిబ్యూషన్‌కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. దేవాలయ పునఃప్రారంభ పనులు చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దారునాయక్, మండల నాయకులు పాల్గొన్నారు.



## కోటి సంతకాల సేకరణ విజయవంతం

### పల్నాడు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

నరసరావుపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త :: వైసీపీ రాష్ట్రవాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ సూపర్ హిట్ అయ్యిందని, కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకం అట్టర్ ప్లాప్ అయ్యిందంటూ పల్నాడు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ప్రారంభించిన కోటి సంతకాల సేకరణలో భాగంగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నరసరావుపేట నియోజకవర్గ ప్రజల నుంచి సేకరించిన 62,500 వినతి పత్రాలను జిల్లా కార్యాలయానికి తీసుకువెళ్లారు. బుధవారం స్థానిక గుంటూరు రోడ్డులోని వైసీపీ కార్యాలయం నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీగా పల్నాడు జిల్లా వైసీపీ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అద్భుతంగా జరిగిందన్నారు. నరసరావుపేట నియోజకవర్గం లోని 62,500 మంది నుంచి సంతకాల సేకరణ చేశామని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపమని ఈ రాష్ట్ర ప్రజల నుంచి కోటి సంతకాలు సేకరించానని, ఈ కార్యక్రమంలో వైసీపీకి ఓటు వేసిన వాళ్లే కాకుండా బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీకి చెందిన వారు కూడా సంతకాలు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు ఉచితంగా స్థలం ఇచ్చి బిల్డింగులు కట్టించి, వారికి హాస్పిటల్స్ ఇచ్చి, హాస్పిటల్స్ లో పనిచేసే వారికి రెండు సంవత్సరాలు జీతాలు ఇచ్చి వారికి ఈ రాష్ట్ర సంపదను కూటమి ప్రభుత్వం దోచిపెడుతుందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు ఎందుకు ఇంత అన్యాయం చేస్తున్నారని ప్రశ్నించారు. రెండేళ్లలో సుమారు 2, 60 ,000 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం అప్పు చేసిందని, మెడికల్ కళాశాలకు కావాల్సింది కేవలం 5000 కోట్లని సంవత్సరానికి 1000 కోట్లు ఖర్చు పెడితే సరిపోతుందన్నారు. మీకు ఇండస్ట్రీలిస్ట్ కావాలి తప్ప పేదవాళ్ల అభివృద్ధి పట్టదన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం వెంటనే ఆపాలని వైసీపీ తరఫున డిమాండ్ చేస్తున్నానని అన్నారు. ఈనెల 15 న పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి కూడా సంతకాలు చేసిన వినతి పత్రాలను పల్నాడు జిల్లా వైసీపీ కార్యాలయం నుంచి తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి తరలించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని తెలియజేశారు. పల్నాడు జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త పూనూరు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూవైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా కోటి 60 లక్షల సంతకాలు సేకరించారన్నారు. దీన్నిబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఎంత ప్రజా వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని చెప్పారు. విజయవాడ ధర్నా చౌక్ లో ప్రతిరోజు టీచర్లు, అంగన్వాడీలు, అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగస్తులు, డాక్టర్లు సైతం రోడ్డు మీదకు వచ్చి ధర్నాలు చేస్తున్నారన్నారు. ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఉద్యమ బాట పడుతున్నారని, దీన్ని బట్టి ఈ ప్రభుత్వపై ఎంత వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. వైఎస్. జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు కోసం, వారి చదువు కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలను తీసుకువచ్చి పేదలను డాక్టర్లుగా చేయాలని కలలు కన్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని వమ్ముచేసేందుకు మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు ధారా దత్తం చేయటానికి జీవో ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వల్ల నష్టపోయేది పేద, మధ్యతరగతి కుటుంబాలేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బంగారు పతకం సాధించిన ఎస్ ఎస్ అండ్ ఎన్ కళాశాల విద్యార్థి

నరసరావుపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త : : 23 వ జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో టైక్వాండో క్యోరుగి 63 కిలోల బరువు క్యాటగిరి ఈవెంట్ లో స్థానిక శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల విద్యార్థి రమావతు హనుమానాయక్ బంగారు పతకం సాదించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్. సుధీర్ బుధవారం వివరాలు తెలిపారు. ఈనెల 7న గుంటూరులోని ఎన్.టి.ఆర్ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 23 వ జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో రమావతు హనుమానాయక్ తన సత్తా చాటి బంగారు పతకం సాధించాదన్నారు. ఈ సందర్భంగా హనుమానాయక్ ను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా లు అభినందించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ వూటుకూరి అప్పారావు, బత్తుల మురళి, పాలకవర్గ సభ్యులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాససాయి, వ్యాయమ అధ్యాపకులు డాక్టర్ యక్కల మధుసూదనరావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, అభినందించారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వెనక్కు తీసుకోవాలి

## -వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

పొన్నూరు, డిసెంబర్ 10,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ డిమాండ్ చేశారు. కోటి సంతకాల సేకరణ ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రైవేటీకరణ నిర్ణయం బడాబాబులకు మేలు చేకూర్చేవిధంగానూ, పేద విద్యార్థులకు నష్టం చేకూర్చే విధంగా ఉందన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోకవర్గాల్లో కోటి సంతకాలను సేకరించడం జరిగిందన్నారు. కోటి సంతకాల కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాన్ని తెలియజేశారన్నారు. కోటి సంతకాలను గవర్నర్‌కు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, నాయకులు అమిరినేని సాంబశివరావు, దక్కుమళ్ళ రవి, షేక్ నాజర్, అమ్మిరెడ్డి, గేరా సంజీవ్, గోపి,మరియరాణి, రమేష్, షేక్ మౌలాలి, రుద్రపాటి ఆదిశేషు, షేక్ షర్మిల, వేముల మూర్తిరాజు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పంట వ్యర్థాలను తగులబెట్టొద్దు....



చేబ్రోలు(పొన్నూరు), డిసెంబర్ 10,ప్రభాతవార్త: పర్యావరణాన్ని పరిరక్షిస్తూ నేల సారాన్ని కాపాడాలంటే రైతులందరూ విధిగా పంట వ్యర్థాలను భూమిలో కలిదున్నాలని వ్యవసాయ సహాయ సంచాలకురాలు వి.రామకోటేశ్వరి సూచించారు. మండల కేంద్రమైన చేబ్రోలులో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామకోటేశ్వరి మాట్లాడుతూ భూసారాన్ని పెంచేందుకు ప్రతి రైతు విధిగా సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. ప్రాంతీయ పరిశోధనా కేంద్రం లాం శాస్త్రవేత్త మాట్లాడుతూ పంట అవశేషాలు కాల్చడం వల్ల భూమిలో ఉండాల్సిన కర్బన్ శాతం తగ్గిపోతుందన్నారు. నేలకు అవసరమైన పోషకాలు అందుబాటులో ఉండవని తెలిపారు. మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తక్కువ ధరకు విక్రయించుకోవద్దని, గిట్టుబాటు ధరకు రైతు సేవా కేంద్రాలలో విక్రయించుకోవాలని కోరారు. దళారుల చేతిలో మోసపోవద్దని రైతులను కోరారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ ఎం.మనోజ్, రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మానవ హక్కుల పట్ల అవగాహన అవసరం

పొన్నూరు, డిసెంబర్ 10,ప్రభాతవార్త: విద్యార్థులు మానవ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని రఘునాథ్ సూచించారు. స్థానిక లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సమస్యలు, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణాయుతంగా విద్యనభ్యసించాలని కోరారు.



విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువుకొని ఉన్నతులుగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు బేతాళ ఝాన్సీరాణి, గైడింగ్ లయన్ ఆకుల సాంబశివరావు, జోన్ ఛైర్మన్ నరసింహాచారి, లయన్స్ ఫ్రెండ్లీక్లబ్ వాకర్స్ అధ్యక్షుడు సీఎస్ఆర్కే శర్మ, కార్యదర్శి పెదపల్లి లక్ష్మణరావు, కోశాధికారి పబ్బిశెట్టి త్రినాథ్ గుప్త, కళాపరిషత్ అధ్యక్షుడు ఎస్.ఆంజనేయులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సేవలో జీడీసీఎమ్మెస్‌లు

### -జీడీసిఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు

పొన్నూరు, డిసెంబర్ 10,ప్రభాతవార్త: రైతుల సేవలో జీడీసిఎమ్మెస్‌లు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాయని జడీసీఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు అన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరపు అచ్చెన్నాయుడిని జీడీసీ ఛైర్మన్ల అధ్యక్షుడు వడ్రాణం హరిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్రాణం హరిబాబు మంత్రి అచ్చెన్నాయుడికి రైతుల సంక్షేమం కోసం చేస్తున్న సేవలను వివరించారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న పలు సంస్కరణలు, రైతులకు ఎరువులు ఎమ్మార్పీ ధరలకు అందుబాటులో ఉంచడం, పండించిన పంటను సమయానికి కొనుగోలు చేయడం వంటి ముఖ్య నిర్ణయాలపై మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా డీసీఎమ్మెస్‌లు రైతులకు విశేషమైన సేవలు అందిస్తున్నాయన్నారు. ధాన్యం కొనుగోలు చేసే విషయంలో ప్రత్యేక బాధ్యతతో పనిచేస్తున్నట్లు చెప్పారు. రైతు పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రాష్ట్ర రైతుల తరపున వడ్రాణం హరిబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర డీసీఎమ్మెస్‌ల ఉపాధ్యక్షుడు పశ్చిమగోదావరి చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, ప్రకాశం చైర్మన్ కాశిరెడ్డి, కృష్ణా జిల్లా చైర్మన్ బండి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలి

పొన్నూరు, డిసెంబర్ 10,ప్రభాతవార్త: మండలంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ కొండా వీర వెంకట సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మన్నవ గ్రామంలోని ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి పరిశీలించారు. ప్రస్తుతం స్క్రబ్ టైఫస్ వ్యాధి రాష్ట్రంలో, జిల్లాలో అక్కడక్కడ వ్యాపిస్తున్న నేపథ్యంలో ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దగ్గు, జలుబు, జ్వరం వచ్చినట్లయితే వైద్యశాలకు వచ్చే రోగులకు చికిత్స చేయించుకునేందుకు ఉన్న అవకాశాలను ఆయన పరిశీలించారు. వైద్యశాల పరిధిలో వ్యాధిపట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రాథమిక చికిత్స అనంతరం తగ్గకపోయినట్లయితే గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించాలన్నారు. వైద్యులు ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రత్యేకాధికారి వెంట ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు తదితరులున్నారు.




## మహిళా విభాగం అధ్యక్షురాలిగా మూకిరి అనీలకుమారి



పొన్నూరు, డిసెంబర్ 10,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన మూకిరి అనీలకుమారిని నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. వైకాపా ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేయడం, వార్డు కౌన్సిలర్ పనిచేసి ప్రజల్లో ఉండటంతో మహిళా అధ్యక్షురాలిగా నియమించారు. ఈ సందర్భంగా అనీలకుమారి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన కర్తవ్యాన్ని చిత్తశుద్ధి నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో తాను పాల్గొనడంతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొనే విధంగా చైతన్యపరుస్తానని చెప్పారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

పొన్నూరు, డిసెంబర్ 10,ప్రభాతవార్త: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని క్రాఫ్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ డి.అక్కయ్య సూచించారు. మండల పరిధిలోని మామిడాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతప్రభుత్వం చేపట్టిన వంద రోజుల ఇంటెన్సివ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా బుధవారం చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) ఆధ్వర్యంలో బాల వివాహ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి.అక్కయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ 18సంవత్సరాల లోపు పిల్లలకు శారీరక, మానసిక ఎదుగుదల ఉండదని,వారికి వివాహాలు చేస్తే అనేక ఇబ్బందులకు గురవుతారన్నారు. బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలన్నారు. బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే దగ్గరలోని గ్రామ పంచాయితీ అధికారికి కానీ, మహిళా పోలీసుకు గానీ, చైల్డ్ హెల్ప్‌లైన్ నెం.1098కి గానీ సమాచారం తెలియజేయాలన్నారు. అనంతరం విద్యార్థులచే బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు పవిత్ర, ఉపాధ్యాయులు, పాఠశాల బాల బాలికలు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



## ధాన్యం కొనుగోలులో మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడితే సహించేదిలేదు

బాపట్ల,డిసెంబర్10,ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలులో మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడితే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆర్ఎస్ కె లకు తెచ్చిన ధాన్యానికి(అక్నాలెడ్జ్మెంట్) ధ్రువీకరణ ఇవ్వకపోతే అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. రైతు సేవ కేంద్రాల ఇన్చార్జీలు నేరుగా మిల్లర్ యజమానులు లేదా కస్టోడియం అధికారులతో మాట్లాడాలన్నారు. గోనె సంచులు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. మిల్లర్లు ఇబ్బందులు పెట్టి తక్కువ ధరకు విక్రయించాలని ప్రయత్నిస్తే డెకాయ్ ఆపరేషన్ చేపడుతామన్నారు.



ప్రతి రైస్ మిల్లుకు మూడేసి సిసి కెమెరాలు అమర్చాలన్నారు. రైస్ మిల్లు ప్రధాన ద్వారం వద్ద ఒకటి, ధాన్యంలో తేమ గుర్తించే యంత్రాల వద్ద ఒకటి, మిల్లులు ధాన్యం మిల్లు ఆడే వద్ద మరొకటి సీసీ కెమెరా ఉంచాలన్నారు. ఆ కెమెరాల అంతర్జాలానికి అనుసంధానించి కలెక్టరేట్ కు లింక్ పంపాలన్నారు. గోనె సంచులు కొరత ఉందని ఫిర్యాదులు వస్తే క్షేత్రస్థాయి అధికారులే బాధ్యులన్నారు. కస్టోడియన్ అధికారులుకు ఇచ్చిన లాగిన్ వారి వద్దనే ఉండాలని, లేకుంటే తొలగిస్తామన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తగిన నగదు వారికి వచ్చేలా ట్రక్ షీట్ లో వివరాలను పొందుపరచాలన్నారు. ఆర్ఎస్ కె లలో సిబ్బంది అత్యంత చురుగ్గా పనిచేయాలన్నారు. ప్రతి వాహనానికి జిపిఎస్ ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, వ్యవసాయ శాఖ డిడి అన్నపూర్ణ, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీలక్ష్మీ, మార్క్ ఫెడ్ జిఎం కరుణశ్రీ, డివిజన్, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కులను పరిరక్షించాలి

రేపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:సమాజంలో మానవహక్కుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రేపల్లె మండల న్యాయ అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ చెన్ను నాగమల్లేశ్వరరావు అన్నారు.బుధవారం పట్టణంలోని శారద ఐటిఐ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవానికి కళాశాల కరస్పాండెంట్,కార్యదర్శి బడుగు వెంకటనారాయణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులపై అవగాహన కలిగిఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ,సమానత్వం,ఆరోగ్యం,విద్య వంటి సదుపాయాలు పొందాల్సి ఉండగా కొందరికి అవి అందటంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.1948 సంవత్సరం డిసెంబరు 10వ తేదీ ఏర్పడిన ఐక్యరాజ్య సమితి ఆ రోజును ప్రపంచ మానవ హక్కుల దినోత్సవంగా ప్రకటించిందన్నారు.ప్రతి వ్యక్తి బాధ్యతతో ప్రవర్తించాలని మానవ హక్కులను కాపాడుతూ ఇతరుల హక్కులను గౌరవించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ ఆర్.శ్రీనివాసరావు,ప్రిన్సిపాల్ శారద,జ్యోత్స్న,కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి మంద్రు ప్రసాద్,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విధులతోనే హక్కుల సాధన



రేపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:సక్రమంగా విధులను నిర్వహించినప్పుడే హక్కులు సాధించుకునేందుకు అవకాశం ఉంటుందని భౌతిక శాస్త్ర అధ్యాపకుడు ఎ.కోటేశ్వరరావు అన్నారు.బుధవారం స్థానిక అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవ సభకు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.నరసయ్య అధ్యక్షత వహించారు.రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు సుభాషిణి మాట్లాడుతూ మానవ సమాజంలో స్వేచ్ఛ,సమానత్వం,న్యాయం,భావ ప్రకటన అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఆంగ్ల అధ్యాపకుడు కె.బాలగురవయ్య మాట్లాడుతూ విద్యార్థులు మానవహక్కులను తెలుసుకుని తమ భవిష్యత్‌ను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అక్షిత, దత్త శ్రీ విష్ణువు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ ప్రశంసనీయం

రేపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:పేద విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేయడం సామాజిక స్ఫూర్తిలో ఒక భాగమని బాపట్ల జిల్లా ఎపిటిఎఫ్ శాఖ ప్రధాన కార్యదర్శి పి.డి.సోషలిజం అన్నారు.బుధవారం ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఎపిటిఎఫ్,వాకర్స్ క్లబ్ సంయుక్త సౌజన్యంతో రేపల్లెలోని ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు వ్యాయామ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం సహకారం లేకుండా అభ్యుదయ మార్గంలో ముందుకు సాగటం ఎవరికైనా కష్టమేనన్నారు. భావి భారత పౌరులను ఉన్నతంగా తీర్చిదిద్దుటలో ఎపిటిఎఫ్ వాకర్స్ క్లబ్ సహకారం ప్రశంసనీయమన్నారు. విద్యార్థులకు విశిష్టమైన వ్యాయామ శిక్షణ నేర్పిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీనరసింహను సోషలిజం అభినందించారు.డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వాకర్స్ క్లబ్ సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నదని చెప్పారు.గతంలో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణం పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఉత్తమ విద్యను అందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రేపల్లె కార్యాలయం మేనేజరు ఎం.హరిప్రసాద్,పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు జొన్నలగడ్డ సుబ్బారావు,వైఎస్ ప్రిన్సిపాల్ జయకుమార్,రాష్ట్ర కౌన్సిలర్ తేలప్రోలు శ్రీనివాసరావు,వై.సురేష్,జిపిఎస్‌వి ప్రసాదరావు,దోవా రవి,వెంకట్రావు, ఎం.శరశ్చంద్ర,కె.నరేష్, ఎన్.నాగమల్లేశ్వరరావు, వి.రాధాకృష్ణమూర్తి, వెంకటరమణ,దాతలు,వాకర్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## నేడు మండల పరిషత్ సమావేశం



భట్టి ప్రోలు(రేపల్లె), డిసెంబరు 10, ప్రభాతవార్త:మండల పరిషత్ సమావేశపు హాలులో గురువారం మధ్యాహ్నం 2.30 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఓ ఎస్.వెంకటరమణ బుధవారం తెలిపారు.ఈ సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలితకుమారి అధ్యక్షత వహిస్తారని ఆమె చెప్పారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రభుత్వ శాఖల అధికారులు, కార్యదర్శులు,ఎంపిటిసిలు,జడ్పీటిసి,సర్పంచ్‌లు విధిగా హాజరు కావాలని వెంకటరమణ కోరారు.

## ప్రజాసంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసిన ప్రభుత్వం

రేపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వ్యవసాయ,విద్య,వైద్య రంగాలను నిర్వీర్యం చేసిందని వైసీపి రాష్ట్ర అధికార ప్రతినిధి,వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు విమర్శించారు.బుధవారం భట్టి ప్రోలు మండలంలోని అద్దేపల్లిలో కోటి సంతకాల సేకరణ ముగింపు కార్యక్రమం జరిగింది.తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్,డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలో 62 వేల 37 సంతకాలు సేకరించామన్నారు.చుండూరు మండలంలో 15,758 సంతకాలు,కొల్లూరు మండలంలో 12 వేల 737 సంతకాలు,భట్టి ప్రోలు మండలంలో 11,184 సంతకాలు,అమృతలూరు మండలంలో 12 వేల 58 సంతకాలు,వేమూరు మండలంలో 10 వేల 246 సంతకాలు సేకరించామని ఆయన వివరించారు.రాష్ట్రంలో పూర్తయిన మెడికల్ కశాశాలలు కూటమి ప్రభుత్వానికి కనిపించటంలేదని వీరు దివ్యాంగుల పెన్షన్‌కు అర్హులని అశోక్‌బాబు ఎద్దేవా చేశారు.అనంతరం బాపట్ల పట్టణంలోని వైఎస్ఆర్పీ కార్యాలయంలో సంతకాల బండిల్స్‌ను అందజేసేందుకు అద్దేపల్లి నుంచి తరలివెళ్ళారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు సామాజిక దృక్పథం కలిగివుండాలి

నగరం,డిసెంబర్10,ప్రభాతవార్త:ప్రతి విద్యార్థులు సామాజిక దృకపథం కలిగివుండాలని శ్రీవెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ అండ్ ప్రిన్సిపల్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి అన్నారు.బుధవారం స్థానిక శ్రీవెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో విద్యార్థులకు డిపెన్స్ అకాడమి విద్యార్థులకు దుస్తులను పంపిణిచేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ వాతావరణంలో ఉంటూ కృషి,పట్టుదల అంకితభావం ఉంటే విద్యార్థులు ఎదైనా సాందిచవచ్చని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పిజికల్ ట్రైనింగ్ ,అర్థమెటిక్ రీజనింగ్ పై అవగాహన కలిగివున్నట్లయితే ఉద్యోగఅవకాశాలు ఎక్కువుగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంటర్మీడియట్ ఇన్‌చార్జీ ప్రిన్సిపల్ నాయుడు రెడ్డి,సూపరడెంట్ పి.అమరేష్,ఫిజికల్ డైరెక్టర్ సాంబమూర్తి,వి.సు బ్రమణ్యం,విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.



## నియోజకవర్గంలో 20 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం

### రూ.10 కోట్ల రూపాయల నిధులు మంజూరు

బాపట్ల,డిసెంబర్10,ప్రభాతవార్త:బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి,నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచే విధంగా,మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా తాను పనిచేస్తానని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. బాపట్ల నియోజకవర్గంలో అందమైన రహదారులు రూపుదిద్దుకోబోతున్నాయి.స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 20 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు . రోడ్ల నిర్మాణానికి సుమారు 10 కోట్ల రూపాయల నిధులు వీటి కోసం మంజూరు చేయడం జరిగిందన్నారు. బాపట్ల నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి తాను చేసిన ప్రతిపాదనలను వెంటనే ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. నిధుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.. కర్లపాలెం మండలం నాగరాజు పాలెం రహదారికి ఒక కోటి 78 లక్షలు, పొన్నూరు చందోలు జడవల్లిని కలిపే రహదారి నిర్మాణానికి ఒక కోటి 47 లక్షలు, రేపల్లె ఖాజీ పాలెం ఆర్ బి రోడ్డు నుండి కొత్తపాలెం వయా పరిశావారి పాలెం రోడ్డుకు ఒక కోటి 27 లక్షల నిధులు మంజూరు అయ్యాయన్నారు. అదే విధంగా తారకరామా ఎస్టీ కాలనీ నుండి కర్లపాలెం ఎం.వి.రాజుపాలెం రోడ్డుకు ఒక కోటి 43 లక్షలు, గణపవరం ఆర్ బి రోడ్డును కలుపుతూ కర్లపాలెం దండుబాట రోడ్డుకు 99 లక్షలు, పెదగొల్లపాలెం నుండి గణపవరం మీదుగా నక్కల వారి పాలెం రోడ్డుకు 60 లక్షలు, పెదపులుగువారి పాలెం ఆర్ బి రోడ్డు నుండి మర్రి కట్టవ జడ్పీ రోడ్డుకు 42 లక్షలు, జాతీయ రహదారిని కలిపే కొండుభోట్లపాలెం రోడ్డుకు 11 లక్షలు, జాతీయ రహదారిని కలిపే సుబ్బారెడ్డి పాలెం రోడ్డుకు 91లక్షలు, నర్సాయపాలెం నుండి పైలబాట రోడ్డుకు 52 లక్షలు మంజూరయ్యాయన్నారు.రోడ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయడం జరుగుతుందని ఆయనన తెలిపారు.



## తల్లిదండ్రులను హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు

బాపట్ల,డిసెంబర్10,ప్రభాతవార్త: నేరస్థులకు న్యాయస్థానంలో శిక్ష పడినప్పుడే బాధితులకు నిజమైన న్యాయం జరిగినట్లు అవుతుందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పికట్ల గ్రామంలో 2024 సంవత్సరం డిసెంబర్ 14న పాగోలు కిరణ్ చంద్ర (45 సంవత్సరాలు) తన తల్లిదండ్రులను అత్యంత క్రూరంగా హత్య చేశాడన్నారు. బాపట్ల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బాపట్ల 4వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కె. శ్యామ్ బాబు నిందితుడికి జీవిత ఖైదు మరియు రూ.10,000 జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారన్నారు,అప్పికట్ల గ్రామానికి చెందిన నిందితుడు పాగోలు కిరణ్ చంద్రకు వివాహం అయి, చీరాలలోని పోస్టాఫీసులో పనిచేస్తూ జీవనం సాగించేవాడు. నిందితుడికి ఒక అక్క ఉంది. నిందితుడి తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేసి రిటైర్ అయ్యి పెన్షన్ పొందుతున్నాడన్నారు. పెన్షన్ వచ్చిన ప్రతిసారి నిందితుడు డబ్బులు ఇవ్వాలని గొడవ పెట్టేవాడు.



తల్లిదండ్రుల ఆస్తిని తనకు రాయక, తన అక్కకు లేదా ఆమె పిల్లలకు రాసేస్తారేమో అన్న అనుమానంతో తరచూ గొడవలు చేసి, "ఇవ్వకపోతే చంపేస్తా" అని బెదిరించేవాడని ఆయన తెలిపారు. ఈ మేరకు అనుమానంతో అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో నిందితుడు పాగోలు కిరణ్ చంద్ర తన తల్లిదండ్రులు పాగోలు విజయ భాస్కర్ (74 సంవత్సరాలు), పాగోలు వెంకట సాయి కుమారి (71 సంవత్సరాలు), ఆస్తిని తన పేరున రాయమని అడిగినప్పుడు వారు తదనంతరం రాసిస్తామని చెప్పడంతో కోపావేశానికి లోనై, రోకలి బండతో విచక్షణ రహితంగా కొట్టి అత్యంత కిరాతకంగా హత్య చేశాడన్నారు. అనంతరం అక్కడి నుండి పారిపోయాడని తెలిపారు. మృతుల కుమార్తె మునిపల్లి లోక కల్యాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. శ్రీనివాసులు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ బి.హరికృష్ణ కేసు దర్యాప్తు ప్రారంభించి, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తరువాత బాధ్యతలు స్వీకరించిన సీఐ కొండవీటి శ్రీనివాసరావు భౌతిక సాక్షాదారాల నిపుణుల నివేదికను సేకరించి కేసు దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిపై చార్జ్‌షీట్ దాఖలు చేశారన్నారు.కోర్టులో విచారణకు బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు పర్యవేక్షణలో రూరల్ సీఐ కొండవీటి శ్రీనివాసరావు, ఎస్ఐ ఎం. శ్రీనివాసులు, కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ ఈశ్వరరావు, రూరల్ కోర్టు హెడ్ కానిస్టేబుల్ జి.శివయ్య లు సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా సాక్ష్యం చెప్పేలా తర్ఫీదు చేసి, కోర్టుకు సమయానికి హాజరు పరిచారన్నారుర.

ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.శ్రీనివాసరావు గారు బలమైన వాదనలు వినిపించి నిందితుడి నేరాన్ని తగిన సాక్షాదారాలతో నిరూపించారు. బాపట్ల అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కె. శ్యామ్ బాబు నిందితుడు పాగోలు కిరణ్ చంద్రకు ..జీవిత ఖైదు మరియు రూ.10,000 జరిమానా.. విధిస్తూ డిసెంబర్ 10 బుధవారం తీర్పు వెలువరించడం జరిగిందన్నారు. నేరం జరిగిన సంవత్సరం లోపే నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన రూరల్ సీఐ కొండవీటి శ్రీనివాసరావు, ఎస్ఐ ఎం. శ్రీనివాసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. శ్రీనివాసరావు కోర్టు లైజనింగ్ సిబ్బంది, కోర్టు హెడ్ కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు. న్యాయస్థానాలు కఠినమైన శిక్షలు విధించినప్పుడే ఇలాంటి నేరాలు తగ్గుతాయని, నేరాలకు పాల్పడాలనుకునే వారి మనసులో భయం ఏర్పడుతుందని తెలిపారు.

## తుఫాన్ బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది




చెరుకుపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త : తుఫాను బాధితులను ప్రభుత్వం అన్ని రకాల ఆదుకుంటుందని కావూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మండవ తాతాజీ అన్నారు. బుధవారం కావూరు గ్రామంలోని ఎస్టీ కాలనీలో ముంతా తుఫాన్ రిలీఫ్ కిడ్స్ ను సిఫార్డు సంస్థ తరఫున ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరచిందని వాటిని ఎస్టీలంతా అవగాహన ద్వారా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు స్థానికులు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ

చెరుకుపల్లి ,నవంబర్ 10, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలిగి ఉండడం ద్వారా తమ జీవితాలను పరిపూర్ణమైన జీవిత కాలంగా మలుచుకోవచ్చని శ్రీ అయ్యప్ప దీక్షపరులు రాధా గురుస్వామి అన్నారు. బుధవారం రావూరి శివ నాగేశ్వరరావు సునీత దంపతులు శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో చెరుకుపల్లి శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయావరణలో అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం భవాని స్వాములకు, అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు చద్ది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు కందుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ వరకు స్వాములకు ఆలయంలో సద్ది కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమంలో స్వాములందరు పాల్గొని చద్ది స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చెరుకుపల్లి గుల్లపల్లి ఆరంబాక గ్రామంలోని పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభాకరరావు సేవలు చిరస్మరణీయం

రేపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:స్వచ్ఛంద సంస్థల సేవా కార్యక్రమాలతో పాటు 20 సంవత్సరాలుగా న్యాయవాదిగా కొనసాగుతూ అకాల మరణం చెందిన అడుసుమల్లి ప్రభాకరరావు చిరస్మరణీయుడని సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల అన్నారు.బుధవారం రేపల్లె బార్ అసోసియేషన్ హాలులో స్వర్గీయ ప్రభాకరరావు చిత్రపటాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త,ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు,గాంధీ గ్రామీణాభివృద్ధి సంస్థ సిఫార్డు,స్వచ్ఛంద సంస్థల కో ఆర్డినేటర్‌గా ప్రభాకరరావు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గీతాశ్రీ సాయివాణి,రేపల్లె రెడ్ క్రాస్ బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య,రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వి.గిరిధర్,ప్రధాన కార్యదర్శి యు.శ్రీనివాసరావు,సీనియర్ న్యాయవాది కేసన రామస్వామి,కేసన గోపాలరావు,సయ్యద్ కరీముల్లా, ధూళిపాళ్ళ వాసు, సాంబశివరావు,శ్రీకాంత్ ఫణి సాహిత్య,తుంగల ప్రసన్న, పి.నాగేశ్వరరావు,జి.వెంకటేశ్వరరావు,పద్మజ,సౌజన్య,న్యాయవాదులు, గుమాస్తాలు, కోర్టు సిబ్బంది,రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.



## విత్తనాలను శుద్ధి చేసుకోవాలి

రేపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:విత్తనాల ఎంపికలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని రేపల్లె మండల వ్యవసాయశాఖ అధికారి మహేష్‌బాబు చెప్పారు.బుధవారం మండలంలోని చాట్రగడ్డ,కామరాజుగడ్డ గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విత్తన శుద్ధి కోసం ట్రైకోడెర్మావిరిడి మందు 10 గ్రాముల వంతున కిలో మినుము,పెసర విత్తనాలకు వినియోగించాలన్నారు.ఈ కార్యక్రమంలో భువనేశ్వరి,రైతులు పాల్గొన్నారు.



## సామాజిక స్వరం... పుస్తకావిష్కరణ

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 10,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై బుధవారం కళావిపంచి అధ్యక్షులు బొప్పన నరసింహారావు హైదరాబాద్ ఆధ్వర్యంలో కళాసారథి నూతలపాటి సాంబయ్య రచించిన కవితా స్రవంతి సామాజిక స్వరం పుస్తకావిష్కరణ సభ జరిగింది.సభాధ్యక్షులుగా పూర్వ అదనపు కార్యదర్శి లా డిపార్ట్‌మెంట్ ఏపి సచివాలయం లంకా లక్ష్మీనారాయణ,పుస్తక సమీక్షకు ప్రముఖ



కవి,సాహితీవిశ్లేషకులు బీరం సుందరరావు, గౌరవాతిథిగా ఏపి బార్ కౌన్సిల్ మెంబర్ వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి,ఆత్మీయ అతిథిగా కవి,రచయిత,నాటకకర్త డాక్టర్ కె.వి.వేణు,విశ్రాంతి ప్రొఫెసర్ డాక్టర్ వాసిరెడ్డి సత్యనారాయణ వరప్రసాద్,రామరాజు ఫౌండేషన్ డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు,పొనూ ్నరు కళాపరిషత్ అధ్యక్షులు సూరపనేని ఆంజనేయులు నాయుడు పాల్గొన్నారు.తొలుత ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్ నాటక పరిషత్ అధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు,అతిథులు నూతలపాటి సాంబయ్య రచించిన కవితా స్రవంతి సామాజిక స్వరం పుస్తకాన్ని ఆవిష్కరించారు.బీరం సుందరరావు పుస్తక సమీక్ష చేస్తూ సమాజంలోని అనేక రుగ్మతలకు పరిష్కార దిశగా సామాజిక స్వరం కవితల రూపంలో ప్రత్యేకంగా రైతు పడే బాధలకు కళ్ళకు కట్టినట్లుగా ఈ పుస్తకంలో ఆవిష్కరించారు.అనంతరం శ్రీరమణ కళానిలయం,గుంటూరు నిర్వహణలో సుఖమంచి కోటేశ్వరరావు రచనకు,పొగర్తి నాగేశ్వరరావు దర్శకత్వం వహించిన మాతృత్వం నాటిక చక్కటి సందేశాన్ని అందించి,ప్రేక్షకులను ఆకట్టుకుంది.మల్లికార్జునరావు,భాగి శివశంకరశాస్త్రి,జె.రాధాకృష్ణ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## అనుమతి లేకుండా నాటిన పొగాకు పైరు పీకి వేయించిన టాస్కో ఫోర్స్ టీం

పెదనందిపాడుడిసెంబర్10(ప్రభాతవార్త)పెదనందిపాడుమండలంవరగాని ,గోగులమూడి గ్రామాలలో బుధవారం నల్లబర్లీ పొగాకు నాటుతున్నారు అని సమాచారం తెలుసు కొన్న మండల టాస్కోఫోర్స్ టీం అయినా తహసిల్దార్ హేనప్రియ. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ మధు పవన్. మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం. రెవిన్యూ సిబ్బంది యుద్ధ ప్రతిపాదికపై ఆ పొలాలను సందర్శించి వారు నాటుతున్న పొగాకు మొక్కలను స్వాధీన పరుచుకున్నారు. రైతులు 740 జీవో నెంబర్ ను అతిక్రమించి నల్లబర్లీ పొగాకు సాగు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని అదే విధంగా తెల్లబర్లీ పొగాకు వేసుకుంటే ఖచ్చితంగా బాండ్ చూపించి నాటుకోవాలని టాస్క్ ఫోర్స్ చైర్మన్ హేనప్రియ రైతులకు తెలియజేశారు. రైతులందరూ



ప్రభుత్వాన్ని సహకరించి నల్లబర్లీ సాగును మానుకొని ప్రత్యామ్నేయ పంటలు గా మొక్కజొన్న. శెనగ పైరులు వేసుకోవాలని ఎంఏఓ.ఐసుబ్రహ్మణ్యం రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అభిద్అలీ.వీఆర్వో అనిల్.వి ఏ ఏ లు పాల్గొన్నారు.

## మానవ హక్కులు వర్ధిల్లాలి ర్యాలీ

అమరావతి:డిసెంబర్ 10ప్రభాతవార్త. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం అమరావతి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అమరావతి మండల తహసిల్దార్



డానియల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పల్లోటి జూనియర్ కాలేజీ నుండి ప్రారంభమై గాంధీ బొమ్మ సెంటర్ నుండి తిరిగి గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ వరకు మానవ హక్కుల వర్ధిల్లాలి భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి మహిళలపై, దళితులపై , అణగారిన వర్గాలపై జరుగుతున్న అత్యాచారాలు, హింసలకు, దోపిడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పల్లోటి కాలేజ్ డైరెక్టర్ ఫాదర్ బెజ్జం కిషోర్ రాజ్. అమరావతి ఎస్సై రాజశేఖర్. సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో, సిస్టర్ డియానా, సిస్టర్ స్మిత, లక్ష ్మణ్ సంస్థ సిబ్బంది పల్లోటి జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు అగస్తిన్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

## జి సి కె వి ఎన్ డిగ్రీ కళాశాలలో విజేతలకు అభినందన

గుంటూరు విద్య డిసెంబర్ 10 ప్రభాతవార్త: గుంటూరు స్థానిక సంగడి గుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాలలో జరిగిన వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థులకు అభినందన కార్యక్రమం జరిగినది. శ్రీ సత్య సాయి విద్యాసంస్థలు ఆంధ్రప్రదేశ్ వారు



సెప్టెంబర్ 18న రాష్ట్రస్థాయిలో " శ్రీ సత్య సాయి బాబా వారి శతవర్ష జన్మదిన వేడుకలలో " భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాల విద్యార్థులు " ప్రపంచంలో పరివర్తన రావాలంటే ముందు నీలో మార్పు రావాలి" అనే అంశంపై ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలో జరిగిన వ్యాసరచన పోటీలలో సమితి స్థాయి మరియు జిల్లాస్థాయిలలో బహుమతులు సాధించినారు. . ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన విజేతలకు అభినందన కార్యక్రమం కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ అధ్యక్షత వహించినారు. ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు విజేతలను అధ్యక్షులను పరిచయం చేసినారు.

## జాతీయ అనుసంధాన భాష హిందీ

గుంటూరు విద్య డిసెంబర్ 10 (ప్రభాతవార్త): జాతీయ అనుసంధాన భాష హిందీ విద్యార్థి దశలో నేర్చుకుంటే దేశం మొత్తంలో ఎక్కడైనా రాణించవచ్చని వార్ధ హిందీ విశ్వవిద్యాలయం ఉభయ తెలుగు రాష్ట్రాల బాధ్యులు కోట ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక నగరపాలెం ప్రజ్ఞ పాఠశాల హైస్కూల్ విద్యార్థులకు హిందీ భాష ఫండమెంటల్ గ్రామర్ 4 రోజుల వర్క్ షాప్ ప్రారంభించారు. ఈ



సందర్భంగా రాష్ట్ర భాషా ప్రచార సమితి (వార్ధ) బాధ్యులు ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో 17 హిందీ విశ్వవిద్యాలయాలు ఉంటే వార్ధ విశ్వవిద్యాలయం అతిపెద్దదిగా యూజీసీ గుర్తింపు పొందిందన్నారు. మాతృభాష బాగా నేర్చుకున్న వారికి హిందీ నేర్చుకోవడం సులభంగా మారుతుందన్నారు. హై స్కూల్ స్థాయిలో వార్ధా విశ్వవిద్యాలయం సర్టిఫికెట్ డిప్లమో డిగ్రీ కోర్సులు ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని చెప్పారు. పాఠశాల కరస్పాండెంట్ నాయుడు వక్కాణ్ మాట్లాడుతూ పాఠిక సంవత్సరాలుగా పైగా తమ పాఠశాల ద్వారా పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా హిందీ, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో ప్రత్యేక మ్యాడ్యూల్స్ రూపొందించుకోవడంతో పాటు అబాకస్, వేదిక్ మ్యాథమెటిక్స్ సబ్జెక్టులలో ప్రత్యేక శిక్షణ ద్వారా ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో హిందీ ప్రచారక్ బదరీ నారాయణ, పాఠశాల డైరెక్టర్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## సేంద్రీయ సహజ వ్యవసాయంపై అవగాహన

గుంటూరు విద్య డిసెంబర్ 10 (ప్రభాతవార్త): వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ విశ్వవిద్యాలయం లోని ఎన్ఎస్ఎస్ విభాగం రేమల్లెపాడు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం మూడవ రోజున గ్రామ రైతులకు సేంద్రియ, సహజ వ్యవసాయంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం, లాం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా++ యోగేంద్ర కుమార్, సీనియర్ సైంటిస్ట్ డా++ గంగాదేవి హాజరయ్యారు. రైతులు సేంద్రియ వ్యవసాయం చేయడం ద్వారా పర్యావరణం కలుషితం కాకుండా కాపాడవచ్చని, ఖర్చులు తగ్గించి లాభాలను పెంచవచ్చని అన్నారు.రసాయన అవశేషాలు లేని



ఆహారాన్ని అందించవచ్చని వివరించారు. అనంతరం గ్రామంలోని ఎంపియుపి స్కూల్ విద్యార్థులకు "మై డ్రీమ్ ఇండియా" అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సొసైటీ చైర్మన్ కృష్ణారావు, విబివిటియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా++వ ఎల్ జె భక్త సింగ్, ఎంపి యుపి స్కూల్ టీచర్ శ్రీధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాల గజిటెడ్ అధికారుల అసోసియేషన్ గుంటూరు జిల్లా నూతన కార్యవర్గం

గుంటూరు విద్య డిసెంబర్ 10 (ప్రభాతవార్త) : మాల గెజిటెడ్ అధికారుల అసోసియేషన్, (మాల్ గోవా) గుంటూరు జిల్లా సాధారణ సమావేశం స్థానిక ఏసీ లా కాలేజీలో రాష్ట్ర అధ్యక్షులు జంగం విజయానంద్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో, సంఘ నియమావళి ప్రకారం, సభ్యులందరూ



చురుకుగా పాల్గొని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఏకగ్రీవంగా గుంటూరు జిల్లా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడమైనట్లు ఎన్నికల అధికారి రాష్ట్ర సెక్రటరీ జనరల్ పాలపాటి రామకృష్ణ ప్రకటించారు. అధ్యక్షులుగా నీలం ప్రకాష్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్గా కూచిపూడి నెహ్రూ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ గా బామ ప్రవీణ్ కుమార్, జనరల్ సెక్రెటరీగా చెరుకూరి జాన్ మాణిక్యరావు, ఉపాధ్యక్షులుగా దాసరి కోటయ్య, పుల్లగూర శామ్యూల్ పాల్, కర్రి సుధాకర్, తమలపాకుల బుల్లయ్యలు ఎన్నికైనట్లు పేర్కొన్నారు. జాయింట్ సెక్రెటరి గుంటి ప్రకాష్ ,పచ్చల కుమార్ రాజా ,బెజ్జం రవికుమార్, ఎద్దు రత్నరాజు, ట్రెజరర్ గా కాలే వెంకటేశ్వర్లు, ఉమెన్ సెక్రెటరీగా కొమ్మర్ల రూఫస్ రాణి, నీలం రమణ, తెనాలి జోష్ మేరీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా గౌతం ప్రసన్న, పి . నమ్మరత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన,అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,డిసెంబర్10,ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి తారురోడ్లు వేసి అనుసంధానం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గంలోని అందుగుల కొత్తపాలెం గ్రామం వద్ద రూ.15.83 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పనుల పురోగతిని,పనుల



నాణ్యతను అధికారులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామానికి రోడ్లు వేసి మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామాలు స్వయం సంవృద్ధి గ్రామాలుగా అభివృద్ధి చెందుతాయని ప్రభుత్వం భారీ నిధులు కేటాయి స్తుందన్నారు. రోడ్లు,బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం ద్వారా రైతులు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడం సులభతరం అవుతుందని చెప్పారు. అందుగుల కొత్తపాలెం,పాతనాగిరెడ్డిపల్లె మధ్య ఉన్న బ్రిడ్జితో పాటు పువ్వాడ వద్ద నిర్మిస్తున్న మరో బ్రిడ్జితో ప్రకాశం,పల్నాడు జిల్లాలు అనుసంధానం పెరుగుతుందని తద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో విధ్వంసం,వినాశనం తప్ప అభివృద్ధి ఏమీ జరగలేదన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశ్రీనురాయల్,కూటమినాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



గుంటూరు వెస్ట్, డిసెంబర్ 10, ప్రభాతవార్త: మంగళగిరిలోని ఆరవ పోలీస్ బెటాలియన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిసెంబర్ 16వ తేదీన పోలీస్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలను అందించే కార్యక్రమంలో పాల్గొననున్నందున అక్కడి ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ వకూల్ జిందాల్, డీఐజీ సత్యేష్ బాబు, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలిసి పరిశీలించారు. సభా వేదిక ఏర్పాటు చేసే స్థలాలు, ఇతర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు జిల్లా కలెక్టర్ సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ ఎస్పి నాగేష్ బాబు, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీనివాసమూర్తి, ఎంటీఎంసీ కమిషనర్ ఆలీం భాష , మంగళగిరి తహశీల్దార్ దినేష్ రాఘవేంద్ర, తదితర అధికారులు పాల్గొన్నారు.

## వైద్య రంగానికి అగ్ర తాంబూలం

### ముగ్గురికి రూ.1.58 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

### గుంటూరు తూర్పులో ఇప్పటి వరకు రూ.7 కోట్లు పంపిణీ : తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు వెస్ట్, డిసెంబర్ 10,ప్రభాతవార్త: రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అగ్ర తాంబూలమిస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో రూ.1.58 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.



గుంటూర తూర్పు నియోజకవర్గానికి చెందిన మేకా శాంతకుమారి, తమన్నా సుజాత, గుంటి సంధ్యారాణి అనారోగ్యానికి గురై ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స పొందారు. వీరు నిరుపేదలు కావడంతో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరయ్యాయి. లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ పేదల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తున్నామని వెల్లడించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.7 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ అందించామని తెలిపారు. ఏ ఒక్కరికీ వైద్య సేవలు దూరం కాకూడదనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. వైద్య రంగానికి వేల కోట్ల రూపాయలు కేటాయించి ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి సంజీవనిగా ఉన్న గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో అన్ని విభాగాల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం, దాతల సాయంతో ఆధునిక పరికరాలను సమకూర్చామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏ సమయంలోనైనా ప్రజలు తనను సంప్రదించవచ్చని సూచించారు. కార్యక్రమంలో అగస్త్యేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గాలి సతీష్, ఆంధ్రప్రదేశ్ మైనారిటీ కమిషన్ డైరెక్టర్ పఠన్ జమీర్, డివిజన్ అధ్యక్షులు బ్రహ్మసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దాసును సన్మానించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్.

క్రోసూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త: క్రోసూరు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం క్రోసూరు కి చెందిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానరబుల్ చైర్మన్ సేవారత్న గార్లపాటి దాసు ను తెలంగాణ రాష్ట్రం



ఖమ్మం జిల్లా కల్లూరు లో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ ఫౌండర్ డాక్టర్ శ్రీమతి ఎనుముల రుక్మిణి. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ ప్రెసిడెంట్ డాక్టర్ తేళ్లూరి చిన్నయేసు. గార్లపాటి దాసును శాలువాతో సన్మానించి మోమెంట్ అందించినారు. ఈ సందర్భంగా గార్లపాటి దాసు మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం రోజున నన్ను సన్మానించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో నన్నేపాగ ప్రశాంతి. లిల్లీ టీచర్ తానంకి చార్లెస్. నల్లమోతు రామారావు పాల్గొన్నారు.

## క్రోసూరు ఐసిడిఎస్ కార్యాలయ మార్పుపై ఎమ్మెల్యేకు వినతి

అచ్చంపేట డిసెంబర్ 10 (ప్రభాతవార్త): క్రోసూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ప్రస్తుతం ఉన్న



75 తాళ్లూరు నుంచి క్రోసూరు మండల కేంద్రానికి మార్చాల్సిందిగా అభ్యర్థిస్తూ, పౌర మానవ హక్కుల స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కార్యదర్శి చిర్రా రాజేష్ కుమార్ బుధవారం ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ, క్రోసూరు మండల ప్రజలు, అంగన్వాడీ సిబ్బంది అందరికీ సౌకర్యంగా ఉండేందుకు ప్రాజెక్ట్ కార్యాలయం తప్పనిసరిగా మండల కేంద్రంలోనే ఉండాలన్నారు. అక్కడే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ, ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి, అవసరమైన ఆదేశాలు జారీ చేసే దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ కన్స్యూమర్ స్టేట్ వైస్ చైర్మన్ రాంబాబు పాల్గొన్నారు.

## క్రీడాపోటీలన్ను ప్రారంభించిన అత్తిమల్ల, ఏటుకూరి.

పెదకూరపాడు డిసెంబర్ 10 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా మాణిక్యాలను రాష్ట్రస్థాయి కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి ప్రోత్సహించి వారికి ఆర్థికంగా ఊతమిచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న పెదకూరపాడు జి ఆర్ సి ఆర్ కె శ్రీచైతన్య పాఠశాల మరోమారు రాష్ట్ర స్థాయి పోటీలు బుధవారం ప్రారంభించారు. టిడిపి జిల్లా కార్యదర్శి





అర్తిమల రమేష్, మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య చేతుల మీదుగా జ్యోతి ప్రద్వాలను చేసి క్రీడల ప్రారంభించారు. 12వరకు నియోజకవర్గ కేంద్రం పెదకూరపాడు జి ఆర్ సి ఆర్ కే శ్రీచైతన్య పాఠశాలలో రాష్ట్ర స్థాయి అండర్20 క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గుత్తా కవిత, రాము తెలిపారు . రాష్ట్ర స్థాయి వాలీబాల్ పురుషుల విభాగంలో మందడి శివరామ కాళిబాబు మెమోరియల్ వారి సహకారంతో డై నైట్ పోటీలు నిర్వహిస్తున్నామని అండర్20 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో రాయపూడి పాపయ్యవెంకటసుబ్బమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు పురుష, మహిళల విభాగంలో నిర్వహిస్తున్నా మన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ పురుష విభాగంలో తూములూరి ఆదినారాయణ మెమోరియల్ ఆధ్వర్యంలో పోటీలు ఉంటాయన్నారు. క్రీడల్లో పాల్గొని సత్తా చాటిన జట్లకు నగదు బహుమతులతోపాటూ షీల్డ్ అందిస్తున్నామన్నారు. క్రీడల్లో ప్రత్యేక ప్రదర్శన చేసిన వారికి వ్యక్తిగత బహుమతులు అందిస్తామన్నారు. వివిధ జిల్లాల నుండి వచ్చే క్రీడాకారులకు జి ఆర్ సి ఆర్ కే శ్రీ చైతన్య పాఠశాల తరపున ప్రత్యేక వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. మొదటిరోజు విజయవంతంగా పోటీలు జరిగాయి.

## వ్యక్తులు కాదు.. తెలుగుదేశం పార్టీ ముఖ్యం - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు వెస్ట్, డిసెంబర్ 10,ప్రభాతవార్త: గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 18వ డివిజన్ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కమిటీ, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూతెలుగుదేశం పార్టీని వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా ప్రజాసేవ కోసమే ఎంచుకున్నామని, ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. గుర్తింపుకోసం, సంపాదన కోసం రాజకీయాల్లోకి వస్తే ఎక్కువ కాలం నిలబడలేరన్నారు. కార్యకర్తలు నేరుగా నా వద్దకు రాలేకపోతే నేను వాళ్లింటికే వస్తాను. ఒక మెసేజ్ పెడితే చాలు" అని భరోసా ఇచ్చారు. పార్టీ ఆఫీస్, తన ఫోన్ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.ప్రతి కార్యకర్త సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునే వాతావరణం ఉండాలని తెలిపారు. పార్టీ కోసం, కార్యకర్తల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం పనిచేయాలని తెలిపారు."పదవి శాశ్వతం కాదు.. కానీ పార్టీ కోసం చేసిన పని మాత్రమే శాశ్వతం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి వ్యాఖ్యానించారు. ఎలక్షన్ వచ్చినప్పుడే కాదు, ఎలక్షన్ తరువాత కూడా పనిచేసేవారే నిజమైన టీడీపీ కార్యకర్తలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని మరింత బలపరచాలని కోరారు.

## మహిళా గ్రీవెన్స్ కు వచ్చిన ప్రజా సమస్యలు పరిష్కరించాలని పోలీసులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశాలు

గుంటూరు వెస్ట్, డిసెంబర్ 10,ప్రభాతవార్త: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి "కార్యకర్తలతో ముఖాముఖి" కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు డివిజన్ల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి



తీసుకురాగా, వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అదే విధంగా మహిళా గ్రీవెన్స్ కు వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అరండల్ పేట, నగరంపాలెం సీఐలకు సూచిస్తూ, గ్రీవెన్స్ కు వచ్చిన సంబంధిత అర్జీలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బృందావన్ గార్డెన్స్, గెలాక్సీ బార్ రోడ్లలో విస్తరణ పనులు చేపడుతునప్పుడు ప్రజల ఆస్తులకు ఎక్కువ నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, 43వ వార్డు మెయిన్ డ్రైన్ విస్తరణ, వేళాంగిణీ నగర్ 1వ లైన్ లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, అలాగే 36వ డివిజన్ లోని చాకలికుంటను ఆక్రమణల నుంచి రక్షి ంచేందుకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని సిటీ ప్లానర్ రాంబాబును ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష ్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

## మహిళలపై డిజిటల్.. ..హింసను వ్యతిరేకించండి...

### హోప్ విన్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ షామాసుల్తానా

గుంటూరు వెస్ట్, డిసెంబర్ 10 ప్రభాతవార్త : దేశంలో మహిళలపై పెరిగిపోతున్న డిజిటల్ హింసను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని హోప్ విన్ హాస్పిటల్ వ్యవస్థాపకులు, డిజిటల్ హింస వ్యతిరేక ర్యాలీ కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ షామాసుల్తానా అన్నారు. బుధవారం ఉదయం స్థానిక నాజ్ సెంటర్ నుండి హిందూ కళాశాల కూడలి వరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరుశాఖ, ప్రసూతి మరియు గైనకాలజికల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలపై డిజిటల్ హింసకు వ్యతిరేకంగా





నిర్వహించిన ర్యాలీలో ఆమె సమన్వయకర్తగా వ్యవహరించి మాట్లాడారు. భారతదేశం మహిళలను ఎంతో గౌరవించే దేశమని ప్రపంచ దేశాలలో ఎంతో పేరు ఉందని, అయితే నేడు డిజిటల్ మీడియాలో మహిళలపై వస్తున్న ట్రోలింగ్స్, పోస్టింగ్స్ మహిళలను కించపరిచేగా అగౌరపరిచేవిగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ నేపథ్యంలో తమ సంస్థలు డిజిటల్ హింసకు వ్యతిరేకంగా పోస్టర్, వ్యాస రచన వంటి వివిధ పోటీలను నవంబర్ 25వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు నిర్వహించామన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈనెల 13వ తేదీన గుంటూరులోని జీఎంఎ హాల్లో ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అంద అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి సేవకుమార్ మాట్లాడుతూ మనదేశంలో డిజిటల్ హింసబాగా పెరిగిపోయిందని ,ఆ ప్రభావం సమాజంపై పడుతోందన్నారు .కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి డిజిటల్ హింసపై ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చి కఠినంగా అమలు చేయాలన్నారు .ప్రసూతి మరియు గైనికలాజికల్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరుగుతున్న వివిధ రకాల హింసల నియంత్రణ, నిరోధంకు పాలకులు దృష్టి సారించాలన్నారు. ర్యాలీ నాజ్ సెంటర్లో ప్రారంభమై ప్రభుత్వ మహిళా కళాశాల, ఏసీ కళాశాల మీదుగా హిందూ కళాశాల కూడలి వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు , వైద్యులు డిజిటల్ హింసను వ్యతిరేకించండి, స్త్రీలను గౌరవించండి, భారతీయ సంస్కృతిని కాపాడండి వంటి నినాదాలు చేశారు. కార్యక్రమములో ఐఎంఏ గుంటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ బి. సాయికృష్ణ ,డాక్టర్ బి. బి .అప్పారావు గైనకాలజిస్టులుడాక్టర్ ఎస్. రాజకుమారి, డాక్టర్ అనిత, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పి ఎన్ ఎస్ హరిత ,మలినేని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, హోప్ విన్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా మహిళా మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షురాలిగా డాక్టర్ శనక్కాయల రాధా మాధవి

గుంటూరు విద్య డిసెంబర్ 10 : భారతీయ జనతా మహిళా మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షురాలిగా డాక్టర్ సెనగల రారా మాధవి నియమిస్తూ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు నియామక పత్రం అందజేశారు.ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ డాక్టర్



మాధవి సమర్థవంతమైన నాయకత్వాన్ని అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాము అని తెలిపారు. మహిళల సంక్షేమం, భద్రత, సాధికారతపై బిజెపి తీసుకుంటున్న కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో మాధవి ముందుండాలి అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపరాణి మాట్లాడుతూ మహిళల భాగస్వామ్యాన్ని పెంచడంలో, వారికి రాజకీయ అవగాహన కల్పించడంలో మహిళా మోర్చా కీలక పాత్ర పోషిస్తుంది. బిజెపి సీనియర్ నాయకులు కొత్తూరు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ డాక్టర్ మాధవి గారు సేవాభావం, క్రమశిక్షణ, ప్రజల మధ్య ఉన్న అనుభవంతో మహిళా మోర్చాను కొత్త దిశలో నడిపిస్తారు అని అభినందించారు. నూతనంగా నియమితులైన జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శనక్కాయల రాధా మాధవి మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ఈ బాధ్యతను నా శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తాను. మహిళల సమస్యలను పార్టీ వేదికగా వెలుగులోకి తీసుకువస్తూ, మహిళా మోర్చాను జిల్లాలో బలంగా విస్తరింప జేస్తాను అని తెలిపారు. ఈకార్యక్రమంలో తులసి రామచంద్ర ప్రభు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ సుబ్బారావు, నాగమల్లేశ్వరి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాస్, బజరంగ్ రామకృష్ణ, జిల్లా కార్యదర్శి కె. నారాయణరెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి దుర్గా భవాని, కోలా రేణుక, మూడో మండల మహిళా అధ్యక్షురాలు బెహరా గాయత్రి, మాజీ కార్పొరేటర్ శ్రావణకుమారి, చావలి పద్మ, రావూరి లక్ష్మి ్మ, విమలాదేవి, కే. రేణుక, కే. విజయలక్ష్మి ్మ, వాణి త్రిపురమల్లు, కే. శ్రీదుర్గా తదితర మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడువాయిలో ప్రజల వద్దకు ప్రవీణ్ - 100 రోజులు : 100 గ్రామాలు"

అచ్చంపేట, డిసెంబర్ 10 (ప్రభాతవార్త): అచ్చంపేట మడలం తాడువాయి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద డిసెంబర్ 11, 2025 (గురువారం) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు"ప్రజల వద్దకు ప్రవీణ్ : 100 రోజులు – 100 గ్రామాలు" కార్యక్రమం నిర్వహించబడనుంది.గ్రామ ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు మరియు అభివృద్ధి సూచనలు నేరుగా తెలియజేసేందుకు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## కేకే ని మర్యాదపూర్వకంగా కలిసిన పమిడిపాటి శీను



పెదకూరపాడు డిసెంబర్ 10 ప్రభాతవార్త: జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన కళ్యాణం శివ శ్రీనివాసరావు కే,కే ని జనసేన పార్టీ జిల్లా నాయకులు డేగల లక్ష ్మణ్,పమిడిపాటి శ్రీను, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టెపోగు వీరబ్రహ్మం,పమిడిపాటి రవి,కటారి రాజు,కటారి రత్నబాబు,కటారి పవన్ కళ్యాణ్,తోట వీరయ్య,పేరేచర్ల రాజ,తదితర జనసైనికులలు పాల్గొన్నారు.

## పెదకూరపాడు నియోజకవర్గంలో కోటి సంతకాల ప్రతుల్ని జిల్లా కేంద్రానికి పంపిన మాజీ ఎమ్మెల్యే నంబూరు



క్రోసూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త : పెదకూరపాడు నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుండి సేకరించిన సంతకాల ప్రతులను జిల్లా కేంద్రానికి పంపిస్తున్నామని మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు తెలిపారు. బుధవారం క్రోసూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంతకాన్ని డిజిటలైజ్ చేసి నేడు నియోజకవర్గ కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి పంపించినట్లు అన్నారు. మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో పాటు సీనియర్ నాయకులు పక్కాల సూరిబాబు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

10-12Pg9_10-12Pg5.qxd 10/Dec/25 10:01 PM Page 1



# ఇండిగో సంక్షోభంపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం




## డిజిసిఏ తీరును తప్పుబట్టిన ధర్మాసనం

## తక్షణపరిహారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశం


**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఇండిగో ఎయిర్‌లైన్ సంక్షోభంపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, డిజిసిఏ తీరును తప్పుబట్టింది. విమానాల రద్దు, జాప్యాన్ని తీవ్రమైన సంక్షోభంగా పేర్కొన్న కోర్టు ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇండిగో విమానాల రద్దుతో ప్రభావితమైన ప్రయాణికులకు తక్షణ పరిహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వేలాదివిమానాలరద్దుతో ప్రభావితమైన ప్రయాణికులకు ఉపశమనం, రీఫండ్స్ కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఢిల్లీ హైకోర్టు బుధవారం విచారించింది. విమానాల రద్దుతో ప్రయాణికులకు అసౌకర్యం కలిగించడమే కాకుండా ఆర్థిక వ్యవస్థకు కూడా హాని కలిగించాయని కోర్టుపేర్కొంది. టికెట్ల ధరలను అడ్డగోలుగా ఇతర ఎయిర్‌లైన్స్ కంపెనీలు ఎలా పెంచుతాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ ధర్మాసనం ప్రశ్నించింది. ఎఫ్‌డిటిఎల్ నిబంధనల అమలులో జాప్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల దేశవ్యాప్తంగా రెండువేలకుపైగా విమానాలు రద్దు కావడంతో 40వేలకు మందికిపైగా ప్రయాణికులు చిక్కుకుపోయారని ధర్మాసనం పేర్కొంది. ప్రయాణికుల భద్రతలో రాజీపడకూడదని పైలట్ అలసట ప్రమాదాన్ని పెంచుతుందని, నియంత్రణ సంస్థలు ముందస్తు చర్యలు తీసుకొని ఉండాల్సిందని కోర్టు వ్యాఖ్యానించింది. ఇండిగో విమానాల రద్దు తర్వాత ఇతర ఎయిర్‌లైన్ కంపెనీలు చార్జీలను 40వేలకుపైగా పెంచడంపై కోర్టు అసంతృప్తిని వ్యక్తంచేసింది. నాలుగు, ఐదువేలకు లభించే విమాన టికెట్ల ధరలు ఇప్పుడు పెరిగాయని ఈ ఛార్జీలు 39వేల వరకు ఎలా పెరుగుతాయని కోర్టు ప్రశ్నించింది. ప్రస్తుత డిజిసిఏ మార్గదర్శకాలు, భారత ఎయిర్‌లైన్స్ చట్టం ప్రకారం ప్రభావితమైన ప్రయాణికు లందరికీ పూర్తి పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. విమానాల రద్దుకు సంబంధించి మాత్రమే కాకుండా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. డిజిసిఏ తరఫు న్యాయవాదులు ఈ విషయంలో ఇండిగోకు నోటీసులు జారీచేశారని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇండిగో సంస్థ తప్పుకు క్షమాపణలు చెప్పిందని పరిస్థితిని సరిదిద్దుతామని హామీ ఇచ్చిందని కేంద్రం పేర్కొంది. ఈ కేసు తుదిపరి విచారణ జనవరి 22న జరుగుతుందనితెలిపింది. ప్రస్తుతం ఇండిగో గురించి ఏమీ చెప్పలేమని పరిహారం విషయంలో ఆదేశాలు పాటించాలని చెప్పింది. కమిటీ దర్యాప్తు జనవరి 22 నాటికి పూర్తయితే నివేదికను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఇండిగో తరఫున సందీప్ సేథి విచారణకు హాజరయ్యారు. ఫ్లయిట్ రోస్టర్ కారణంగా పరిస్థితి తలెత్తలేదని చాలా కారణాలున్నాయని తెలిపారు.

డిసెంబర్ 5న సంక్షోభం సాంకేతిక లోపంతో సహా అనేక కారణాలతో ఈ పరిస్థితి ఎదురైందనిచెప్పగా, ప్రస్తుతం 90శాతం సామర్థ్యంతో విమానాలు నడుస్తున్నాయని సేథీ కోర్టుకు తెలిపారు. ఈ అంశంపై విచారణ జరుగుతుందని, విమానాల సేవలను తిరిగి ప్రారంభం కావడం సంతోషమేనన్న కోర్టు వారం పాటు ఇబ్బందులు పడ్డ ప్రయాణీకుల గురించి ఆలోచించాలని పరిహారం చెల్లించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని తాము ఇంకా ఆదేశాలు గురించి ప్రస్తావించలేదని కానీ, పరిహారం చెల్లింపు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఇండిగోను ఆదేశించింది.



# అమెరికన్ల ఓట్లకోసం రూటుమార్చిన ట్రంప్!

**పెన్సిల్వేనియా, డిసెంబరు 10:** అంతర్జాతీయంగా తీవ్రమైన టారిఫ్‌యుద్ధాలు, వివాదాస్పద వ్యాఖ్యలతో నిత్యం వార్తల్లో ఉండే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు సొంత దేశ ప్రజల సమస్యలపై దృష్టి సారించారు. అమెరికాలో అధిక ధరలు, పెరుగుతున్న జీవన వ్యయం ఓటర్లను తీవ్రంగా వేధిస్తుండటంతో, ఆయన తన వ్యూహాన్ని మార్చుకున్నారు. మంగళవారం కీలకమైన స్వింగ్ స్టేట్ అయిన పెన్సిల్వేనియాలో తక్కువ ధరలు, ఎక్కువ జీతాలు అనే నినాదంతో భారీర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ట్రంప్ మాట్లాడుతూ ధరల తగ్గింపుపై కొత్త హామీలు ఇవ్వకుండా తన హయాంలో పెట్రోల్ ధరలు తగ్గాయని, ట్రిలియన్ల కొద్దీ పెట్టుబడులు వచ్చాయని, ఉద్యోగాలు సృష్టించామని పాత విషయాలనే మళ్ళీ ప్రస్తావించారు. తన ప్రసంగంలో మాజీఅధ్యక్షుడు జో బైడెన్‌ను, డెమొక్రాట్లను తీవ్రంగా విమర్శించారు. అయితే, కొన్ని రోజుల క్రితం అందుబాటు ధరలు అనేది డెమొక్రాట్ల కుంభకోణం అని వ్యాఖ్యానించిన ట్రంప్, ఇప్పుడు అమెరికాను మళ్లీ చౌకగా మారుద్దాం అని నినదించడం గమనార్హం. వచ్చే ఏడాది ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రిపబ్లికన్ పార్టీలో ఆందోళన కనిపిస్తోంది. ఇటీవలి కొన్ని ఎన్నికల్లో అఫర్డబిలిటీ నినాదంతో డెమొక్రాట్లు పుంజుకోవడం, పలు సర్వేలలో ట్రంప్ పనితీరుపై వ్యతిరేకత వ్యక్తమవుతుండటం ఈ మార్పుకు కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. హౌస్‌లో రిపబ్లికన్లకు స్వల్ప మెజారిటీ మాత్రమే ఉండటంతో, ప్రజల ఆర్థిక సమస్యలపై దృష్టి పెట్టకపోతే నష్టం తప్పదని సొంత పార్టీ నేతలే హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ట్రంప్ కొన్ని కొత్త హామీలు ఇచ్చారు. టారిఫ్ డివిడెండ్ చెక్ కింద చాలామంది అమెరికన్లకు 2,000 డాలర్లు చెల్లిస్తామని, కొత్తగా పుట్టిన పిల్లల కోసం 1,000 డాలర్లతో ట్రంప్ అకౌంట్ ప్రారంభిస్తామని ప్రకటించారు. టారిఫ్ యుద్ధం వల్ల నష్టపోయిన రైతులకు 12 బిలియన్ డాలర్లు పంపిణీ చేస్తామని తెలిపారు.



## రాహుల్‌జర్మనీ పర్యటనపై బిజెపి విమర్శలకు ప్రియాంక కౌంటర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబరు 15వ తేదీ నుంచి జర్మనీలో పర్యటించనున్న క్రమంలో బిజెపి నేతలు విమర్శల దాడి షురూచేసారు. రాహుల్ గాంధీ లీడర్ ఆఫ్ పర్యటన్ అయినట్లు బిజెపి ఆరోపించింది. ఆ వ్యాఖ్యలకు ఇవాళ రాహుల్ గాంధీ సోదరి ప్రియాంకా గాంధీ కౌంటర్ఇచ్చారు. ప్రతిపక్ష నేత గురించి ఎందుకు అడుగుతున్నారని, ప్రధాని మోడీ తన సగంపనిదినాలను దేశంబయటే గుడుపుతున్నట్లు ప్రియాంకా ఆరోపించారు. డిసెంబరు 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాహుల్ గాంధీ జర్మనీలో భారతీయులతో భేటీకానున్నారు. జర్మనీ మంత్రుల్ని కూడా ఆయన కలవనున్నారు. రాహుల్ ఈజ్ ఎల్‌వోపీ అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ అని బిజెపి పేర్కొన్నది. విదేశీ నాయకుడు తన నచ్చిన అంశాన్ని చేస్తున్నారని, విదేశీ టూరుకు వెళ్తున్నారని, శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబరు 19వ తేదీ వరకు ఉన్నాయని, కానీ రాహుల్ గాంధీ మాత్రం డిసెంబరు 15 నుంచి 20 వరకు జర్మనీకి వెళ్తున్నట్లు బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల సమయంలోనూ రాహుల్ విదేశాల్లో ఉన్నారని, జంగిల్ సఫారీ చేసినట్లు ఆరోపించారు. రాహుల్ గాంధీపై వస్తున్న విమర్శల గురించి అడిగిన సమయంలో ప్రియాంకాగాంధీ స్పందించారు. దేశం బయటే తన సగందినాలను ప్రధాని మోడీ గడిపేస్తున్నారని, మరి ప్రతిపక్ష నేతపై ఎందుకు ప్రశ్నలు వేస్తున్నారని ప్రియాంకా అన్నారు.

# హెచ్1బి వీసా అపాయింట్‌మెంట్ల వాయిదా!




**వాషింగ్టన్, డిసెంబరు 10:** అమెరికా వెళ్లాలనుకునే భారతీయ హెచ్1బీ వీసా దరఖాస్తుదారులకు ఊహించని అడ్డంకి ఎదురైంది. అమెరికా ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సోషల్ మీడియా తనిఖీల విధానం కారణంగా, భారత్‌లో అనేక వీసా అపాయింట్‌మెంట్లు వచ్చే ఏడాదికి వాయిదా పడ్డాయి. ఈ మార్పులపై భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం రాత్రి దరఖాస్తుదారులకు కీలక సూచనలు జారీ చేసింది. వీసా అపాయింట్‌మెంట్ తేదీ మార్చబడినట్లు మీకు ఈమెయిల్ వచ్చి ఉంటే, కొత్త తేదీలో మాత్రమే హాజరు కావాలని రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ఒకవేళ ఎవరైనా పాత తేదీలో ఇంటర్వ్యూ కోసం వస్తే, వారిని కాన్సులేట్‌లోకి అనుమతించబోమని హెచ్చరించింది. డిసెంబర్ మధ్య నుంచి చివరి వరకు జరగాల్సిన అనేక ఇంటర్వ్యూలు వచ్చే ఏడాది మార్చి నెలకు మార్చబడ్డాయి. కొత్త నిబంధనల ప్రకారం హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ప్రొఫైల్స్ ప్రైవసీ సెట్టింగులను పబ్లిక్‌గా మార్చుకోవాల్సి ఉంటుంది. ఈ నెల 15 నుంచి అధికారులు వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను సమీక్షించి, జాతీయ భద్రతకు ముప్పు కలిగించే వారిని గుర్తిస్తారు. "ప్రతి వీసా మంజూరు ప్రక్రియ ఒక జాతీయ భద్రతా నిర్ణయంచి" అని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది. ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెచ్1బీ వీసా ప్రోగ్రామ్‌పై నిఘా పెరిగింది. నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులకు ప్రాథమిక మార్గమైన ఈ వీసాపై ఇప్పటికే అనేక ఆంక్షలు విధించారు. గతంలో హెచ్1బీ వీసాలపై 100,000 డాలర్ల రుసుము విధించడం, 19 దేశాల నుంచి గ్రీన్ కార్డ్ దరఖాస్తులను నిలిపివేయడం వంటి చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే.

# కేన్సర్ చికిత్సలో సరికొత్త అద్భుతం

## వెలుగులు విరజిమ్మే గ్లోక్యాస్ 9 ప్రోటీన్ అన్వేషణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** జన్యు సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ చికిత్సలో సరికొత్త ఆశలు రేకెత్తిస్తూ భారత శాస్త్రవేత్తలు ఒక అద్భుత ఆవిష్కరణ చేశారు. జన్యు సవరణ జీన్ ఎడిటింగ్ చేస్తున్నప్పుడు వెలుగును విరజిమ్మే గ్లోక్యాస్9 అనే ఒక ప్రత్యేక క్రిస్పర్ ప్రోటీన్‌ను అభివృద్ధి చేశారు. కోల్‌కతాలోని బోస్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు ఈ ఘనత సాధించినట్లు కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. సాధారణంగా క్రిస్పర్‌క్యాస్9 టెక్నాలజీ ద్వారా డిఎన్‌ఎను కత్తిరించి, సరిచేయడం సాధ్యమే. కానీ, ఈ ప్రక్రియను జీవించి ఉన్న కణాల్లో ప్రత్యక్షంగా చూడటం ఇప్పటివరకు సాధ్యపడలేదు. కణాలను నాశనం చేస్తేనే ఆ ప్రక్రియను గమనించగలిగేవారు. ఈ సమస్యను అధిగమించేందుకు బోస్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ బసుదేబ్ మాజి నేతృత్వంలోని బృందం గ్లోక్యాస్9ను రూపొందించింది. సముద్ర గర్భంలోని రొయ్యల ప్రోటీన్ల నుంచి సేకరించిన నానోలూసిఫెరేజ్ అనే ఎంజైమ్‌ను క్యాస్9తో కలపడం ద్వారా దీనిని సృష్టించారు. జన్యు సవరణ సమయంలో ఈ ప్రోటీన్ మిణుకుమిణుకుమంటూ వెలుగును వెదజల్లుతుంది. ఈ కొత్త ప్రోటీన్ సాయంతో, కణాలకు హాని కలగకుండానే జన్యు సవరణ ప్రక్రియను శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా పర్యవేక్షించవచ్చు. అంతేకాకుండా, సాధారణ క్యాస్9 ఎంజైమ్‌తో పోలిస్తే గ్లోక్యాస్9 అధిక ఉష్ణోగ్రతల వద్ద కూడా స్థిరంగా పనిచేస్తుందని పరిశోధకులు గుర్తించారు. ఇది జన్యు చికిత్సల విజయవంతానికి ఎంతో కీలకం. ముఖ్యంగా సికిల్ సెల్ ఎనీమియా, కండరాల క్షీణత వంటి వ్యాధులకు కారణమైన జన్యు లోపాలను సరిచేసే హెచ్‌డిఆర్ (హోమోలజీ డైరెక్టెడ్ రిపేర్) ప్రక్రియ కచ్చితత్వాన్ని ఇది గణనీయంగా పెంచుతుంది. ఈ పరిశోధన వివరాలు ఆంగేవాంటె కెమీ ఇంటర్నేషనల్ ఎడిషన్ అనే అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈ టెక్నాలజీని మొక్కలపై కూడా ప్రయోగించవచ్చని, పంటల అభివృద్ధిలో సురక్షితమైన మార్పులకు ఇది దోహదపడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

# 100 కోట్లమంది చిన్నారులపై లైంగిక వేధింపులు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రపంచవ్యాప్తంగా 2023 సంవత్సరంలో 15 యేళ్ల వయసు దాటిన వంద కోట్ల మందికిపైగా చిన్నారులు లైంగిక వేధింపులకు గురైనట్లు ద లాన్సెట్ జర్నల్ తన నివేదికలో పేర్కొన్నది. ఇక సుమారు 60 కోట్ల మంది అమ్మాయిలు తమ రహస్య భాగస్వామి చేతిలో హింసకు గురైనట్లు ద లాన్సెట్ జర్నల్ తన రిపోర్టులో వెల్లడించింది. రహస్య భాగస్వామి హింస, లైంగిక వేధింపుల కేసులు ఎక్కువగా ఆఫ్రికా, దక్షిణాసియా దేశాల్లో నమోదు అవుతున్నట్లు గుర్తించారు. ఈ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యల ఆధారంగాకూడా నిర్ధారణకువచ్చారు. ఆఖండాల్లో ఎక్కువ హెచ్ఐవితో పాటు ఇతర దీర్ఘకాలిక వ్యాధులు నమోదు అవుతున్నట్లు పరిశోధకులు వెల్లడించారు. 15 యేళ్ల దాటిన మహిళలపై ఇండియాలో రహస్య భాగస్వాముల హింస సుమారు 23 శాతం ఉన్నట్లు తేల్చారు. 15 ఏళ్లు దాటిన సుమారు 30 శాతం మంది మహిళలు, 13 శాతం మంది పురుషులు తమ చిన్నతనంలో లైంగిక వేధింపులకు గురైనట్లు స్టడీలో తెలిపారు. గ్లోబల్ బర్డన్ ఆఫ్ డిసీజెస్( జీబిడి) స్టడీ 2023 నివేదికలో ఉన్న డేటా ఆధారంగా పరిశోధకులు ఈ అంచనా వేశారు. రహస్య భాగస్వామి వల్ల కలిగిన వేధింపులతో ఎక్కువ శాతం మంది డిప్రెషన్‌కు లోనవుతున్నట్లు గుర్తించారు. చిన్నతనంలో లైంగిక వేధింపులకు గురైనవారిలో మానసిక ఆరోగ్యం దెబ్బతింటున్నదని నివేదికలో తెలిపారు.

# తన ప్రెస్ సెక్రటరీ అందాలను ప్రశంసించిన ట్రంప్



**పెన్సిల్వేనియా, డిసెంబరు 10:** వైట్‌హౌజ్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లివిట్ అందానికి మళ్లీ ఫిదా అయ్యారు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్. తాజాగా పెన్సిల్వేనియాలో జరిగిన ఓ సభలో ప్రసంగిస్తూ కరోలిన్ అందాన్ని తెగ పొగిడేశారు. 79 ఏళ్ల ట్రంప్ మాట్లాడుతూ 28 ఏళ్ల కరోలిన్ పెదవుల్ని మెషీన్‌గన్‌తో పోల్చేశారు. ఆర్థిక ఎజెండా గురించి సభలో ప్రసంగిస్తూ అకస్మాత్తుగా తన స్పీచ్‌ను మార్చేశారు. ఈ సభకు వైట్‌హౌజ్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ కూడా వచ్చిందని ట్రంప్ తన అభిమానుల్ని ఉత్తేజపరిచారు. ఆ జోరులోనే కరోలిన్ అందాన్ని ఆకాశానికెత్తేశారు. మన సూపర్‌స్టార్ కూడా ఈ మీటింగ్‌కు వచ్చిందని, నిజంగా ఆమె గ్రేట్ కదా అంటూ పబ్లిక్‌ను ఉద్దేశించి ట్రంప్ అన్నారు. గతంలోనూ కరోలిన్ అందాలను పొగిడిన ట్రంప్ ఈసారి కూడా తనదైన స్టయిల్‌లో పంచ్‌లు వేశారు. ఆమె భౌతిక అందాన్ని తెగ కీర్తించారు. టీవీ ఛానళ్లకు వెళ్లినప్పుడు కరోలిన్ తన వాదనలతో ప్రేక్షకుల్ని కట్టిపడేస్తుందని, ఆమె అందమైన ముఖం, ఆమె అందమైన పెదవులు మెషీన్‌గన్‌లా ఉన్నాయని ట్రంప్ అన్నారు. కరోలిన్ నిర్భయంగా వాదిస్తుందని, ఎందుకంటే మన విధానాలను ఆమె సూటిగా చెప్పేస్తుందన్నారు. ఆగస్టులో న్యూస్‌మ్యాక్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోకూడా కరోలిన్ బ్యూటీపై టెప్టింగ్ రీతిలో ట్రంప్ మాట్లాడేశారు. అదే ఆ ముఖం.. ఆదే ఆ బ్రెయిన్ అవే ఆ పెదవులు వాటి కదలికలు అవి మెషీన్‌గన్‌లా కదులుతాయని ట్రంప్ ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇంతకన్నా ఉత్తమ ప్రెస్ సెక్రటరీ ఇంకెవరికి ఉంటుందని తెలిపారు. ట్రంప్ మొదటి పాలన సమయంలో అసిస్టెంట్ ప్రెస్ సెక్రటరీగా 2019 నుంచి 2021 వరకు లివియట్ పనిచేశారు. న్యూహ్యాంప్‌షైర్‌కు చెందిన ఆమె రియల్ ఎస్టేట్ డెవలపర్ నికోలస్ రిక్కోను పెళ్లాడింది. ఎన్నికల్లో ఓడిన ఆమె మళ్లీ జనవరిలో వైట్‌హౌజ్‌లో ప్రెస్ కార్యదర్శిగా చేరింది.

# సంక్షిప్తంగా..

## రైలు టికెట్లు మన దేశంలోనే తక్కువ: అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** అభివృద్ధి చెందిన దేశాలు, పొరుగుదేశాలతో పోలిస్తే భారత్‌లోనే రైలు టికెట్ ధరలు తక్కువగా ఉన్నాయని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. వీటి ధరలు తక్కువగా ఉంచేందుకు గతేడాది రూ.60 వేల కోట్లు సబ్సిడీ అందించామన్నారు. వయోవృద్ధులకు రైలు టికెట్ రాయితీని పునరుద్ధరించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అని కాంగ్రెస్ ఎంపి ఎంకె విష్ణుప్రసాద్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రైల్వేమంత్రి ఈ సమాధానమిచ్చారు. పొరుగు దేశాలతో పోలిస్తే మనదగ్గర రైలు టికెట్ ధరలు చాలా అందుబాటులో ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాల ధరల్లో ఇవి అయిదు నుంచి పదిశాతం మాత్రమే. గతేడాది దాదాపు రూ.60వేల కోట్లు రాయితీల కోసం అందించాం. తద్వారా ప్రయాణికుల టికెట్ ధరలు అందుబాటులో ఉన్నాయి అని రైల్వే మంత్రి వివరణ ఇచ్చారు.

## వీర్‌సావర్కర్ అవార్డు తిరస్కరించిన శశిథరూర్!



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ వీర్ సావర్కర్ పేరిట ఏర్పాటు చేసిన అవార్డును తిరస్కరించారు. ఓ ఎన్జీవో సంస్థ ప్రకటించిన ఈ పురస్కారాన్ని స్వీకరించేందుకు ఆయన నిరాకరించారు. హైరేంజ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (హెచ్ఆర్‌డీఎస్) అనే ఎన్జీవో వీర్ సావర్కర్ ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ అవార్డు 2025ను ఏర్పాటు చేసింది. తొలి పురస్కారానికి థరూర్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించింది. అయితే, ఈ విషయంపై థరూర్ స్పందిస్తూ అవార్డు స్వరూపం, దానిని అందిస్తున్న సంస్థ లేదా ఇతర వివరాలపై ఎలాంటి స్పష్టత లేదని తెలిపారు. అందువల్ల, కార్యక్రమానికి హాజరయ్యే లేదా అవార్డును స్వీకరించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. తన అనుమతి లేకుండా తన పేరును ప్రకటించడం నిర్వాహకుల బాధ్యతారాహిత్యమని ఆయన విమర్శించారు. ఈ అవార్డు గురించి తనకు నిన్న కేరళలో ఉండగా మీడియా ద్వారానే తెలిసిందని అన్నారు.

## హలసూరు ఆలయంలో ఇకపై వివాహాలు బంద్!

**బెంగళూరు, డిసెంబరు 10:** వివాహ క్రతువుతో వేల జంటలను కలిపిన బెంగళూరులోని ఓ ప్రముఖ ఆలయం సంచలన నిర్ణయం తీసుకుంది. ఆలయంలో ఇకపై వివాహాలు చేయకూడదని అధికారులు, అర్చకులు నిర్ణయించారు. వివాహం చేసుకున్న జంటలు కొన్ని రోజులకే విడాకులు తీసుకోవడం, తప్పుడు పత్రాలతో పెళ్లి చేసుకోవడం వల్ల కోర్టుల్లో కేసులు ఇటీవల కాలంలో పెరుగుతున్నాయని చెప్పారు. దీంతో వారి వివాహం జరిపించిన అర్చకులు విచారణ కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోయారు. ఆలయంలో నిత్య పూజల కన్నా కోర్టులకు వెళ్లడమే ఎక్కువవుతోందని అర్చకులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలోనే ఇకపై పెళ్లిళ్ల జరపకూడదని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

## లీజుకు తీసుకున్న గనిలో రూ.50 లక్షల వజ్రం లభ్యం

**భోపాల్, డిసెంబరు 10:** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఇద్దరు స్నేహితుల తలరాతను ఓ వజ్రం రాత్రికి రాత్రే మార్చేసింది. మధ్యప్రదేశ్‌లోని పన్నా జిల్లాలో వారు లీజుకు తీసుకున్న గనిలో జరిపిన తవ్వకాల్లో ఏకంగా రూ.50 లక్షల విలువైన వజ్రం లభించింది. ఈ అదృష్టం సతీశ్ ఖాతిక్ (24), సాజిద్ మొహమ్మద్ (23) అనే యువకులను వరించింది. పన్నాలోని రాణిగంజ్‌కు చెందిన సతీశ్ మాంసం దుకాణం నడుపుతుండగా, సాజిద్ పండ్ల వ్యాపారం చేస్తున్నాడు. సుమారు 20 రోజుల క్రితం ఓ చిన్న గనిని లీజుకు తీసుకుని తవ్వకాలు ప్రారంభించారు. తవ్వకాలు చేస్తుండగా ఓ మెరిసేరాయి వారి కంటపడింది. దానిని వెంటనే స్థానిక డైమండ్ అధికారికి అప్పగించారు. అధికారులు దాన్ని పరిశీలించి, అది 15.34 క్యారెట్ల నాణ్యమైన వజ్రమని నిర్ధారించారు. మార్కెట్‌లో దీని విలువ రూ.50 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు.

## లిథువేనియాలో నేషనల్ ఎమర్జెన్సీ తెచ్చిన బెలూన్లు

**విలినియస్, డిసెంబరు10:** బెలారస్ ప్రయోగిస్తున్న వాతావరణ బెలూన్ల వల్ల లిథువేనియాలో నేషనల్ ఎమర్జెన్సీ ప్రకటించింది. ఇందులో భాగంగా పోలీసులు, భద్రతా బలగాలతో పాటు సైన్యం కూడా సరిహద్దు ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తుందని ఆ దేశాధ్యక్షుడు తెలిపారు. ఈ సమయంలో పార్లమెంట్ నుంచి వచ్చే అదనపు హక్కుల ద్వారా సైన్యం అనుమానాస్పద ప్రదేశాల్లో సోదాలు నిర్వహించడం, నిబంధనలు ఉల్లంఘించిన వారిని అదుపులోకి తీసుకోవడం వంటి చర్యలు చేపడుతుంది. పౌరులపై దీని ప్రభావం పరిమితంగా ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఇరుదేశాల సరిహద్దు ఉద్రిక్తతలపై చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు లిథువేనియా అధ్యక్షుడు గిటానస్ ప్రకటించారు. బెలూన్లతో తమపై బెలారస్ చేస్తున్న హైబ్రిడ్ దాడిని ఎదుర్కోవడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని ఇంగా రుగినియెక్ పేర్కొన్నారు.



## సౌదీని ముంచెత్తిన వరదలు

## జనజీవనం అస్తవ్యస్తం

**జెడ్డా, డిసెంబరు 10:** సౌదీ అరేబియా అనగానే మక్కా, మదీనా, ఎడారి చిత్రాలే కళ్ల ముందు కదలాడుతాయి. కానీ, ప్రస్తుతం అక్కడ వాతావరణ పరిస్థితులు మారుతున్నాయి. భారీ వర్షాల కారణంగా వరదలు పోటెత్తుతున్నాయి. ఎడారి దేశాన్ని వరదలు ముంచెత్తాయి. సౌదీలోని మదీనా, జెడ్డా, మక్కా తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. ఈవర్షానికి ఆకస్మిక వరదలు సంభవించాయి. దీంతో జనజీవనం స్తంభించింది. జెడ్డాలో కురిసిన కుంభవృష్టికి నగరం మొత్తం అతలాకుతలమైంది. కుండపోత వర్షాల తర్వాత నగరాన్ని వరదలు ముంచెత్తాయి. రోడ్లు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ట్రాఫిక్ స్తంభించడంతో ప్రజా రవాణానిలిచిపోయింది. దీంతో అధికారులు నగరంలో రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు సౌదీ మీడియా నివేదించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. వరదలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌అవుతున్నాయి. సౌదీలోని మక్కా, మదీనా ముస్లింలకు పవిత్రమైన స్థలాలు. హజ్, ఉమ్రా యాత్ర కోసం ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ముస్లింలు ఆయా నగరాలకు చేరుకుంటారు.

# ఓట్ల ప్రత్యేక సవరణ జరగాల్సిందే

## మోడీ ఇవిఎంలను కాదు దేశ ప్రజల మనసులు హ్యాక్ చేసారు: ఎంపి కంగనా రనౌత్



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హ్యాక్ చేస్తోంది ఇవిఎంలను కాదు దేశ ప్రజల హృదయాలను అంటూ బిజెపి ఎంపీ, ప్రముఖ నటి కంగనా రనౌత్ లోక్‌సభలో వ్యాఖ్యానించారు. బుధవారం ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆమె, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను గట్టిగా సమర్థించారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఓట్ల దొంగతనం ఆరోపణలను నిరాధారమైన ప్రచారంగా కొట్టిపారేశారు. ఈ ప్రక్రియ దేశ భద్రతకు, మహిళల ఆత్మగౌరవానికి ఎంతో కీలకమని ఆమె ఉద్ఘాటించారు. గత ఏడాది కాలంగా పార్లమెంటులో తన అనుభవాలు చాలా బాధ కలిగించాయని కంగనా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష సభ్యులు మమ్మల్ని ప్రతిరోజూ బెదిరిస్తున్నారు, భయపెడుతున్నారు. మేమిక్కడ నేర్చుకోవడానికి, దేశానికి సేవ చేయడానికి వస్తే, వారు సభను ముందుకు సాగనివ్వడం లేదని ఆమె ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగానే సభా కార్యకలాపాలను అడ్డుకుంటున్నాయని విమర్శించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కంగనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రాహుల్ గాంధీ ఏదో పెద్ద రహస్యం బయటపెడతారని ఆశించాను. కానీ మళ్లీ అదే విదేశీ మహిళ ఫొటోను 22 సార్లు ఓటర్ ఐడీలో వాడారంటూ పాత ఆరోపణే చేశారు. కానీ ఆ మహిళ అసలు భారత్‌కే రాలేదని స్వయంగా స్పష్టం చేసింది. ఆ మహిళకు ఈ సభ తరఫున నేను క్షమాపణ చెబుతున్నానని అన్నారు. ప్రతిపక్షాలు తన ఫొటోలను ప్రదర్శించి తనను అవమానించారని, ఇది మహిళల గౌరవానికి భంగం కలిగించడమేనని ఆమె మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం బేటీ బచావో, బేటీ పఢావో వంటి పథకాలతో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని గుర్తుచేశారు. పేపర్ బ్యాలెట్ కావాలంటున్న కాంగ్రెస్‌కు కంగనా చరిత్రను గుర్తుచేశారు. ఇందిరా గాంధీ వర్సెస్ రాజ్‌నారాయణ్ కేసును గుర్తుచేసుకోవాలి. ఆ కేసులో ఇందిర అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో ఒక్క రాత్రిలో పదవిని ఖాళీ చేయాల్సి వచ్చింది. ఇప్పుడు పేపర్ బ్యాలెట్ కావాలంటున్న వారు ఆ చరిత్రను మరిచిపోయినట్లున్నారని చురకలంటించారు. గాంధీ కుటుంబంపై కంగనా తన దాడిని కొనసాగించారు. ప్రియాంకా గాంధీజీ, ప్రజలు కొన్నిసార్లు ఇతరుల దయపై ఆధారపడవచ్చు. కానీ ఈ దేశ చట్టాలు రాజకీయ కుటుంబాలను కాపాడటానికి కాదు. సోనియా గాంధీకి పౌరసత్వం లేకుండానే 1983 నుంచి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇది రికార్డుల్లో ఉంది. ఇదేనా ప్రజాస్వామ్యమని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఓటర్ల జాబితా సవరణను ఒక శుద్ధీకరణ ప్రక్రియగా అభివర్ణించిన కంగనా, బీహార్ ఉదాహరణను ప్రస్తావించారు. బీహార్‌లో 60 లక్షలకు పైగా వలసదారులు, అనుమానాస్పద ఓట్లను తొలగించారు. ఆ తర్వాత అక్కడ 67 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ప్రక్షాళన దేశవ్యాప్తంగా జరగాలని స్పష్టం చేశారు. చివరగా, ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానాన్ని దేశంలో తప్పనిసరిగా ప్రవేశపెట్టాలని ఆమె గట్టిగా డిమాండ్ చేశారు.

11-12Pg6exHMNWJQE 10_11-12Pg6exHMNWJQE.qxd 10/Dec/25 11:43 PM Page 1






# కాంగ్రెస్ కుటుంబాలే ఆ పార్టీని దెబ్బ తీశాయి

## - నెహ్రూ పై మోడీ చేసిన వ్యాఖ్యలను ఖండించిన మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్

**తిరుపతి హెల్త్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** మోడీ ప్రధాని అయిన వెంటనే, తాను అహ్మదాబాద్‌లో ఆయన గురించి అడిగానని, మోడీ చదివింది నాలుగవ తరగతి మాత్రమే అని ఆయనకు చరిత్ర తెలియదని, ఎవరో రాసిచ్చిన స్క్రిప్టును చదువుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఏ పార్టీ దెబ్బతీలేదని, కాంగ్రెస్ పార్టీలోని కొన్ని కుటుంబాలు దెబ్బతీశాయని బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి చింతామోహన్ అన్నారు. జనగణమన గీతాన్ని జాతీయగీతం చేసింది మహాత్మా గాంధీ ఆలోచనని, 1928లో కలకత్తాలో ఏఐసీసీ సభా వేదికపై మహాత్మా గాంధీ వున్నారని రవీంద్రనాథ్ ఠాగూర్ సభ వేదికపై కొచ్చి జనగణమన గీతం పాడారని, విన్న గాంధీ మదనపల్లెకు వెళ్లి, బీటీ కాలేజీలో ప్రిన్సిపల్‌గా ఉన్న బీసెంట్ అనే ఆయనను కలవమని చెప్పారని, గాంధీ సూచన మేరకు రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లె బిటి కాలేజీకి వచ్చి, అనిబిసెంట్ ను కలిసి, నాలుగు రోజులు అక్కడే ఉండి, జనగణమన గీతానికి లయ, ప్రాస కూర్పు నేర్చుకున్నారని చెప్పారు. మోడీ నెహ్రూ పై చేసిన విమర్శలను రాజకీయ విమర్శలుగా చింతామోహన్ పేర్కొన్నారు. నెహ్రూ చనిపోయి అరవై సంవత్సరాలు కావస్తున్న ఇప్పుడు విమర్శించడమేంటని ప్రశ్నించారు. 1982 - 83లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, పివిఆర్ కె ప్రసాద్ ఈవోగా ఉన్నప్పుడు, 25 రూపాయలతో దర్శనం మొదలు పెట్టామని, వరాహస్వామి గుడి దగ్గర నుంచి, చిన్న క్యూ లైన్ ద్వారా భక్తులను అనుమతించే వాళ్ళమని, టిటిడి ప్రతిష్టతను పెంచింది స్థానికులు, కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. స్థానికుల పట్ల టీటీడీ చిన్న చూపు చూస్తోందని, కోటీశ్వరులకు విఐపి దర్శనం ఇస్తున్నారన్నారు. బిజెపి, టిడిపికి, దర్శనప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. వైకుంఠ ఏకాదశికి కాంగ్రెస్ పార్టీ తిరుపతి స్థానికులకు ప్రత్యేక దర్శనం ఇచ్చామని, కూటమి ప్రభుత్వంలో ఇవ్వడం లేదన్నారు. ఈ మధ్యకాలంలో న్యాయస్థానాలు ఇస్తున్న జడ్జిమెంట్లు సరిగ్గా లేవని ముఖ్యమంత్రికి ఒక రూలు? బతకలేని బడిపంతులకు మరో రూలా వుంది అన్నారు. రాజశేఖర్ రెడ్డిని మంత్రిని, ముఖ్యమంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీయే. రాజశేఖర్ రెడ్డి సొంత తమ్ముడు వివేకానంద రెడ్డిని యంపీని, మంత్రిని చేసింది కూడా కాంగ్రెస్ పార్టీ. వైయస్సార్ కొడుకు జగన్మోహన్ రెడ్డిని యంపీని చేసింది కాంగ్రెస్, రాజశేఖర్ రెడ్డే కాంగ్రెస్ పార్టీని గెలిపించారనే వ్యాఖ్యలతో ఏకీభవించనన్నారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీ, ఆయన బిడ్డలు కాంగ్రెస్ పార్టీని వదిలి వెళ్లారు. విజయ భాస్కర్ రెడ్డిని రెండు సార్లు ముఖ్యమంత్రిని చేసింది కాంగ్రెస్. ఆయన బిడ్డలు కూడా కాంగ్రెస్‌ను వదిలి వెళ్లారని, చెన్నారెడ్డిని రెండు సార్లు ముఖ్యమంత్రిని చేసింది కాంగ్రెస్. ఆయన బిడ్డలు సైతం పార్టీని విడిచిపెట్టి వెళ్లారన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్ల పైకొచ్చిన కుటుంబాలు పార్టీకి నష్టం చేశారని, పార్టీకి పూర్వ వైభవం వస్తుందని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి గౌడ్, రవి, తేజోవతి, శాంతి యాదవ్, మునిశోభ, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.



## మంచి పథకాలు చెడగొట్టడమే చంద్రబాబు పని : పెద్దిరెడ్డి ఆరోపణ

**పుంగనూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త** ప్రజల సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక పథకాలు చెడగొడుతూ చంద్రబాబు ప్రభుత్వం ముందుకు వెళుతుందని పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. బుధవారం ఉదయం ఆయన పట్టణంలో వైద్య కళాశాలలకు మద్దతుగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఏ రాష్ట్ర చరిత్రలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో 17 వైద్య కళాశాలలను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. ఈ వైద్య కళాశాల ద్వారా వేలాది ఉద్యోగాలు కోట్లాదిమంది ప్రజలకు వైద్య సేవలు అందాల్సిన లక్ష్యం తమదని అన్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తూ వైద్య కళాశాలల నిర్మాణాలను ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధపడిందన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ తాము ప్రజ మద్దతుకు సిద్ధపడుతున్నామని వివరించారు కార్యక్రమంలో ఆయన వెంట వైకాపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున

# బిసి స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత సివిల్స్ కోచింగ్‌కు 100మంది ఎంపిక

## మంత్రి ఎస్.సవిత


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిసి సంక్షేమ మంత్రి సవిత

**సచివాలయం,డిసెంబర్ 10,ప్రభాతవార్త :** బిసి స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత సివిలన్స్ కోచింగ్‌కు 100మంది ఎంపిక అయినట్లు రాష్ట్ర బిసి, ఇబిసి, సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత తెలిపారు. స్క్రీనింగ్ పరీక్షకు హాజరయ్యేందుకు 864మంది దరఖాస్తు చేసుకోగా, 723మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని, వారిలో మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన 100మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. 12వ తేదిన గొల్లపూడిలోని బిసి స్టడీ సర్కిల్లో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించడం, 14వ తేది నుండి హైదారాబాద్‌కు ఇనిస్టిట్యూట్ వారిచే శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిసి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం బిసి స్టడీ సర్కిళ్ళ ద్వారా ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తుందన్నారు. 2025-26ఏడాదికి సివిల్ సర్వీసెస్ కోచింగ్ కు ఈనెల 7న రాష్ట్రంలోని 7జిల్లాల్లో స్రీ క్రినింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎంపికైన వారిలో బీసీలకు 66శాతం, ఎస్సీలకు 20శాతం, ఎస్టీలకు 14శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. మహిళా అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్ కూడా కల్పించడం జరిగిందన్నారు. బిసి స్టడీ సర్కిల్ ద్వారా సివిల్ సర్వీసెస్ కోచింగ్‌కు ఎంపికైన అభ్యర్థుల్లో ప్రతిభ చూపిన మొదటి మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థుల వివరాలు : పురుష అభ్యర్థుల్లో డి.శ్రీనాథ్ నెల్లూరు 94మార్కులతో మొదటి ర్యాంకు, ఎ.వెంకటదుర్గ గణేష్, కృష్ణా 91 మార్కులతో రెండో ర్యాంకు, 90మార్కులు సాధించిన ఎం.ఏడుకొండలు ప్రకాశం, ఎస్.తాతయ్య పశ్చిమ గోదావరి, వై.వేణుగోపాల్ కర్నూలు, జి.కోటేశ్వరరావు ప్రకాశం, 3వ ర్యాంకు సాధించారు. మహిళా అభ్యర్థుల్లో సత్యసాయి జిల్లాకు చెందిన కె.జి.శాంతమ్మ 89మార్కులతో మొదటి ర్యాంకు, తూర్పు గోదావరి కి చెందిన కె.జ్యోతిశ్రీ 2 వ ర్యాంకు, సత్యసాయి జిల్లా కీర్తిసాయి 84మార్కులు, అనంతపురం జిల్లాకు చెందిన లలిత జ్యోతి, ప్రకాశం జిల్లా జి.పూజలు మూడో ర్యాంకు సాధించారు. రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, అదనపు సంచాలకులు చంద్రశేఖర్‌రాజు, జాయింట్ డైరెక్టర్ తనూజరాణి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్, వైఎస్సార్సీ మహిళా నేత తిప్పరమల్లి జమలపూర్ణమ్మను పరామర్శించిన మాజీ సిఎం జగన్

**విజయవాడ ప్రభాతవార్త డిసెంబర్ 10** ఎన్టీఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్, వైఎస్సార్‌సీపీ మహిళా నేత తిప్పరమల్లి జమలపూర్ణమ్మను పరామర్శించిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ ఎన్టీఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్, వైఎస్సార్‌సీపీ మహిళా నేత తిప్పరమల్లి జమలపూర్ణమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ కేదారేశ్వరపేట లోని ఆమె నివాసంకు వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి వాకబు చేసి, ధైర్యాన్ని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్.

## నకిలీ మద్యం కేసులో నిందితులకు రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో వివిధ జైళ్లలో ఉన్న నిందితులకు విజయవాడ ఆరో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయాధికారి జి.లెనిన్‌బాబు 18 వరకు రిమాండ్‌ను పొడిగించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అద్దేపల్లి జనార్ధనరావు, మాజీ మంత్రి జోగి రమేశ్, రాము సోదరులు, తిరుమలశెట్టి శ్రీనివాసరావుతో పాటు కొంతమంది నెల్లూరు కేంద్ర కారాగారంలో ఉన్నారు. మొత్తం 17 మంది నిందితులను జైలు అధికారులు వర్చువల్‌గా న్యాయాధికారి ఎదుట హాజరుపరిచారు.

## పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పిద్దాం : మంత్రి కందుల దుర్గేష్

**సచివాలయం,డిసెంబర్ 10,ప్రభాతవార్త :** ఈవెంట్లు, ఉత్సవాలు, అడ్వర్‌టైజ్‌మెంట్ ల ద్వారా పర్యాటక రంగానికి మరింత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండో బ్లాక్‌లోని ఛేషీలో మంత్రి అధ్యక్షతన పర్యాటక ప్రమోషన్, మార్కెటింగ్, ఈవెంట్స్ పండుగలు మరియు ప్రకటనల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తొలి బేటీ జరిగింది. సమావేశంలో దాదాపు 25కి పైగా అంశాలపై కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మెగా ఈవెంట్లు, డిస్ట్రిక్ట్ ఈవెంట్లు, జాతీయ, అంతర్జాతీయ రోడ్డు షోలు, ఫెయిర్స్, సోషల్ మీడియా బ్రాండింగ్ పార్ట్‌నర్ హోర్డింగ్స్ డిజిటల్ అడ్వర్టైజ్‌మెంట్ బ్రోచర్లు, వీడియోలు తదితర రూపాల్లో రాష్ట్ర పర్యాటక రంగానికి రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి దుర్గేష్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన అరకు చలి ఉత్సవ్, బెలూన్ ఫెస్టివల్, విజయవాడ ఉత్సవ్, కృష్ణవేణి సంగీత నీరాజనం తదితర అంశాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు పర్యాటక రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. రాబోయే రోజుల్లో భారీగా ఈవెంట్లు నిర్వహిద్దామని ఏపి పర్యాటక రంగాన్ని ప్రపంచానికి మరింతగా పరిచేయం చేద్దామన్నారు. సమావేశంలో టూరిజం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్‌జైన్, ఏపిటిఏ సీఈవో, ఏపి టిడిసి ఎండి ఆమ్రపాలి కాట, ఏపిటిఏ డిప్యూటీ సీఈవో శ్రీనివాసులు, ఆర్ధికశాఖ అసిస్టెంట్ సెక్రటరీ నాగమణి, ఐ అండ్ పిఆర్ డైరెక్టర్ విశ్వనాథన్, కమ్యూనికేషన్ అధికారి పద్మారాణ తదితరులు పాల్గొని తమదైన సలహాలు, సూచనలు అందించారు. ప్రచారానికి కావాల్సిన బడ్జెట్‌పై చర్చించారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి సేవలో మంత్రాలయం మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థస్వామి



**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలుజిల్లా మంత్రాలయంలోని రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి శిష్యులతో ,భక్తులతో కలసి బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం మహద్వారం వద్ద టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన సుబుదేంద్రతీర్థస్వామి అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. టిటిడి ఇఒ సింఘాల్, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇఒ సింఘాల్‌ను సుబుదేంద్రతీర్థస్వామి ఆశీర్వదించి ఫలమంత్రఅక్షితలు అందించారు. స్వామితోబాటు పెద్దసంఖ్యలో శిష్యులు, భక్తులు ఆలయంలోనికిచేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివెంట బోర్డు సభ్యుడు నరేశ్, ఆలయ పారుపత్తేదార్ బాలసుబ్రమణ్యం ,గురురాజారావు ఉన్నారు.

## 23,29తేదీలతోబాటు 30నుండి జనవరి 8వరకు విఐపి దర్శనాలు బ్రేక్ - జనవరి 25న నో బ్రేక్

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ప్రత్యేక పర్వదినాలు పురస్కరించుకుని ఆయా రోజుల్లో టిటిడి విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసింది. అంతేగాక ఆ రోజులకు ముందురోజులు ఎటువంటి సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరని తెలిపింది. ఈనెల 23వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 29నవైకుంఠ ఏకదశి ముందురోజు, 30వతేదీ నుండి జనవరి 8వరకు వైకుంఠద్వార దర్శనాలు సందర్భంగా పూర్తిగా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసింది.

ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తే వారికి దర్శనం కల్పిస్తుంది. జనవరి 25వతేదీ రథసప్తమి పర్వదినాన కూడా విఐపి బ్రేక్ రద్దుచేసింది. ఈ సందర్భాలు భక్తులు గమనించి టిటిడికి సహకరించాలని కోరింది.

## అన్యమత ఉద్యోగులపై 16న తుది నిర్ణయం - విఆర్ఎస్, ఇతర శాఖలకు బదలీలు

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తూ ఇతర మతాలను ఆచరిస్తున్న, ఆ మతాలకు చెందిన దేవుని ప్రార్థనలు చేస్తున్న ఉద్యోగులను సాగనంపడానికి టిటిడి బోర్డు నిర్ణయించింది. ఈ విషయంపై ఇప్పటికే సిఎం చంద్రబాబు నాయుడు కూడా స్పష్టమైన ఆదేశాలివ్వడంతో ఇప్పుడు అమలుకు బోర్డు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే కొందరు కీలక అధికారులను బదిలీ చేసిన టిటిడి ఈ దఫా పూర్తిగా విఆర్ఎస్ ఇచ్చి పంపాలని, లేకుంటే ఇతర ప్రభుత్వశాఖలకు బదిలీ చేయాలని 16వతేదీ బోర్డు సమావేశంలో తుది నిర్ణయం వెలువడించనున్నారు. విఆర్ఎస్ తీసుకునే అన్యమత ఉద్యోగులు విషయంలో వారి సర్వీస్ కాలానికి చెందిన చెల్లించాల్సిన జీత భత్యాలు ఒకేసారి చెల్లించేందుకు ఆమోదించనున్నారు. టిటిడిలో ఇతర మతాలకు చెందిన 40మంది వరకు అధికారులు, ఉద్యోగులు ఉన్నట్లు గుర్తించారు. విజిలెన్స్ నివేదికల ఆదారంగా16న తుదితీర్పు.

## అంతా మంచి జరగాలని వేడుకున్నా :సినీనటి శ్రియ

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అంతా మంచిజరగాలని ఆకాంక్షించినట్లు సినీనటి శ్రియ తెలిపారు. కుటుంబంతో కలసి ఆమె తిరుమలకు వచ్చారు. బుధవారం ఉదయం స్వామివారి నైవేద్యవిరామసమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలోపల వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అరెస్టయిన జాతీయ సంస్కృత వర్సిటీ ప్రొఫెసర్లకు వైద్యపరీక్షలు - రిమాండ్‌కు తరలింపు



**తిరుపతి,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో బిఎడ్ మొదటిసంవత్సరం విద్యార్థిని(27)పై లైంగిక వేధింపుల కేసులో అరెస్టయిన ఇద్దరు ప్రొఫెసర్లకు వైద్య పరీక్షలునిర్వహించారు. బుధవారం ఇద్దరు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ విభాగం ప్రొఫెసర్లు ఆచార్య లక్ష్మణ్‌కుమార్, ఆచార్య శేఖర్‌రెడ్డిలను తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ఇద్దరికీ ప్రాథమిక వైద్యపరీక్షలు చేపట్టారు. అనంతరం వారిద్దరినీ న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా రిమాండ్‌కు ఆదేశించారు. కాగా ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తుచేపట్టాల్సిన అవసరం ఉండటంతో రెండు రోజుల్లో కస్టడీ పిటిషన్‌ను పోలీసులు కోర్టుకు దాఖలు చేయనున్నారు. ఇప్పటికే తిరుపతి పోలీసులు 75(1), 77,79, 351(2), రెడ్‌విత్ 3(5) బిఎన్ఎస్ ప్రకారం వారిపై కేసు నమోదు చేసిన విషయం విదితమే.

## ఉర్దూ అకాడమీ వారోత్సవాలు : మంత్రి ఫరూక్

**సచివాలయం,డిసెంబర్ 10,ప్రభాతవార్త :** దేశ చరిత్రలోనే ఉర్దూ భాషాభివృద్ధి కొరకు పాటుపడిన ఏకైక నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మైనార్టీ శాఖా మంత్రి ఫరూఖ్ ఉద్ఘాటించారు. బుధవారం విజయవాడ షా జాహుర్ ముసాఫిర్ ఖానాలో ఉర్దూ అకాడమీ ఉద్యోగుల సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి ఉర్దూ అకాడమీ చైర్మన్ మహ్మద్ ఫరూక్ శుబ్లీ అధ్యక్షత వహించారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ భాషకు మతంతో సంబంధం లేదన్నారు. ఉర్దూ అకాడమీ చరిత్రలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉర్దూ భాషాభివృద్ధికి నూతన అధ్యాయం లిఖిస్తాము. అకాడమీ ఉద్యోగుల్లో పనిచేసిన వారికి గుర్తింపు, చెయ్యని వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. చైర్మన్ ఫరూక్ శుబ్లీ మాట్లాడుతూ ఉద్యోగులంతా నా కుటుంబ సభ్యులు మరియు మీ కష్టాలను మా కష్టాలు అని అనుకునే విధంగా శక్తివంచన లేకుండా పని చేయండన్నారు. సీఎం చేతుల మీదుగా బ్రోచర్ విడుదల చేసిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహిస్తామని అలాగే అధిక ప్రాధాన్యత రాయలసీమ ప్రాంతానికి ఇస్తామన్నారు. 159మంది ఉద్యోగుల్లో 14మంది గైర్హాజరైన వారికి తక్షణమే మెమో జారీ చేయాలని అకాడమి సెక్రటరీ ని అదేశించారు. వారోత్సవాలను సురూర్ ఏ ఉర్దూ మహోత్సవ్ పేరుతో ఈనెల 16నుంచి 20వ తేది వరకు నిర్వహిస్తామన్నారు. మీరు ఉర్దూ అకాడమీ ఉద్యోగులు కాదు కల్చరల అంబాసిడర్ అనగా (సాంస్కృతిక రాయబారి) అని చైర్మన్ ఫరూఖ్ స్పష్టంచేశారు.

## రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ యధాతథం

**విజయవాడ ప్రభాతవార్త డిసెంబర్ 10 :** మంత్రి సుభాష్ కు సీఎం చంద్రబాబు నాయుడు హామీ ప్రజలు ఆందోళన చెందవద్దు మంత్రి సుభాష్ , డిసెంబర్ 10: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీ ఆఫీస్ ) ఎట్టి పరిస్థితిలో యధాతథంగా రామచంద్రపురం కేంద్రంగా కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు హామీ ఇచ్చారు. బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రి సుభాష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గంలో ఉన్న పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాలు అక్కడే కొనసాగుతాయని , ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయిస్తానని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టమైన హామీ ఇవ్వడంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందవద్దని, యధావిధిగా అక్కడే పరిపాలన కొనసాగుతుందని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం రైతాంగం సమస్యలపై మాట్లాడుతూ రైతుల అభీష్టం మేరకు ధాన్యం సేకరణ, కొనుగోలు 50 కిలోమీటర్ల వరకూ అవకాశం కల్పించామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు రైస్ మిల్లర్లు అందరికీ అధికార యంత్రాంగం ద్వారా తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మవద్దని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సమగ్ర డిజిటల్ వ్యవస్థ ఇండియా స్టాక్‌కు సత్యనాదెళ్ల ప్రశంస

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ నిర్మించిన సమగ్ర డిజిటల్ వ్యవస్థ ఇండియా స్టాక్ ను అమెరికా సాంకేతిక దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల ప్రశంసించారు. దేశం రూపొందించిన ప్రత్యేక మోడల్‌ను ఇతర దేశాలు కాపీ చేయడం సాధ్యమే కాదని స్పష్టం చేశారు. ఢిల్లీలో బుధవారం జరిగిన లీడింగ్ ఇన్ ది న్యూ ఏజ్ ఆఫ్ ఏఐ కార్యక్రమంలో మాట్లాడిన నాదెళ్ల, భారత టెక్నాలజీ బలం ఒక ఆవిష్కరణ కాదని, మొత్తం డిజిటల్ మౌలిక వసతులు కలిసి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. ఆ తర్వాత మైక్రోసాఫ్ట్ భారత్ లో పెట్టనున్న పెట్టుబడులపై సత్య నాదెళ్ల తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. భారత పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసి పెట్టుబడులపై చర్చించినట్లు ఆయన తెలిపారు.

## లోకేశ్ కృషితో మారుతున్న ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు

### - రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో తీసుకుంటున్న చైతన్యవంతమైన నిర్ణయాలు, అమలు చేస్తున్న విస్తృత కార్యక్రమాలు రాష్ట్ర భవిష్యత్ తరాల నిర్మాణానికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయని రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ప్రశంసించారు. నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ పాఠశాలలు నూతనోత్సాహంతో పునరుజ్జీవం పొందుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 'మోడల్ స్కూల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్' ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సమగ్ర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. కొత్త భవనాలు, శౌచాలయాలు, శుద్ధి చేసిన తాగునీటి సదుపాయాలు, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ, కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ల్యాబ్‌లు, ఫర్నిచర్, బెంచీలు, భద్రతా చర్యలు వంటి సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలను సైతం కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ మార్పులు కేవలం భవనాలు,

మౌలిక సదుపాయాలలో మాత్రమే కాకుండా విద్యార్థుల ఆత్మవిశ్వాసం, విద్యపై వారి ఆసక్తిని కూడా పెంచుతున్నాయని అన్నారు. గత వైసీపీ పాలనలో 'నాడు-నేడు' పేరుతో నిధులను దుర్వినియోగం చేసి, తమకు అనుబంధమైన జేబు కంపెనీలకు టెండర్లు కేటాయించి కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. పాఠశాలలకు రంగులు, ముగ్గులు వేసినంత మాత్రాన విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందా? అంటూ వైసీపీని ప్రశ్నించారు. జగన్ జమానాలో ప్రభుత్వ విద్యా ప్రమాణాలు పూర్తిగా అడుగంటిపోయాయని, నాయకత్వం ఎలా ఉండాలో లోకేశ్ గారిని చూసి జగన్ నేర్చుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో ఇస్తున్న సలహాలతో లోకేశ్ గారు డిజిటల్ ఎడ్యుకేషన్‌లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో ముందంజలో నిలబెట్టేందుకు తీసుకుంటున్న చర్యలు చారిత్రకమని కొనియాడారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టీవీలు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, డిజిటల్ లెర్నింగ్ మెటీరియల్ అందించడం ద్వారా గ్రామీణ విద్యార్థులు కూడా నగరాల పిల్లలతో సమానంగా చదివే అవకాశం కల్పించారని తెలిపారు. ఏఐ ఆధారిత లెర్నింగ్ టూల్స్, డిజిటల్ లైబ్రరీలు, ఆన్లైన్ ప్రోగ్రెస్ ట్రాకింగ్ సిస్టమ్, డిజిటల్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాములతో విద్యను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు.

# ఏడుగంగమ్మల జాతరలో మొక్కులు తీర్చుకున్న భక్తులు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త** రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా శ్రీకాళహస్తి పట్టణంలో ఏడుగంగమ్మల జాతర నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఏడది అధికారులు నిబంధనలతో కట్టడి చేసినప్పటికి ఈ ఏడాది జనం ఒక్కసారిగా సునామీలా కదలి వచ్చారు. జాతరను సంప్రదాయ బద్ధంగా ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించే జాతరను నిర్వాహకుల పోటీలు పడి చేయడం గమనించదగ్గ విషయం. ఏడుగంగమ్మల జాతరలో భక్తులు వెయ్యికళ్ళ దుత్తలతో తమ మొక్కులు తీర్చుకున్నారు. పలువురు మహిళాభక్తులు వేపాకు ధరించి నెత్తిన దుత్తలు పెట్టుకుని అందులో దీపాలు వెలిగించి గంగమ్మ చుట్టు ప్రదక్షిణలు చేసిన తర్వాత అమ్మవారి ముందు పగులగొట్టడం ఆనవాయితీ. పలువురు గంగమ్మమాలధారణ ధరించిన భక్తులు కూడా వేయికళ్ల దుత్తలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈఏడాది నిర్వాహకులు కొంత సమయపాలనను పాటించారు. ప్రతి ఏడాది గంగమ్మకు జంతుబలులు వందలాది కనబడేది రోడ్లు రక్త సిక్తమయ్యేవి. కానీ ఈఏడాది ఆ వాతావణం కనబడలేదు. కారణం అమ్మవారి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఏకాంతంగా జరిగింది.. దారి వెంబడి అడుగడుగునా ఎవరి స్థోమతను బట్టి వారు మొక్కులు చెల్లించుకున్నారు. గంగమ్మల ముందు కుంభంవేసి, పిండిదీపాలు వెలిగించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న ఏడుగంగమ్మల జాతర సందర్బంగా అమ్మవార్లకు ప్రత్యేకాలంకారాలు,

సప్పరాలను రూపొందించారు. వివిధ అమ్మవార్ల అలంకారాలను పరిశీలిస్తే పెండ్లిమండపం వద్ద ప్రతిష్టించు అమ్మవారు పొన్నాలమ్మకు కాత్యాయిని దేవి అలంకారం రాజరాజేశ్వరి విశ్వరూప ప్రభ అశ్వాలు, మయూర వాహనాలు, కొండమిట్ట (బేరివారి మండపం వద్ద) ముత్యాలమ్మకు శ్రీ కనకదుర్గాదేవి అలంకారం పుష్ప ప్రభ సింహవాహనం, జయరామారావువీధిలోని అమ్మవారికి త్రిశూల మహాశక్తి ప్రభ భవాని అలంకారం హంసల వాహనం, గోపురం వద్ద ఏర్పాట్లు చేసిన సన్నిధివీధి అమ్మవారికి శ్రీరేణుకాదేవి అలంకారం సింహవాహనం, తేరువీధి బాపన వీధి నల్ల గంగమ్మకు మహాకాళికా దేవి అలంకారం ముత్యాల మండపం, సింహగర్జన వాహనం గాంధీవీధి గంగమ్మకు శ్రీజ్వాలా త్రిపుర సుందరి అలంకారం, మయూర వాహన ప్రభ, కొత్తపేట గంగమ్మకు భువనేశ్వరిదేవికి శీతలాంబదేవి అలంకారం నాగేంద్ర వాహనంపై అమ్మవారి ప్రతిష్టతో తీర్చి దిద్దుతున్నారు.

## 'దివ్యాంగురాలైన దళిత మహిళ భూమిని ఆక్రమించిన మాజీ ఎమ్మెల్యే బొల్లా '



వినుకొండ,డిసెంబర్10,(ప్రభాతవార్త): మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తమ భూమిని అన్యాయంగా ఆక్రమించారని తమకు న్యాయం చేయాలని బాధిత బొప్పుడి జోసెఫ్ ఫ్రెండ్ క్రిస్టన్ సన్ అనే వ్యక్తి వినుకొండ మండల తహశీల్దార్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. స్థానిక కారంపూడి రోడ్డు చెక్కవాగు సమీపంలోని 309/1-3బి నందు వారసత్వంగా తనకు సక్రమించిన రెండు ఎకరాల భూమిని మాజీ ఎమ్మెల్యే బొల్లా 2022లో తప్పుడు రికార్డులు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆక్రమించారని పేర్కొన్నారు. ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

## క్రీడల్లో ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఈపూరు,డిసెంబర్10,(ప్రభాతవార్త): విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. ఆచార్య



నాగార్జున యూనివర్శిటీ నందు ఈ నెల 8,9 తేదీల్లో జరిగిన అంతర్ కళాశాలల బాస్కెట్‌బాల్ పురుషుల విభాగంలో ధనలక్ష్మి కాలేజి జట్టు ప్రథమ స్థానంలో నిలిచిందని బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను కాలేజి ఛైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు,డైరెక్టర్ దరువురి శ్రావ్య,అధ్యాపకులు ఆర్ బలరాంనాయక్,అరవింద్,ఎం.దాసు,సాయి ప్రసాద్ తదితరులు అభినందించారు.

## మానవ హక్కుల అవార్డు అందుకున్న తిరుమలశెట్టి

పొన్నూరు, డిసెంబర్ 10,(ప్రభాతవార్త): అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో నిస్వార్థంగా పనిచేసిన పలువురికి అవార్డులు అందజేసి సత్కరించారు. తెలంగాణా రాష్ట్రం ఖమ్మం జిల్లా కల్లూరు టిడిపి కళ్యాణ మండపంలోజరిగిన కార్యక్రమంలో



తిరుమలశెట్టి ఉమాశంకర్‌కు మానవ హక్కుల అవార్డును అందజేశారు. ఉమాశంకర్‌తోపాటు కోశాధికారి చిలకపాటి సింహాద్రికి కూడా అవార్డును అందజేశారు. మానవ హక్కుల జాతీయ అధ్యక్షుడు దాస్, తెలంగాణా అధ్యక్షుడు చిన్న ఏసు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు అవార్డు గ్రహీతలను అభినందించారు.

## గ్రామాభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

కొల్లిపర, డిసెంబర్ 10 (ప్రభాతవార్త) : గ్రామాభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుత ప్రభుత్వ అధికారులతో శాఖవారీగా సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్



మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల నుంచి ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాల్సిన అధికారులపై ఉందన్నారు. ప్రజలకు సేవ చేయాలనే భావన ప్రతి ఒక్క అధికారిలో ఉండాలన్నారు. పంచాయితీ కార్యదర్శులు పారిశుద్ధ్యంపై తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో వాటర్ ట్యాంకుల ద్వారా ప్రజలకు సరైన సమయంలో మంచినీటిని అందించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. సమావేశంలో ఇన్‌ఛార్జి ఎంపిడివో భార్గవ్, పరిపాలనాధికారి కిషోర్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో దానయ్య తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్నా భోజన పధకాన్ని సక్రమంగా అమలు చేయాలి

కొల్లిపర, డిసెంబర్ 10 (ప్రభాతవార్త) : మధ్యాహ్నా భోజన పధకాన్ని సక్రమంగా అమలు చేయడానికి ప్రధానోపాధ్యాయులు బాధ్యతగా తీసుకోవాలని ఎంఈవో ఝాన్సీలత అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపరలో ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నా భోజన



పధకాన్ని సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఝాన్సీలత మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులు విద్యను బోధించాలన్నారు. ఏజన్సీ నిర్వాహకులు వంటవండే విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. అజాగ్రత్త వహిస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలు పిల్లలకు ఇవ్వాన్నారు. పాఠశాల అభివృద్ధితో విద్యార్థులకు క్రమశిక్షణతో విద్యను అందించాలన్నారు. విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. పాఠశాలలో సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

## సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి:

తెనాలి టౌన్ డిసెంబర్10(ప్రభాతవార్త): డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నం



వేదికగా జరిగే సీఐటీయూ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని, సీఐటీయూ జిల్లా నాయకుడు, ములకా శివసాంబిరెడ్డి ఆధ్వర్యంలో చలో విశాఖ పోస్టర్ ఆవిష్కరించారు.బుధవారం రూరల్ గ్రామమైన కొలకలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సిఐటియు 1970లో ఏర్పాటు అయిందని ఆంధ్రప్రదేశ్లో అఖిలభారత మహాసభలు నిర్వహించటం ఇదే తొలిసారి అని కావున పెద్ద ఎత్తున కార్మిక సోదర సోదరీమణులు పాల్గొని ఈ సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ ను రద్దు చేయటం వలన కార్మిక లోకానికి తీవ్రమైన నష్టం జరిగిందని,ఐదు రోజులపాటు జరిగే ఈ మహాసభలలో ముఖ్యంగా కార్మిక సమస్యల పరిష్కారం కోసం మరియు అన్ని రంగాల కార్మికుల భవిష్యత్తు కార్యాచరణ రూపొందించటం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## విలువలు కలిగిన నేత కొడాలి వీరయ్య
### వర్ధంతి సందర్భంగా ఆలపాటి నివాళి

తెనాలి టౌన్ డిసెంబర్10(ప్రభాతవార్త): మానవతా విలువలు కలిగిన, సంస్కారవంతమైన ఆదర్శ భావాల కలిగిన నాయకుడు డాక్టర్ కొడాలి వీరయ్య అని శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. వేమూరు మాజీ శాసనసభ్యులు పేదల వైద్యులు దివంగత డాక్టర్ కొడాలి వీరయ్య 25వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రాంగణంలో నిర్వహించిన కొడాలి వీరయ్య వర్ధంతి సందర్భంగా మాజీమంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు,మాజీ మంత్రి తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభకు కొడాలి వీరయ్య మనమరాలు వాసిరెడ్డి ప్రియ బాంధవి అధ్యక్షత వహించిన ఈ సభలో,మాజీమంత్రిణి మాజీ మహిళా కమిషన్ చైర్పర్సన్ నన్నపనేని రాజకుమారి, వియస్సార్ కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని



సుధాకర్,ప్రముఖ వైద్యులు వాసిరెడ్డి నాగేశ్వర ప్రసాద్, కొడాలి వీరయ్య మనవడు కొడాలి శ్రీనివాస్ అలాగే కొడాలి వీరయ్య సన్నిహితులు కుటుంబసభ్యులు, వేమూరు తెనాలి వేమూరు తెనాలి నియోజకవర్గాల నుండి కొడాలి వీరయ్య అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం వేమూరు శాసనసభ్యులు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ కొడాలి వీరయ్య వేమూరు శాసనసభ్యులుగా మరియు వైద్యులుగా పేద ప్రజలకు ఎంతగానో సేవలు అందించారని గొప్ప విలువలు కలిగిన ఆదర్శ నేతగా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ కొడాలి వీరయ్య మా మామగారైన నన్నపనేని వెంకటరావు గారి సన్నిహితులుగా రాజకీయాల్లో ప్రతి కార్యక్రమంలో వెన్నంటి ఉంటూ పేదల పక్షపాతిగా పేరు తెచ్చుకున్నారన్నారు. శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తనని వేమూరు నియోజకవర్గానికి మొదటిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసిన క్రమంలో తనకు వెన్నంటి ఉండి రాజకీయ మార్గదర్శకులుగా నిలిచారని దివంగత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వద్దకు ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరు సిఫారసు చేసిన కొడాలి వీరయ్య తనకు రాజకీయాల్లో మార్గదర్శకులని ప్రతి విషయంలో వెన్నంటే ఉంటూ తనకు భరోసా కల్పించారని, ఈ సందర్భంగా తెనాలి పట్టణంలో పార్కుకి కొడాలి వీరయ్య మున్సిపల్ పార్కుగా పేరు చిరస్థాయిగా నిలిచిపోయే కార్యక్రమాలు నిర్వహిస్తామని తన మనసులో కొడాలి వీరయ్య కి ప్రత్యేక స్థానం ఉందని వారి కుటుంబ సభ్యులు కూడా వీరయ్య గారిలా అనే తనను కూడా అభిమానిస్తారని ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు అభినందనలు తెలుపుతున్నాను అన్నారు. అనంతరం కొడాలి వీరయ్య వర్ధంతి సందర్భంగా, పట్టణంలోని మారీసు పేటలో గల నల్లమోతు చెంచు రామానాయుడు మున్సిపల్ పాఠశాలలో నిర్వహించిన వ్యక్తిత్వ పోటీల విజేతలకు శాసన మండల సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో వేమూరు తెలుగుదేశం పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, మైనేని రత్న ప్రసాద్, భీమవరపు శ్రీనివాసరెడ్డి, చవ్వాకుల రాఘవరావు, కొల్లూరు మండల మాజీ అధ్యక్షులు డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్ మరియు రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, మంగమూరి యుగంధర్, కావూరి చంద్రమోహన్, పలువురు సీనియర్ నాయకులు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,కొడాలి వీరయ్య అభిమానులు,నల్లమోతు చెంచు రామానాయుడు పాఠశాల చిత్రకళ ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసిపి కోటిసంతకాల ప్రజాఉద్యమ ర్యాలీ

తెనాలి మున్సిపాలిటీ, డిసెంబర్10(ప్రభాతవార్త): మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తెనాలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల నుండి సేకరించిన సంతకాలతో బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ జెండా




ఊపి ప్రారంభించిన ఈ ర్యాలీలో తెనాలి పట్టణం మరియు పరిసర గ్రామాల నుండే కాకుండా,కొల్లిపర మండలం నుండి పెద్దఎత్తున వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలోని బోస్ రోడ్డులో ఉన్న చిట్టి ఆంజనేయస్వామి దేవాలయం నుండి నియోజకవర్గంలో నుండి 70 వేల మంది సంతకాలతో కూడిన బాక్సులను ప్రత్యేక వాహనంలో కేంద్ర కార్యాలయానికి పంపిస్తున్నట్లు శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తని శివకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకుంటే ప్రజా ఉద్యమం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు పేదలకు మధ్యతరగతి వారికి వైద్య విద్యను దూరం చేసే కుట్ర కూటమి ప్రభుత్వం చేస్తుందని అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని అంతేకాకుండా ప్రజలు తిరుగుబాటు చేసే రోజు దగ్గరలోనే ఉందని శివకుమార్ ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, పార్టీ సీనియర్ నాయకులు కటారి హరీష్,చింకా సురేష్ చంద్రయాదవ్,కొల్లిపర మండల నాయకులు,వైసిపి కౌన్సిలర్లు, వైసీపీ అనుబంధ విభాగాల నేతలు,పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొలాల్లో పంటల అవశేషాలు కాల్చొద్దు:ఏడిఏ విజయబాబు

తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్10(ప్రభాతవార్త):పంటల వ్యర్థాలు భూమికి సహజ పోషకాలని వాటిని కాల్చితే భూమికి నష్టమని అదే కలియ దుండినట్లయితే లాభమని తెనాలి వ్యవసాయ సహాయ



సంచాలకులు ఆర్ విజయబాబు తెలిపారు. బుధవారం రూరల్ గ్రామమైన పెదరావూరు లో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పంటల వ్యర్థాలు తగులు పెట్టడం వలన కలిగే నష్టాలను రైతులకు వివరించారు అలాగే పంటల వ్యర్థాలు భూమికి ఎలా ఉపయోగపడతాయో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు పంటల వ్యర్థాల్లో పోషకాలు ఉంటాయని వాటిని కాల్చటం వలన ఆ యొక్క పోషకాలు నాశనం అవుతాయని తద్వారా పంటలకు భూమి నుండి పోషకాలు అందవని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధీర్ బాబు పలువురు రైతులు పాల్గొన్నారు.

## సరికొండకు ఎమ్మెల్యే సత్కారం



సత్తెనపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త: విజయవాడ గొల్లపూడి నందు ఆంధ్రప్రదేశ్ భట్రాజు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమికులైన సరికొండ వెంకటేశ్వరరాజు ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ ఈ సందర్భంగా సరికొండ వెంకటేశ్వర రాజుగారికి ప్రత్యేక అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు.

## సత్తెనపల్లి దేవాలయాల్లో వరుస చోరీలు

సత్తెనపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త: పట్టణంలోని దేవాదాయ శాఖ పరిధిలోని వేణుగోపాల స్వామి, అచ్చంపేట రోడ్ లోని కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయాల్లో మంగళవారం నాడు అర్ధ రాత్రి 12:30 నుండి 1:30 గంటల సమయంలో ఒక్క దొంగనే ఒంటరిగా వచ్చి, కట్టర్ల సాయంతో హుండీలను పగులకొట్టి, సీసీ కెమెరాల వయర్ల అన్నిటిని తొలగించి, ఒక సిసి కెమరాను తీసుకెళ్లడం





జరిగింది. ఈ సంవత్సర లోనే వేణుగోపాల స్వామి దేవాలయంలో గత ఆగస్ట్ నెల 18 వ తేదీన చోరీ జరిగిందని, సుమారుగా 8 వేల రూపాయలు పోయాయని తెలిపారు.ప్రస్తుతం కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో హుండీ ఆదాయం సుమారుగా 1 లక్ష దాక ఉంటుందని, జరిగిన విషయాన్ని శాఖ ఈఓ కోటి రెడ్డి ఉన్నతాధికారులకు తెల్పామంటూ,పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. సత్తెనపల్లిలో ప్రసిద్ధి చెందిన రెండు ఆలయాల్లో చోరీ జరిగింది.హుండీలు కట్ చేసి నగదు దోచుకెళ్లిన దుండగులు . పట్టణంలోని శివాలయం , వేణుగోపాల స్వామి ఆలయా ల్లో అర్ధరాత్రి చోరీకి దుండగులు పాల్పడ్డారు.. పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలను ఆదుకోండి


సత్తెనపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త: ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ఇవ్వాల్సిన రాయితీలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసీ వారిని ఆదుకోవాలని లోక్ జనశక్తి పార్టీ ( రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పార్టీ జిల్లా కార్యాలయంలో అయన పాత్రికేయులతో మాట్లాడారు . రాష్ట్ర వ్యాప్తంగా



సుమారు ఎనిమిది వేల మంది పారిశ్రామిక వేత్తలకు నాలుగేళ్లుగా రాయితీయులు ప్రభుత్వాలు ఇవ్వకుండా నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. దింతో వీరు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటంతో పాటు పరిశ్రమలు కుదేలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2013 నుంచి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలులోకి వచ్చినప్పటికీ ఆయా పారిశ్రామిక వేత్తల వెతలు మాత్రం తిరటం లేదని పేర్కొన్నారు. బడా పారిశ్రామిక వేత్తలకు భూములు, అనేక అంశాల్లో రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం వీరి విషయంలో మాత్రం సీత కన్ను వేయడం శోచనీయమన్నారు. రాయితీ విడుదల చేయకపోతే ఎస్సి, ఎస్టీ పారిశ్రామికవేత్తలు ఆత్మహత్యలే శరణ్యమని అని చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రాయితీ విడుదల చేసి వారి ఆదుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో నాయకులు మహంకాళి వెంకట్రావ్, షేక్.షరీఫ్, దాసరి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## శ్రీ విష్ణు గ్రూప్ తో ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ ఎంవోయూ

మంగళగిరి, డిసెంబరు 10, ప్రభాతవార్త: అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో ముందుకు సాగుతున్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ పరిశోధనల విస్తృతి దిశగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో పేరున్న విద్యా సంస్థగా గుర్తింపు కలిగిన శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీతో బంధాన్ని ఏర్పరచుకుని పరస్పర



సహకారంతో వివిధ రంగాల్లో పరిశోధనలు జరిపేందుకు సమాయత్తమైంది. బుధవారం ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ రవిచంద్ర రాజగోపాల్ తో సమావేశమైన ఎస్ఆర్ఎం వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రేమ్ కుమార్లు పరస్పర సహకారంతో కూడిన పరిశోధనలే లక్ష్యంగా ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ఎస్ఆర్ఎం వర్సిటీ తరపున రిజిస్ట్రార్ ఆర్ ప్రేమ్ కుమార్, విష్ణు గ్రూప్ తరపున డాక్టర్ రవిచంద్ర రాజగోపాల్ లు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ఐదేళ్ల పాటు కొనసాగే ఈ ఒప్పందంలో సైంటిఫిక్ రీసెర్చ్, రీసెర్చ్ ఫండింగ్, అకడమిక్ యాక్టివిటీస్, వర్క్ షాప్స్ నిర్వహణ, జాయింట్ మెంటారింగ్ వంటి కీలక అంశాల్లో రెండు విద్యా సంస్థల మధ్య పరస్పర సహకారం ఉంటుంది.

ఎస్ఆర్ఎం వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్, రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ థాపాలు , శ్రీ విష్ణు గ్రూప్ వైస్ చైర్మన్ రవిచంద్ర రాజగోపాల్ తమ విద్యా సంస్థ ప్రగతిని వివరించి విష్ణు గ్రూప్ కింద పనిచేస్తున్న పరిశ్రమలు, ఫుడ్, ప్రింటింగ్ వ్యాపారాలను వివరించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, నర్సాపురం పరిసరాల్లోని ప్రభుత్వ స్కూళ్లలో నిర్వహించే విద్యార్థుల అవగాహన, సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. ఎస్ఆర్ఎం వర్సిటీ డీన్లు డాక్టర్ టామ్, డాక్టర్ రమణారావు, డాక్టర్ విష్ణుఫర్, డాక్టర్ వినాయక్, లతో పాటు ప్రొఫెసర్లు డాక్టర్ మహేశ్, డాక్టర్ హరీష్ లు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీ విష్ణు గ్రూప్ నుంచి డాక్టర్ రవీంద్రబాబు, రాజు యడ్ల, శ్రీనివాసరావు, ఐఆరికి రాజు, ప్రసాదరాజులు పాల్గొన్నారు.

## మంగళగిరి నియోజకవర్గంలో 66,380 సంతకాల సేకరణ : వేమారెడ్డి

మంగళగిరి, డిసెంబర్ 10 ప్రభాతవార్త : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీలు హాస్పిటల్స్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా



కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మంగళగిరి నియోజకవర్గంలో నిర్వహించారు. మంగళగిరి నియోజ వర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మంగళగిరి నియోజవర్గంలో 66,380 కోటి సంతకాల సేకరణ పూర్తి చేసి ఆ సంతకాలు అన్నిటిని డిజిటలైజేషన్ చేయించి వాటిని గుంటూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేర్చి, అధ్యక్షుడికి అందించే ప్రక్రియ బుధవారం ఆత్మకూరు బైపాస్ రోడ్డు నందు గల నియోజవర్గ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి సంతకాల పత్రాలను ర్యాలీగా గుంటూరు కు తరలించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిపోయిన శివ గోపయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల పేరిట రైతుల్ని నష్టపరిస్తే ఎలా?

## సిసిఐ నిబంధనలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు సమస్య తీవ్రత దృష్ట్యా సిఎం,మంత్రితో చర్చించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త: సీసీఐ కొనుగోళ్లపై పత్తి రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఎంతో కష్టపడి పత్తిని తీసుకొస్తే నిబంధనల పేరిట వెనక్కి పంపడం న్యాయం కాదని, నాణ్యత తక్కువ ఉన్న పత్తికి కూగా తగిన ధర నిర్ణయించి కొనుగోలు జరిపి రైతులకు న్యాయం



చేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సీసీఐ, మార్కెటింగ్ అధికారులకు సూచించారు. నాదెండ్ల మండలం గణపవరంలోని వెంకటకృష్ణ ఎంటర్ ప్రైజెస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రత్తిపాటి తనిఖీచేశారు. రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్న ప్రత్తిపాటి.. అనంతరం సీసీఐ, వ్యవసాయ అధికారులతో మాట్లాడారు. రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, పట్టువిడుపులతో వ్యవహరించి వారిని ఆదుకోవాలని ప్రతిపాటి సీసీఐ అధికారుల్ని కోరారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన పత్తిని వెనక్కు తీసుకెళ్లడం ఎంత కష్టమో ఆలోచించాలి మొంథా తుపాన్ వల్ల, అధికవర్షాల వల్ల పత్తి నాణ్యతలో 5 శాతం తేడా వచ్చిందని, దాంతో గుడ్డికాయ ఎక్కువగా ఉన్నపత్తిని తీసేసి, మంచి పత్తికి తగిన ధర ఇవ్వాలని రైతులు కోరుతున్నారని, కానీ సీసీఐ ఆదేశాలు అలా లేవని అధికారులు చెబుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. దూరాభారం నుంచి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన పత్తిని మరలా వెనక్కు తీసుకెళ్లాలంటే ఏ రైతుకైనా ఇబ్బందేనన్న ప్రత్తిపాటి.. ధర తగ్గించి,.. నాణ్యతలేని సరుకును మినహాయించి అయినా రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతులు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఇదే అంశాన్ని ఇక్కడున్న బయ్యర్లతో మాట్లాడితే, వారు తాము అలా సీసీఐ నిబంధనలకు విరుద్ధంగా కొనుగోళ్లు చేపట్టలేమని చెప్పినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. జీఎంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని కలెక్టర్ చెప్పారు సమస్య తీవ్రత.. రైతాంగం ఇబ్బందుల దృష్ట్యా వెంటనే కలెక్టర్ తో మాట్లాడగా, వారు కూడా గుడ్డికాయ ఉన్న పత్తిని మినహాయించి మిగిలిన దాన్ని మంచి ధరకు తీసుకోవాలని బయ్యర్లకు సూచించారని ప్రత్తిపాటి చెప్పారు. స్లాట్ రిజర్వేషన్ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరినట్టు ప్రత్తిపాటి చెప్పారు.

సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుల దృష్టికి తీసుకెళ్లి,, సీసీఐ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయించి.. రైతుల సమస్యలకు పరిష్కారం లభించేలా చూస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. స్లాట్ రిజర్వేషన్ ను రాష్ట్రవ్యాప్తంగా కాకుండా జిల్లాలవారీగా అమలు చేసేలా ప్రభుత్వంతో మాట్లాడతామని ప్రత్తిపాటి తెలిపారు. ప్రస్తుతం మూడు రోజులు మాత్రమే కొనసాగుతున్న కొనుగోళ్లను 5 రోజులకు పెంచాలి గతంలోనే కలెక్టర్ కు సూచించామని, దానిపై సీసీఐ అధికారులు అంగీకరించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. చిలకలూరిపేట పరిధిలో 5 సీసీఐ కొనుగోలు కేంద్రాలుండగా, ఒక్కో కేంద్రంలో 1200 క్వింటాళ్ల చొప్పున రోజుకు 6 వేల క్వింటాళ్లు కొనుగోలు చేస్తే సమస్య పరిష్కారమవుతుందన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేసిన ప్రత్తిపాటి వెంట జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, సిసిఐ అధికారులు, మార్కెటింగ్ అధికారులు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనంలో పాల్గొనాలని మర్రికి ఆహ్వానం

చిలకలూరిపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలో ఈనెల 13 అనగా శనివారం జరగనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమములో ముఖ్యఅతిథిగా పాల్గొనవలసినదిగా శాసనమండలి



సభ్యులు మర్రి రాజశేఖర్ ని కోరి ఆహ్వాన పత్రికను అందించిన ఆహ్వానకమిటీ సభ్యులు...రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) 1925 వ సంవత్సరంలో ప్రారంభింపబడి నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా వారి నిరంతర కృషిని, వారి సఫల కార్యాలను ఒకసారి సింహాలోకనం చేసుకోవాలని భవిష్యత్ సాధన మార్గాన్ని దర్శిస్తూ హిందూ బంధువులందరికీ భాగస్వామ్యాన్ని కోరుకుంటూ ఈనెల 13న చిలకలూరిపేట పట్టణము లోని శిజులీ దిజులీ హైస్కూల్ గ్రౌండ్ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేసయడమైనదని ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనవలసినదిగా శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ గారిని కోరిన ఆహ్వాన కమిటీ సభ్యులు పోలూరి శ్యామ్మోహన్ రావు , వెల్లంపల్లి శ్రీరాములు , తోట బ్రహ్మ స్వాములు , దివ్వెల విశ్వనాథం , చంద్రపట్ల సీతారామాంజనేయులు, , గోగినేని నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు

## వేలూరు, కుక్కపల్లివారిపాలెంలో పొలం పిలుస్తోంది...


చిలకలూరిపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త: చిలకలూరిపేట మండలంలోని వేలూరు మరియు కుక్కపల్లివారిపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిల్లుస్తుంది కార్యక్రమం నిర్వహించి అలాగే బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయరాదనే దానిపై రైతులుగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖ అధికారిని సిహెచ్ సరితా గారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలో రబి సీజనకు సంబంధించి సెనగ మరియు మొక్కజొన్న ఎక్కువగా వేయడం జరుగుతుందని శనగ 15 నుంచి 20 రోజుల దశలో మరియు మొక్కజొన్న 25 నుంచి 30 రోజుల దశలో ఉందని ఈ నెలాఖరు వరకు మొక్కజొన్న వేయడం జరుగుతుందని ప్రస్తుతం ఆయా



పంటలకు వచ్చు తెగుళ్ల మరియు పురుగులను నివారణకు తీసుకోవలసిన చర్యలను రైతులకు వివరిస్తూ శనగ పంటలో అక్కడక్కడ వేరుకుళ్ళు తెగులు గమనించడం జరిగిందని దీని నివారణకు గాను గమనించిన వెంటనే మొక్క దగ్గర బైటాక్స్( దివీది) వేరు వ్యవస్థ తడిసేలా నాజిల్ తీసి మొక్క చుట్టూ పిచికారీ చేసుకోవాలని, అలాగే మొక్కజొన్న పంట నాటిన రెండు మూడు రోజుల్లోపు అట్రాజన్ అనే కలుపు మందును తేలిక నేలలో ఎగరాకు 800 గ్రాములు బరువు నెలల్లో అయితే ఎకరాకు 1200 గ్రాములను 200 లీటర్ల నీటితో కలిపి విత్తిన నేలపై తగినంత తేమ ఉన్నప్పుడు పిచికారి చేయడం వలన వెడల్పుటి మరియు కొన్ని గడ్డి జాతి మొక్కలను దాదాపు నెల వరకు అదుపు చేయవచ్చునని తెలిపారు. 1525 రోజుల దశలో ఉన్న మొక్కజొన్నపై కాండం తొలిచే పురుగు ఆశించే అవకాశం ఉందని దీని నివారణకు గాను మోనోక్రోటోఫాస్ 36 ఎస్ఎల్ ఎకరాకు 320 లేదా క్లోర్నా ట్రినీలిప్రోల్ 200 లీటర్ నీటికి కలిపిన పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఉధృతి ఎక్కువగా ఉంటే కార్బో ఫిరాన్ 3జి గుళికలను ఎకరాకు మూడు కిలోలు చొప్పున పైరు మొలకెత్తిన 25 నుంచి 30 రోజులకు ఆకుల సుడులలో వేయటం ద్వారా దీనిని నివారించవచ్చునని తెలిపారు. అలాగే ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు బివీఏ 740 ప్రకారం రైతుల ఎవరూ కూడా బ్లాక్ బర్లి పొగాక సాగు చేయరాదని, వైట్ బర్లి లేదా బార్ని పొగాకు కూడా కంపెనీ వారి అగ్రిమెంట్ ఉంటేనే సాగు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం వారు ఈ సంవత్సరం రైతులు ఇబ్బంది పడుతున్నారని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసి కొనుగోలు చేయడం జరిగిందని ఇకపై పొగాకు కొనుగోలును చేపట్టదని కావున రైతులు ప్రైవేట్ కంపెనీ వారి దగ్గర కచ్చితంగా అగ్రిమెంట్ పత్రాన్ని తీసుకొని ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ ప్రవీణ్ గ్రామ వ్యవసాయ సహాయకుడు పి. హనుమంతరావు, ఎంపిఈఓ శాంతి ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మహిళల ఆశాజ్యోతి సోనియాగాంధీ : నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ

చిలకలూరిపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త: కోట్లాదిమంది పేద ప్రజలతో అమ్మా అని పిలిపించుకున్న ఆదర్శ మహిళా మూర్తి సోనియా గాంధీ అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ 79వ జన్మదినం చిలకలూరిపేటలో కళాశాల విద్యార్థినుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సోనియాగాంధీ జన్మదిన కేకును కాలేజీ విద్యార్థినులతో కలిసి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ కరీమున్ కట్ చేసి విద్యార్థినులకు తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినులకు ప్రయోజనకరమైన వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే పుస్తకాలను పంపిణీ చేశారు. రాష్ట్ర బాలల రచయిత డాక్టర్ దార్ల బుజ్జిబాబు రచించిన పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ మహిళలు ఏ అంశంలోనూ పురుషులకు తీసిపోరని అన్ని రంగాలలో పురుషుల కన్నా మిన్నగా రాణిస్తూ దేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచపు అంచులకు చేరుస్తున్నారని మహిళా శక్తిని కొనియాడారు. రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నస్రుద్దీన్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ కరిమున్, జిల్లా కాంగ్రెస్



సేవాదళ్ అధ్యక్షుడు జాస్తి నాగ ఆంజనేయులు, నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, సాగి నరసింహారావు జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు కారుచోల స్వప్న కుమార్ షేక్ సుభాని,శానం అరుణ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పిచ్చయ్య చారి, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ పోతవరం మహమ్మద్ గౌస్ భారత జాతీయ విద్యార్థి సంఘం నాయకులు షేక్ జానీ, మంచా పరిమల్, మురుగుల రవి కుమార్, బీసీ నాయకులు నాంపల్లి శ్రీనివాసరావు మంగళగిరి శ్రీనివాసరావు అన్నలదాసు డేవిడ్ కే శ్రీనివాసరావు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు విద్యార్థినులు పాల్గొన్నారు.

11-12pg12 GNT_11-12pg10.qxd 10/Dec/25 10:02 PM Page 1



# మెస్సీకి మేజర్ లీగ్ సాకర్ అవార్డు



**న్యూఢిల్లీ:** మెస్సీ వరుసగా రెండోసారి మేజర్ లీగ్ సాకర్ అవార్డును గెలుచుకున్నాడు. ఇంటర్ మయామిని మేజర్ లీగ్ సాకర్ టైటిల్ లీగ్‌ను గోల్స్‌లో అగ్రస్థానంలో నిలిపిన తర్వాత లియోనెల్ మెస్సీ వరుసగా రెండో మేజర్ లీగ్ సాకర్ మోస్ట్ వాల్యూయబుల్ ప్లేయర్ అవార్డును గెలుచుకున్నాడు. ప్లేఆఫ్‌లలో మెస్సీ ఆరు గోల్స్ సాధించాడు. ఇంటర్ మయామి వాంకోవర్‌ను 3-1 తేడాతో ఓడించి తన మొదటి కప్ టైటిల్‌ను సాధించింది. వరుసగా సాకర్ అవార్డులను గెలుచుకున్న మొదటి ఆటగాడిగా మరియు 1997, 2003లో ప్రీకి తర్వాత రెండు అవార్డులను గెలుచుకున్న రెండవ ఆటగాడిగా మెస్సీ నిలిచాడు. అర్జెంటీనాను 2022 ప్రపంచ కప్ కిరీటానికి నడిపించిన 38 ఏళ్ల ఫార్వర్డ్, రెగ్యులర్ సీజన్‌లో 29 గోల్స్ చేశాడు. మయామితో మూడేళ్ల కాంట్రాక్ట్ పొడిగింపుపై సంతకం చేసిన మెస్సీ, 2015లో టొరంటోకు చెందిన సెబాస్టియన్ గియోవిన్కోతో చేరి, రెగ్యులర్‌సీజన్ గోల్స్ మరియు అసిస్ట్‌లలో లీగ్‌కు నాయకత్వం వహించిన రెండవ ఆటగాడిగా కూడా నిలిచాడు.

# డబ్ల్యూటిటి ఫైనల్స్‌లో మనుష్-దియా జోడీ ఓటమి

**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటిటి) ఫైనల్స్ 2025లో భారత్ మిక్స్‌డ్ జంట మనుష్ షా-దియా చిటాలే ఒలింపిక్ ఛాంపియన్లతో వరుస గేమ్ ఓటమిని ఎదుర్కొంది. హాంకాంగ్‌లో బుధవారం జరిగిన ఫైనల్స్‌లో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ మనుష్-దియా నిరాశపరిచారు. వారు కేవలం 22 నిమిషాల్లోనే ప్రస్తుత ఒలింపిక్, ప్రపంచ ఛాంపియన్ జోడీ వాంగ్ చుకిన్-సన్ యింగ్షా (చైనా) చేతిలో 7-11, 6-11, 8-11 తేడాతో వరుస గేమ్‌ను ఎదుర్కొన్నారు. చైనీయుల దూకుడు ఎదుర్కొనేందుకు భారత జంట మ్యాచ్‌ను స్థిరంగా ప్రారంభించి సగం సమయం వరకు స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగించింది. అయితే, రెండు అనవసర తప్పిదాలు భారత్ జంటను ముందుకు సాగనీయలేదు.




దీన్ని అవకాశంగ చేసుకుని యు వాంగ్-సన్ తమ ప్రదర్శనతో ఆధిక్యం సంపాదించి ప్రారంభ గేమ్‌ను సునాయాసంగా గెలిచారు. అదేవిధంగా, వారు రెండవ ఆటలో ఎక్కువ భాగం సమఉజ్జీలుగా ఉన్నారు, కానీ ఆ తర్వాత వరుసగా ఐదు పాయింట్లు కోల్పోయి, మ్యాచ్‌లో రెండు ఆటలు వెనుకబడ్డారు.

మూడవ గేమ్‌లో, భారత జంట తొలిసారిగా 3 పాయింట్ల ఆధిక్యాన్ని సాధించింది, కానీ మళ్ళీ, 8-5తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ దానిని గోల్‌గా మార్చలేకపోయింది మరియు వరుస గేమ్‌లో ఓటమిని ఎదుర్కొంది. తదుపరి గురువారం జరిగే రెండవ గ్రూప్ మ్యాచ్‌లో హోమ్ ఫేవరెట్‌లు వాంగ్ చున్ టింగ్, దూ హోయ్ కెమ్‌లతో భారత్ జంట తప్పనిసరిగా గెలవాల్సి ఉంది.

## స్క్వాష్ వరల్డ్ కప్‌లో భారత్ చేతిలో

# స్విట్జర్లాండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** స్క్వాష్ ప్రపంచ కప్ 2025, ఆతిథ్య భారత్ తొలి మ్యాచ్‌లో స్విట్జర్లాండ్‌ను ఓడించి అద్భుతంగా ప్రారంభించింది. తొలి రోజు రికార్డు విజయాల్లో భారత్‌తో పాటు, జపాన్, అరంగేట్రం చేసిన ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ విజయాలతో ప్రారంభించాయి. టాప్ సీడ్ హాంకాంగ్, చైనా, ఆసియా ప్రత్యర్థి రిపబ్లిక్ ఆఫ్ కొరియాపై విజయం సాధించాయి. భారత్ తరపున మొదటగా జాతీయ ఛాంపియన్ సెంథిల్‌కుమార్ రాబిన్ గడోలాతో తలపడ్డాడు. గత రెండు



ప్రపంచ స్క్వాష్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లలో కాంస్య పతకాలు గెలుచుకున్న స్విస్ జట్టులో భాగమైన గడోలా, ప్రారంభ మ్యాచ్‌ను 6-4తో రెండు గేమ్ బాల్స్‌ను సంపాదించాడు. అయితే, సెంథిల్‌కుమార్ అద్భుతంగా రాణించి, వరుసగా మూడు పాయింట్లు గెలుచుకుని సడన్ డెత్ టై బ్రేక్‌ను అధిగమించాడు. రెండవ గేమ్‌లో అదే ట్రిక్‌ను పునరావృతం చేసి, ఆపై మూడవ గేమ్‌ను 7-6, 7-6, 7-5 తేడాతో విజయం సాధించాడు. దీంతో భారత్ తమ ఆధిక్యాన్ని తిరిగి సాధించింది. భారత్‌కు చెందిన అనాహత్ సింగ్ సెలిన్ వాల్సర్‌ను, అభయ్ సింగ్ మరియు చినప్ప లూయ్ హాఫెజ్ మరియు స్టెల్లా కౌఫ్‌మాన్‌లపై విజయాలు సాధించారు. తొలి టైలో, టాప్ సీడ్లు హాంకాంగ్, చైనా, రిపబ్లిక్ ఆఫ్ కొరియాపై విజయం సాధించి తమ లక్ష్యాన్ని నిలబెట్టుకున్నాయి.



## శ్రీలంకతో మహిళల టి20:

# భారత్ జట్టు ఖరారు

### కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్

**న్యూఢిల్లీ:** భారత మహిళల జట్టు గత నెల 2న తొలిసారిగా ప్రపంచ కప్ ట్రోఫీని ఎత్తింది. అప్పటి నుంచి మైదానానికి దూరంగా ఉంది. ప్రపంచ కప్ ఫైనల్‌ను గెలుచుకున్న భారత జట్టు అప్పటి నుంచి విరామం తీసుకుంది. కొంతమంది దేశీయ క్రికెట్‌లో చురుగ్గా ఉన్న ప్పటికీ, చాలా మంది ఈ సమయాన్ని విశ్రాంతి తీసుకోవ డానికి, రిఫ్రెష్ చేసుకోవడానికి ఉపయోగించుకున్నారు. శ్రీలంక మహిళల జట్టుతో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారత మహిళల జట్టును బీసీసీఐ ప్రకటించింది. భారత్, శ్రీలంక మహిళల జట్ల డిసెంబర్ 21న ప్రారంభమై 30న ముగుస్తుంది. ఇవి విశాఖపట్నం, తిరువనంతపురం వేదికలుగా మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్‌కు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా వ్యవహరించనుం డగా, స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుంది. ఇది ప్రపంచ కప్ తర్వాత టీమ్ ఇండియాకు మొదటి సిరీస్ అవుతుంది. ఈ జట్టులో ప్రపంచ కప్‌గెలిచిన టీమ్‌లోని చాలామంది క్రీడాకారిణులు కూడా ఉన్నారు. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో హర్మన్‌ప్రీత్, స్మృతి మంధానతో పాటు షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి కీలక క్రీడాకారిణులు ఉన్నారు. వికెట్ కీపర్లుగా రిచా ఘోష్, జి. కమలిని ఎంపికయ్యారు.

కొత్త ముఖాలుగా శ్రీ చరణి, వైష్ణవి శర్మ చోటు దక్కించుకున్నారు. జట్టులో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, స్నేహ రాణా, హర్లీన్ డియోల్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, రేణుకా సింగ్ ఠాకూర్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), జి. కమలిని (వికెట్ కీపర్), శ్రీ చరణి, వైష్ణవి శర్మ.

# మహిళల వరల్డ్ కప్‌లో ఉరుగ్వేను ఓడించిన భారత్

**న్యూఢిల్లీ:** మహిళల జూనియర్ ప్రపంచ కప్-2025లో భారత్ చేతిలో ఉరుగ్వే చిత్తు అయింది. శాంటియాగోలో జరిగిన హాకీ జూనియర్ మహిళల ప్రపంచ కప్‌లో 9వ నుండి 12వ అర్హత మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు ఉరుగ్వేను షూటౌట్‌లో 3-1తో ఓడించింది. భారత్ తరఫున మనీషా (19వ నిముషం) గోల్స్ చేయగా, ఉరుగ్వే తరఫున జస్టినా అర్రెగుయ్ (60) గోల్స్ సమం చేసింది. తొలి క్వార్టర్‌లో భారత్ ఆటను స్వాధీనం చేసుకుని, నియంత్రించింది. ప్రారంభంలోనే గోల్ సాధించడానికి అనేక అవకాశాలు సృష్టించింది. అయితే, 5వ నిమిషంలో ఉరుగ్వే మొదటి పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకున్నా గోల్ వైపు షాట్ తీయడంలో అవకాశాన్ని వృధా చేసుకున్నారు. భారత (18) పెనాల్టీ కార్నర్‌ను కూడా గెలుచుకుని, బంతిని సమీప



పోస్ట్‌పై ఉన్న సాక్షి రాణాకు పాస్ చేసింది. మనీషా (19) దూరం నుండి కొట్టిన శక్తివంతమైన షాట్ ద్వారా భారత్ ప్రతిష్టంభనను ఛేదించి ఆధిక్యాన్ని సాధించింది. మూడవ క్వార్టర్ మధ్యలో వారు వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకున్నా ఆధిక్యాన్ని పెంచుకోలేకపోయారు. ఆట ముగియడానికి కేవలం 2 సెకన్లు మిగిలి ఉండగా, ఉరుగ్వే తమ చివరి ఆటలో పెనాల్టీ స్ట్రోక్‌ను గెలుచుకుంది. జస్టినా అర్రెగుయ్ (60) ఆ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చి ఆటను షూటౌట్‌కు నెట్టింది. పూర్ణిమ యాదవ్, ఇషిక, కనికా సివాచ్ తమ టేక్‌ల ద్వారా గోల్స్ చేయడంతో పాటు, గోల్ కీపర్ నిధి ఉరుగ్వేను మూడుసార్లు గోల్ చేయకుండా ఓడించడంతో భారత్ షూటౌట్‌లో 3-1 తేడాతో విజయం సాధించింది.

## వాణిజ్యం

## ఇండిగో సంక్షోభంతో ఢిల్లీలో

# వెయ్యి కోట్ల నష్టం!



న్యూఢిల్లీ, డిసెంబరు 10: ఇండిగోలో తలెత్తిన సంక్షోభం ఢిల్లీ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. విమానాల రద్దు కారణంగా ఢిల్లీలో వ్యాపార, పర్యాటక, పారిశ్రామిక రంగాలకు భారీగా నష్టం వాటిల్లిందని, రూ.1,000 కోట్ల నష్టం వాటిల్లినట్లు ది ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ వెల్లడించింది. విమాన రాకపోకల్లో అంతరాయం వల్ల వ్యాపారులు, పర్యాటకులు, బిజినెస్ ట్రావెలర్స్ రాకపోకలకు అంతరాయం కలిగిందని పేర్కొంది. దీని కారణంగా నగరం అంతటా మార్కెట్ కార్యకలాపాలు గణనీయంగా తగ్గినట్లు సీటీఐ చైర్మన్ బ్రిజేష్ గోయల్ తెలిపారు. గత 10 రోజుల్లో ఢిల్లీ మార్కెట్లలో జనసంచారం దాదాపు 25 తగ్గిందని పేర్కొన్నారు. సాధారణంగా ఢిల్లీ విమానాశ్రయం నుంచి ప్రతిరోజూ 1.5 లక్షలకుపైగా ప్రయాణికులు ప్రయాణిస్తుంటారని అందులో దాదాపు 50 వేల మంది వ్యాపారులు, బిజినెస్ ట్రావెలర్స్ ఉంటారని తెలిపారు. ఇండిగో విమానాల రద్దుతో వ్యాపారుల రాకపోకలు తగ్గాయని, ఫలితంగా టోకు మార్కెట్లు, రిటైల్ హబ్‌లకు నష్టాలు సంభవించినట్లు వివరించారు. గత వారం రోజుల్లోనే హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్ట్‌లు వేలాదిగా రద్దైనట్లు చెప్పారు. ముఖ్యంగా ఢిల్లీ ఎగ్జిబిషన్, ఈవెంట్స్ ఎకోసిస్టమ్‌పై దీని ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు తెలిపారు. గత 10 రోజులుగా ప్రగతి మైదాన్, ఆనంద్ మండపంలో ఆటోమొబైల్స్, చేనేత,రెడిమేడ్ దుస్తులు, గృహోపకరణాలు వంటి పెద్ద ఉత్పత్తుల ప్రదర్శనలు జరుగుతున్నాయని, ఇండిగో సంక్షోభంతో వీటిపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపారు.

# భారత్‌లో అమెజాన్ 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు




**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ భారత్‌లో భారీ పెట్టుబడులు పెడుతోంది. 2030 నాటికి దేశంలోని అన్ని వ్యాపారాల్లో 35 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టాలనినిర్ణయించినట్లు కంపెనీ అధికారి అమిత్ అగర్వాల్ తెలిపారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో అమెజాన్ సంభవన్ 2025 నిర్వహిస్తోంది. ఇందులోనే భారతదేశంలో పెట్టుబడులకు సంబంధించి అమెజాన్ అధికారిక ప్రకటన చేసింది. 2030 నాటికి 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు అమెజాన్ సీనియర్ అధికారి అమిత్ అగర్వాల్ ప్రకటించారు. ఏఐ, ఉద్యోగాల కల్పన, వ్యాపార విస్తరణపై ఈ మొత్తాన్ని వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ పెట్టుబడులు కంపెనీ విస్తరణకే కాదు భారతదేశ అభివృద్ధికి ఉత్ప్రేరకంగా ఉపయోగపడతాయని అన్నారు. కాగా, 2010 నుంచి ఇప్పటివరకు అమెజాన్ భారతదేశంలో 40 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టింది. దీనికి అదనంగా వచ్చే ఐదేళ్లలో అంటే 2030 నాటికి మరో 35 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనుంది. అలాగే 2030 నాటికి భారత్‌లో అమెజాన్ అదనంగా 1 మిలియన్ (10 లక్షల) ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించాలని యోచిస్తోంది. కేవలం ప్యాకేజింగ్, లాజిస్టిక్ విభాగాల్లోనే కాకుండా ఇతర విభాగాల్లోనూ ఉద్యోగాలను కల్పించనున్నట్లు అమెజాన్ వెల్లడించింది. భారతదేశంలో డిజిటల్ మౌలిక సదుపాయాల బలోపేతం, చిన్న మధ్య తరహా వ్యాపారాలకు మద్దతు ఇవ్వడం, ఉపాధి అవకాశాలను పెంపొందించడం వంటి లక్ష్యాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెజాన్ ప్రకటించింది.

## గౌతమ్ అదానీతో

# సత్యానాదెళ్ల భేటీ!

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** భారత్‌లో రూ.1.50 లక్షలకోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించిన మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యానాదెళ్ల బుధవారం అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీతో సమావేశమయ్యారు. సాంకేతికత భవిష్యత్తు, ఏఐ విస్తృత అవకాశాలపై ఇరువురు చర్చించారు.



గౌతమ్ అదానీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పంది స్తూ, "సత్య నాదెళ్లను కలవ డం, టెక్నాలజీ భవిష్యత్తుపై ఆయన అమూల్యమైన అభిప్రా యాలు తెలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఏఐ యుగంలో డిజిటల్, భౌతిక ప్రపంచాలు ఏకమవుతున్న తరుణంలో మైక్రోసాఫ్ట్‌తో 360 డిగ్రీల భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు మేం ఉత్సాహంగా ఉన్నామని పేర్కొన్నారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ పెట్టే అతిపెద్ద పెట్టుబడి ఇదేనని అన్నారు. ఈ సమావేశంపై ప్రధాని మోదీ స్పందిస్తూఏఐ విషయంలో ప్రపంచం మొత్తం భారత్ వైపు ఆశాభావంతో చూస్తోందన్నారు. భారత యువత ఏఐ శక్తిని సద్వినియోగం చేసుకొని, వినూత్న ఆవిష్కరణలతో మెరుగైన ప్రపంచానికి కృషి చేస్తుందని విశ్వసిస్తున్నానని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. భారత్ ప్రస్తుతం ఏఐ ప్రయాణంలో ఒక కీలకమైన దశలో ఉందని, ఈ సాంకేతికత సమ్మిళిత వృద్ధికి దోహదపడుతుందని మైక్రోసాఫ్ట్ అభిప్రాయపడింది.




# ఆల్‌టైమ్ గరిష్టానికి వెండి!

### కిలో ఒక్కింటికి రూ.1.92 లక్షలు

**ముంబయి, డిసెంబరు 10:** బంగారం ధరలు అనూహ్యంగా పెరుగుతున్నవేళ, వెండి అనూహ్యంగా దూసుకుపోతోంది. దేశీయ మార్కెట్లో కిలో వెండి ధర చారిత్రక గరిష్ఠమైన రూ.2 లక్షల మార్కుకు అత్యంత చేరువగా వచ్చింది. బుధవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో కిలోవెండి ధర ఏకంగా రూ.1.92 లక్షలు పలికి, సరికొత్త రికార్డులు సృష్టించింది. ఈ అనూహ్య పెరుగుదల వెనుక అంతర్జాతీయ పరిణామాలు, పారిశ్రామిక డిమాండ్ ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధర చరిత్రలో తొలిసారిగా ఔన్సుకు 60 డాలర్ల మార్కును దాటింది. బుధవారం ట్రేడింగ్‌లో ఔన్సు వెండి ధర 61.49 డాలర్ల వద్దకు చేరింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించవచ్చన్న అంచనాలు బలపడటంతో పెట్టుబడిదారులు బంగారం, వెండి వంటి విలువైన లోహాల వైపు మొగ్గు చూపుతున్నారు. వడ్డీ రేట్లు తగ్గితే ఈ లోహాలపై పెట్టుబడులు పెరిగి, వాటికి డిమాండ్ పెరుగుతుంది. గత ఏడాది కాలంలో బంగారం ధర 59 శాతం పెరిగితే, వెండి ఏకంగా 107 శాతం వృద్ధిని నమోదు చేయడం గమనార్హం. ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగితే, కిలో వెండి ధర రూ.2 లక్షల మార్కును దాటడం ఖాయమని నిపుణులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో, హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.32 లక్షలుగా ఉంది.

# నష్టాల్లోనే సెన్సెక్స్, నిఫ్టీలు!



**ముంబయి, డిసెంబరు 10:** దేశీయ స్టాక్ సూచీలు మూడోరోజు కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఉదయం కొంత సమయం లాభాల్లో ఊగిసలాడినా ఎంతోసేపు నిలవలేదు. అంతర్జాతీయ మార్కెట్ల మిశ్రమ సంకేతాలు, అమెరికా ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లప్రకటనల తరుణంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకే మొగ్గుచూపించారు. సూచీలు వరుసగా మూడోరోజు కూడా నష్టాల పాలయ్యాయి. ఫెడ్‌నిర్ణయాలు మార్కెట్లు ముగిసాకా వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు ముందే అప్రమత్తం అయ్యారు. ఫెడ్‌రిజర్వు 25 బేసిస్ పాయింట్లవరకూ సవరించవచ్చన్న అంచనాలు జోరుగా వినిపించాయి. అలాగే బ్యాంక్ ఆఫ్ జపాన్ కూడా రిస్క్ తగ్గించేందుకు కొంత కఠిన కార్యాచరణ ప్రకటించింది. వర్ధమాన మార్కెట్లలో ఉన్న తీరుతెన్నులు కూడా దేశీయ మార్కెట్లను ప్రభావితంచేసాయి. సెన్సెక్స్ ప్రారంభంలో 84,607.49 పాయింట్లవద్ద ప్రారంభం అయి కాసేపు మాత్రమే లాభాల్లో ఉన్నా మళ్లీ నష్టాల్లోకి జారింది. ఇంట్రాడేలో 85,020.34వద్ద గరిష్టాన్ని తాకిన ఈ సెన్సెక్స్‌సూచీ సుమారు 600 పాయింట్లమేర పతనం చవిచూసింది. 275 పాయింట్ల నష్టంతో చివరకు 84,391.27వద్ద ముగిసింది. నిఫ్టీకూడా 81.65 పాయింట్ల నష్టంతో 25,758 పాయింట్లవద్ద స్థిరపడింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 1.08శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.58శాతం క్షీణించాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 89.97గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ట్రెంట్, భారతి ఎయిర్‌టెల్; ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్ర షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టాటాస్టీల్,సన్‌ఫార్మా, ఐటిసి, ఎన్టీపీసి, రిలయన్స్‌షేర్లు లాభాలుచవిచూసాయి. ఇకగ్లోబల్‌మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు బ్యారెల్ ఒక్కింటికి 62 డాలర్లవద్ద కొనసాగుతుంటే బంగారం ఔన్స్ ఒక్కింటికి 4194 డాలర్లవద్దట్రేడ్ అవుతోంది.



# మీ సొమ్ము మీ హక్కు!

### సోషల్ మీడియాలో కేంద్రం విస్తృత ప్రచారం

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** దేశవ్యాప్తంగా బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ల వంటి ఆర్థిక సంస్థల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డబ్బు భారీగా పేరుకుపోయింది. ఈ మొత్తం రూ.1 లక్ష కోట్లు దాటినట్లు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, సంబంధిత హక్కుదారులకు వారి డబ్బును తిరిగి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం మీ డబ్బు మీ హక్కు (యువర్ మనీ, యువర్ రైట్) కార్యక్రమాన్ని ముమ్మరం చేసింది. బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఎక్స్, లింక్డిన్ వేదికగా ప్రధాని మోదీ ఓ పోస్ట్ చేశారు. ప్రజలు మర్చిపోయిన లేదా క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇదిమంచి అవకాశమని సూచించారు.

దేశంలోని బ్యాంకుల్లో రూ.78వేలకోట్లు, బీమా కంపె నీల్లో రూ.14 వేలకోట్లు, మ్యూచువల్ ఫండ్లలో రూ. 3 వేల కోట్లు, డివిడెండ్ల రూపంలో మరో రూ.9 వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని ఆయన తన పోస్టులో వివరించారు. గతేడాది ప్రారంభమైన ఈ కార్యక్రమం అమలు తీరుపై కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రత్యేక శిబిరాల ద్వారా అర్హులను గుర్తించి రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు తెలిపారు. ఆయా సంస్థల అధికారిక వెబ్‌సైట్లలో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఆర్‌బీఐ తీసుకొచ్చిన ఉద్గమ్ పోర్టల్ ద్వారా కూడా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14